సంపుటి-9, సంచిక-2
15వ శాసనసభ
సమావేశము-VIII

వెల : రూ. 17-00
11 మార్చి, 2022
శుక్రవారం
(శక సంవత్సరము - 1943
ఫాల్గుణ - 9)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.10.15ని.లకు)	1
2.	గౌరవ సభాపతిచే ప్రకటన (బడ్జెట్ ప్రతులను సభ్యుల సర్వీసు సెక్షన్ నుంచి కలెక్ట్ చేసుకోవాలని)	1
3.	2022-2023 వార్షిక బడ్జెట్ సభలో ప్రవేశపెట్టుట (గౌ.ఆర్థిక శాఖామాత్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్)	1 - 51
4.	2022-2023 వ్యవసాయ బడ్జెట్ సభలో ప్రవేశపెట్టుట (గౌ.వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కురసాల కన్నబాబు)	52 -100
5.	సభ వాయిదా (మ.1.42ని.లకు)	100

J.NO. 42-133

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ అధికారులు :

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి

శాసనమండలి అధికారులు :

కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, మార్చి 11, 2022

(సభ ఉదయం గం. 10.15ని.లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: I would like to make an announcement.

ANNOUNCEMENT

"Hon'ble Members are informed that copies of the Budget Speeches in English, Telugu will be circulated in the House while the Budget for 2022-2023 is presented to the House on 11th March, 2022 by the Minister for Finance and Legislative Affairs and the Minister for Agriculture. Rest of the Budget publications will be made available at the Members Service counter soon after the Budget is presented. Hon'ble Members are requested to collect the same from the Members Service counter."

MR.SPEAKER: Now, presentation of Budget by Sri Buggana Rajendranath, Minister for Finance and Legislative Affairs.

గౌరవనీయ అధ్యక్షా!

2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను మీ అనుమతితో గౌరవ సభ ముందు ప్రతిపాదించబోతున్నాను.

1. ప్రప్రథమంగా నేను ప్రఖ్యాత కవి తిరువళ్ళువార్ సూక్తులను ఈ గౌరవ సభకు గుర్తు చేయదలచు చున్నాను. తిరువళ్లువర్ గారు గొప్ప కవి. తమిళంలో నీతి గురించి తిరుక్కురళ్ అనే గొప్ప కావ్యం రచించారు.

"గొప్ప పాలకులు అనబడేవారు

అత్యంత క్లిష్ట సమయాల్లో కూడా

ఇతరులకు ఉపకారం చేయకుండా ఉండరు.

వారి నైతిక బాధ్యతల గురించి స్పష్టమైన దృక్పథాన్ని కలిగి ఉంటూ

ఎన్ని అడ్డంకులు ఎదురైనా

ధర్మ పథం మరియు న్యాయ మార్గాల నుండి వైదొలగరు.

ఆత్మ గౌరవంతో, దయతో కూడిన ధైర్యంతో

ముందుకు సాగుతారు."

ఈ వాక్యాలు శతాబ్దాల అనంతరం ఒక్కసారిగా వచ్చిన విపత్తును ఎదుర్కొనే విషయంలో మన సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. కోవిడ్ మహమ్మారి అనంతర పరిణామాల నుండి బయటపడే క్రమంలో మన ప్రభుత్వం ప్రజలను అభివృద్ధి మరియు శ్రేయస్సు మార్గంలో నడిపించడం ద్వారా మరింత విజ్ఞతను ప్రదర్శిస్తోంది.

2. అభివృద్ధి విధాన రూపకల్పనలలో మానవ సామర్థ్య అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, జీవనోపాధికి మద్దతు మరియు సామాజిక భద్రత అనే ఈ నాలుగు మూల స్తంభాలపై ఆర్థికశాస్త్ర ప్రామాణిక నమూనాలు దృష్టి సారిస్తాయి. ఈ నాలుగే అమలుపరచగలిగే విధానాలు. ఇవి సుపరిపాలనతో కలిపి, స్థిరమైన ఆర్థిక వృద్ధికి ఆధారం కల్పిస్తున్నాయి. ఇందులోని అంతర్లీన సూత్రం ఏమిటంటే, పౌరులు తమ అంతర్గత సామర్థ్యాన్ని గ్రహించే అవకాశాలను ఈ నాలుగు మూల స్తంభాలు కల్పిస్తున్నాయి.

"గొప్ప పాలకులు అనబడేవారు

అత్యంత క్లిష్ట సమయాల్లో కూడా

ఇతరులకు ఉపకారం చేయకుండా ఉండరు.

వారి నైతిక బాధ్యతల గురించి స్పష్టమైన దృక్పథాన్ని కలిగి ఉంటూ

ఎన్ని అడ్డంకులు ఎదురైనా

ధర్మ పథం మరియు న్యాయ మార్గాల నుండి వైదొలగరు.

ఆత్మ గౌరవంతో, దయతో కూడిన ధైర్యంతో

ముందుకు సాగుతారు."

ఈ వాక్యాలు శతాబ్దాల అనంతరం ఒక్కసారిగా వచ్చిన విపత్తును ఎదుర్కొనే విషయంలో మన సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. కోవిడ్ మహమ్మారి అనంతర పరిణామాల నుండి బయటపడే క్రమంలో మన ప్రభుత్వం ప్రజలను అభివృద్ధి మరియు శ్రేయస్సు మార్గంలో నడిపించడం ద్వారా మరింత విజ్ఞతను ప్రదర్శిస్తోంది.

2. అభివృద్ధి విధాన రూపకల్పనలలో మానవ సామర్థ్య అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, జీవనోపాధికి మద్దతు మరియు సామాజిక భద్రత అనే ఈ నాలుగు మూల స్తంభాలపై ఆర్థికశాస్త్ర ప్రామాణిక నమూనాలు దృష్టి సారిస్తాయి. ఈ నాలుగే అమలుపరచగలిగే విధానాలు. ఇవి సుపరిపాలనతో కలిపి, స్థిరమైన ఆర్థిక వృద్ధికి ఆధారం కల్పిస్తున్నాయి. ఇందులోని అంతర్లీన సూత్రం ఏమిటంటే, పౌరులు తమ అంతర్గత సామర్థ్యాన్ని గ్రహించే అవకాశాలను ఈ నాలుగు మూల స్తంభాలు కల్పిస్తున్నాయి.

3. ఈ నాలుగు మూల స్తంభాలు తూర్పు ఆసియాలోని అధిక పనితీరు గల ఆర్థిక వ్యవస్థలతో సహా నేడు అన్ని అభివృద్ధి చెందిన దేశాల అభివృద్ధి మార్గాలకు ఆధారం. అంటే, 2016 నాటి ఐక్యరాజ్యసమితి యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే (ఎస్.డి.జి.లే) కాక ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియా అభివృద్ధి బ్యాంక్‌ల వంటి సంస్థల యొక్క ఇతర నివేదికలు కూడా ఈ మూలస్తంభాలపైనే ఆధారపడి ఉంటాయి.

4. రాష్ట్ర అభివృద్ధి పునాదులను నిర్మించడానికి మన ప్రభుత్వం ఈ నాలుగు మూల స్తంభాల విధానాన్ని స్వీకరించింది. మనరాష్ట్ర ప్రజలందరికీ వారి జీవితాలను మరియు జీవనోపాధిని నిర్మించుకోవడానికి సమాన అవకాశాలను అందించడానికి మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. కాబట్టి మన ప్రభుత్వం యొక్క అన్ని విధానాలు ఈ నమూనాను దృష్టిలో ఉంచుకునే తయారు చేయబడ్డాయి అని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు నవరత్నాల ఏకీకరణ

5. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 17 ఎస్.డి.జి.లను దృష్టిలో ఉంచుకుని మన ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు మరియు మ్యానిఫెస్టోలోని ఇతర అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడ్డాయని తెలియజేసుకుంటున్నాను. ఇందుమూలంగా, మన రాష్ట్రం వివిధ అభివృద్ధి సూచికలలో స్థిరమైన పెరుగుదలను చూడగలిగింది. నీతి ఆయోగ్, ఎస్.డి.జి. ఇండియా 2020-21 నివేదిక ప్రకారం, 'పేదరిక నిర్మూలన', 'స్వచ్ఛమైన నీరు మరియు పారిశుధ్యాన్ని పెంపొందించడం', 'లింగ సమానత్వం', 'చౌకగా సుస్థిర శక్తి వనరులను అందించడం' మరియు 'సముద్ర, జలజీవుల పరిరక్షణ' వంటి ఎస్.డి.జి.లలో మన రాష్ట్రం మొదటి 5 స్థానాలలో ఉంది.

6. ఎస్.డి.జి.లు విస్తృతమైన నమూనాను కలిగి ఉన్నాయని మన ప్రభుత్వం గుర్తించింది. అంతేగాక అట్టడుగు వర్గాల భాగస్వామ్యం మరియు సమాజ వికాసం లేకుండా ఈ ఎస్.డి.జి.లను సాధించవచ్చని అనుకోవడం అసాధ్యం కూడా. గ్రామ మరియు వార్డు సచివాలయాలు, వాలంటీర్‌ల నెట్‌వర్క్ మరియు రైతు భరోసా కేంద్రాల వంటి బలమైన స్థానిక సంస్థలను నిర్మించడం, విద్య మరియు ఆరోగ్య వ్యవస్థల భారీ ఆధునీకరణ మరియు మహిళా స్వయం సహాయక సంఘాలను ఇంతకు ముందుకన్న అధికంగా బలోపేతం చేయడం ఈ పనితీరుకు గల కారణాలని తెలియజేస్తున్నాను. వికేంద్రీకృత పాలనపై సమగ్ర దృష్టిని సారించడం ద్వారా, క్లిష్టమైన ఎస్.డి.జి.ల సూచికలలో కూడా మన ప్రభుత్వం అద్భుతమైన పనితీరు సాధించగలిగింది.

7. నీతి ఆయోగ్ తన 'ఎస్.డి.జి. నివేదిక' లో ఎస్.డి.జి.లను అవుట్‌కమ్ బడ్జెట్ స్టేట్‌మెంట్ నమూనా (OBS) తో అనుసంధానం చేయాలని సిఫార్సు చేసింది. నిర్దిష్ట సమయంలో ఈ ప్రమాణాలను సిద్ధం చేసుకోవడం, పర్యవేక్షించడం మరియు మదింపు చేయడం కోసం ఎస్.డి.జి.లను అవుట్‌కమ్ బడ్జెట్ స్టేట్‌మెంట్‌తో విజయవంతంగా ఏకీకృతం చేయడంలో మనదేశంలోని అన్ని రాష్ట్రాలలోను మన రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

మానవ సామర్థ్య అభివృద్ధి

8. 'పేదరికం మరియు ఆకలి నిర్మూలన', 'మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సును సాధించడం', 'నాణ్యమైన విద్య కలిగి ఉండడం మరియు లింగ సమానత్వాన్ని సాధించడం' అనే ఎస్.డి.జి.లను మొదటి అభివృద్ధి మూల స్తంభం అయిన 'మానవ సామర్థ్య అభివృద్ధి' కలిగి ఉంటుంది.

9. విద్య మరియు ఆరోగ్యం మన ప్రభుత్వం యొక్క ప్రధాన ప్రాధాన్యత. **నాడు-నేడు** వంటి మన ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వ విద్య మరియు ఆరోగ్య మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నాయి అనడంలో సందేహం లేదు. **జగనన్న అమ్మ ఒడి, గోరు ముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన**, మరియు **వసతి దీవెన, వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ**, వై.ఎస్.ఆర్. వైద్యశాలలు, వైద్య కళాశాలలు, **ఆరోగ్యశ్రీ** మరియు **ఆరోగ్య ఆసరా** వంటి కార్యక్రమాలు, 'మానవ సామర్థ్యాల అభివృద్ధి' పై దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. రాష్ట్ర మానవ వనరుల నాణ్యతను మెరుగుపరచడానికి మరియు అత్యున్నత నాణ్యతతో కూడిన విద్య, ఆరోగ్యం మరియు పోషకాహార సేవలను ప్రతి ఒక్కరికీ అందించడానికి ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

10. ఈ కార్యక్రమాల విజయం ద్వారా నీతి ఆయోగ్ యొక్క 'బహుళ పేదరిక నివేదిక' (MPI) లో మన రాష్ట్రం ఉన్నత స్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ యొక్క '2021 ఎస్.డి.జి.ల నివేదిక' ప్రకారం పేదరికం తగ్గింపులో మన రాష్ట్రం 5వ స్థానంలో ఉంది. మన ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా, మన రాష్ట్రంలో ఇప్పుడు శిశు మరియు కౌమార దశలోని పిల్లల మరణాలు 2% కంటే తక్కువగా ఉన్నాయి. బాలింతల ఆరోగ్య రక్షణలో రాష్ట్రం 5వ స్థానంలో ఉంది. విద్యలో కూడా మనం పాఠశాల హాజరును 98% కంటే ఎక్కువగా సాధించాము. స్థూల నమోదు నిష్పత్తి (GER) రేటు కూడ షెడ్యూల్డ్ కులాల విషయంలో 7.5% గాను, షెడ్యూల్డ్ తెగల విషయంలో 9.5% గాను, బాలికల విషయంలో 11.03% గాను పెరిగి, జాతీయ పెరుగుదల రేటును అధిగమించింది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

11. స్వచ్ఛమైన నీరు మరియు పారిశుద్ధ్యం, సరసమైన మరియు స్వచ్ఛమైన ఎనర్జీ (శక్తి) ని అందుబాటులో ఉంచడం, స్థిరమైన నగరాలు మరియు సంఘాలను ప్రోత్సహించడం మరియు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం లాంటి ఎస్.డి.జి.లు రెండవ మూలస్తంభమైన 'మౌలిక సదుపాయాల అభివృద్ధి' క్రిందకే వస్తాయి.

12. **నాడు-నేడు** కార్యక్రమాలు, కొత్త వైద్య కళాశాలల కల్పన, **వై.ఎస్.ఆర్. జలయజ్ఞం, వై.ఎస్.ఆర్. జల కళ,** రహదారుల అభివృద్ధి, కొత్త ఓడరేవులు మరియు నౌకాశ్రయాల ఏర్పాటు, వ్యవసాయం మరియు పాడిపరిశ్రమలో మార్కెట్ మౌలిక సదుపాయాల కల్పన, ఫైబర్‌నెట్ మరియు పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా సమాజ

ఆస్తులు మరియు మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్నది. జగనన్న కాలనీలు, వై.ఎస్.ఆర్. హౌసింగ్ వంటి కార్యక్రమాల ద్వారా అందరికీ ఇళ్లు అందించడంపై మన ప్రభుత్వం దృష్టి సారించింది. నీతి ఆయోగ్ యొక్క 2021 బహుళ పేదరిక నివేదిక ప్రకారం, గృహ సౌకర్యాలు కలిగిన జనాభా శాతం పరంగా మన రాష్ట్రం 3వ స్థానంలో ఉంది అని గౌరవ సభకు తెలియచేసుకుంటున్నాను.

13. **నాడు-నేడు** కార్యక్రమాలను భారీ స్థాయిలో అమలు జరపడం ద్వారా అంగన్‌వాడీలు, ఆసుపత్రులు మరియు పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనలో చారిత్రక నిర్లక్ష్యాన్ని మరియు తీవ్రమైన లోపాలను అధిగమించడానికి ఒక అవకాశం కల్పించబడింది. నీతి ఆయోగ్ యొక్క 'ఎస్.డి.జి.ల నివేదిక' ప్రకారం, రాష్ట్రంలోని 100% కుటుంబాలకు విద్యుత్ అందించబడింది. అంతేగాక వీరంతా శుభ్రమైన వంట నూనెలను ఉపయోగిస్తున్నారు కూడా. మన రాష్ట్రంలో 91% కంటే ఎక్కువ పాఠశాలలలో గల భవన ప్రాంగణాలు, త్రాగునీరు మరియు విద్యుత్‌తో కూడిన ప్రాథమిక మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నాయని కూడా ఈ నివేదిక వెల్లడించింది. జాతీయ సగటు కంటే ఇది 7% ఎక్కువ. ఆరోగ్యం విషయంలో, 99.5% కంటే ఎక్కువ కాన్పులు సంస్థాగతమైనవే, అనగా ప్రాథమిక లేదా జిల్లా వైద్య కేంద్రాలలో జరపబడినవే. అంతేగాక మన రాష్ట్రం వైద్యులు, నర్సులు మరియు ఇతర వైద్య సహాయ సిబ్బందితో కూడి 2వ అతిపెద్ద వైద్య సిబ్బందిని కలిగి ఉందని కూడా ఈ నివేదిక పేర్కొంది. ఇది మన ఆరోగ్య మౌలిక సదుపాయాల పటిష్టతను చూపుతుంది.

జీవనోపాధి

14. మూడవ మూల స్తంభం అయిన 'జీవనోపాధి కల్పన' అనేది 'సముచితమైన పని' మరియు 'ఆర్థిక వృద్ధికి అవకాశం కల్పించడం' వంటి ఎస్.డి.జి.లను కలిగి ఉంటుంది.

15. జీవనోపాధిలో వ్యవసాయం మరియు పాడిపరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను మన ప్రభుత్వం గుర్తిస్తూ, వెనుకబడిన మరియు పురోగామి అనుసంధానాలను ప్రోత్సహించే సమగ్ర కార్యక్రమాలను ఆమోదించి అమలుపరుస్తోంది. **వై.ఎస్.ఆర్. రైతు భరోసా, వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్. జల కళ,** ధరల స్థిరీకరణ నిధి, గోదాములు, **వై.ఎస్.ఆర్. అగ్రి-టెస్టింగ్ ల్యాబ్‌లు**, ప్రాథమిక మరియు ద్వితీయ ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు అధిక మొత్తంలో పాల శీతలీకరణ కేంద్రాలు మరియు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ వంటి వివిధ పథకాల ద్వారా 62% జనాభాకు జీవనోపాధిని అందించే వ్యవసాయ రంగాన్ని మన ప్రభుత్వం సమగ్ర దృష్టితో అమలు చేస్తోంది. 'అమూల్ తో భాగస్వామ్యం' పాడి పరిశ్రమకు ప్రాధాన్యతనిచ్చి అనుబంధ గ్రామీణ ఆదాయాలకు ఒక ముఖ్యమైన వనరుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నది.

16. 5వ ఎస్.డి.జి. అయిన 'లింగ సమానత్వం' తక్కువ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యంతో కూడిన చారిత్రాత్మక లింగ అసమానతలను సరిదిద్దవలసిన ఆవశ్యకతను సూచిస్తుంది. ఈ రెండింటినీ అనగా మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత మరియు వ్యక్తిగత గౌరవంతో కూడిన కుటుంబ ఉన్నతిని తీసుకు వస్తుందనే నమ్మకానికి మన ప్రభుత్వం గట్టిగా కట్టుబడి ఉంది. మన ప్రభుత్వం యొక్క **వై.ఎస్.ఆర్. ఆసరా** మరియు **వై.ఎస్.ఆర్. చేయూత** కార్యక్రమాలు మరియు స్వయం సహాయక బృందాలలోని మహిళలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడానికి మూలధనాన్ని సమకూర్చడంలో ముందుంటాయి. తద్వారా మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ప్రస్తుతం ఉన్న 35.5% కంటే తప్పకుండా పెంచుతాయి కూడా. చివరగా, **వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం, వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం, వై.ఎస్.ఆర్. వాహన మిత్ర, జగనన్న తోడు, జగనన్న చేదోడు** మరియు **వై.ఎస్.ఆర్. లా నేస్తం** కార్యక్రమాలు నిర్దిష్ట వృత్తి వర్గాలకు జీవనోపాధిని అందిస్తాయి.

17. డిజిటల్ మరియు రవాణా వ్యవస్థల అనుసంధానం అనేది ఆర్థిక వృద్ధికి పునాదిగా ఉంటుంది. భారత ప్రభుత్వ మద్దతుతో, రహదారుల నిర్మాణం మరియు గ్రామాలకు ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లను అందుబాటులోకి తీసుకు వెళ్లడం కోసం మన ప్రభుత్వం భారీ కార్యక్రమాలను ప్రారంభించింది.

సామాజిక భద్రత

18. నాల్గవ మరియు చివరి మూల స్తంభం – 'సామాజిక భద్రత'. ఇది 'అసమానతలను తగ్గించడం' మరియు 'ఆకలిని, పేదరికాన్ని నిర్మూలించడం' అనే ఎస్.డి.జి.లను కలిగి ఉంటుంది.

19. చివరి మూల స్తంభం అయిన 'సామాజిక భద్రత' లోని భాగమైన **వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక** క్రింద వివిధ అణగారిన మరియు బలహీన వర్గాలకు మన ప్రభుత్వం విస్తృతమైన సామాజిక భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దాదాపు 61.74 లక్షల మంది పింఛనుదారులకు నెలకు 2,500 రూపాయలు చొప్పున పింఛను అందిస్తోంది. ఇది వృద్ధాప్య పింఛనుదారులకు, వితంతువులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, A.R.T. చికిత్స తీసుకునే HIV వ్యాధిగ్రస్తులకు మరియు సాంప్రదాయ చెప్పులు కుట్టేవారికి అందించే అత్యంత ప్రగతిశీల భద్రతా కార్యక్రమం. అంతేకాకుండా, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు, డప్పు కళాకారుల మరియు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తుల గౌరవప్రదమైన జీవితానికి భరోసా ఇవ్వడానికి మెరుగైన పింఛన్‌లను కూడా మన ప్రభుత్వం అందిస్తోంది.

20. ప్రపంచ బ్యాంకు మరియు అభిజిత్ బెనర్జీ మరియు ఎస్తేర్ డుఫ్లో వంటి ప్రఖ్యాత ఆర్థికవేత్తలు సూచించిన విధంగానే, కరోనా మహమ్మారి సమయంలో కూడా మన ప్రభుత్వం రాష్ట్ర పేదలకు నగదు బదిలీలను అందించింది. ఈ నగదు బదిలీ విధానం అర్థవంతమైన ప్రభావాన్ని చూపే స్థాయిలో జరిగింది. అంతేగాక ప్రజలు వారి జీవనోపాధిని కోల్పోయే సమయంలో, మరింత పేదరికంలోకి వెళ్ళిపోకుండా ఈ పథకం నిరోధించగలిగింది.

రాష్ట్రంలో 4 మూల స్తంభాల అమలు

21. ఈ నాలుగు మూల స్తంభాల లక్ష్య సాధనకు, వివిధ పథకాలను అమలు చేయడం మరియు సుపరిపాలనను అందించడం ద్వారా మన ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. చాలా సంవత్సరాలుగా మానవ వనరుల కొరతను వివిధ శాఖలు ఎదుర్కొంటున్నాయి. మన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ క్యాలెండర్‌ను విడుదల చేయడం మరియు పారదర్శక నియామక ప్రక్రియల ద్వారా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి భారీ నియామకం చేపట్టింది. గ్రామ మరియు వార్డు సచివాలయాలు మరియు ఇటీవల ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ సేవా పోర్టల్ 2.0 ద్వారా, పాలనను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్లడంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో మన రాష్ట్రం ప్రత్యేక స్థానం పొందింది. మన ప్రభుత్వం ముందుగా ప్రకటించిన వార్షిక క్యాలెండర్ ఆధారంగా ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీపై దృష్టి సారించి, వివిధ ప్రభుత్వ ప్రయోజనాలను సకాలంలో అందజేయడంలోని లోటుపాట్లను తొలగిస్తోంది. జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారనే వాస్తవాన్ని అంగీకరిస్తూ, సామాజిక అభివృద్ధిలో మరియు ఇళ్లలో వారి కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని, మన ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాలను బాలికలు మరియు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని లక్ష్యంగా చేసుకుని రూపొందించడం జరిగింది. చివరగా, నిబద్ధత, విశ్వసనీయత, పారదర్శకత మరియు విశ్వాసం అనే లక్షణాల ద్వారా రాష్ట్ర ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మరియు సుస్థిరమైన అభివృద్ధి సాధిస్తూ అధిక ఆర్థిక వృద్ధి చెందే దిశగా మన ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

22. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన భారీ ప్రతికూలతతో కూడిన దిగ్భ్రాంతిని అధిగమించడానికి మన రాష్ట్రానికి ఈ విధానం అమలు ఎంతగానో సహాయపడింది. గౌరవనీయ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి ధృఢమైన నాయకత్వంలో ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి బడుగు బలహీన వర్గాల జీవితాలను మరియు జీవనోపాధిని రక్షించడానికి మన ప్రభుత్వం అనేక అత్యవసర చర్యలు చేపట్టింది. ఈ మహమ్మారి ఉన్న సమయంలో గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తరచుగా సమీక్షలు జరిపారు. వారి నిర్విరామ కృషికి ఈ గౌరవ సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వేలాది మంది ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు, ప్రజారోగ్యం, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది కృషి వలన మన రాష్ట్రం ఈ మహమ్మారిని విజయవంతంగా ఎదుర్కోగలిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

23. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, మన రాష్ట్రం దాదాపు 8.5 కోట్ల వ్యాక్సిన్ డోసులను రాష్ట్ర ప్రజలకు అందించింది. ఈ సంఖ్య రాష్ట్ర జనాభా కంటే దాదాపు రెట్టింపు అని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. లాక్‌డౌన్ మరియు ఇతర అంతరాయాల వల్ల ఎక్కువగా ప్రభావితమైన రాష్ట్ర ప్రజలకు విస్తృతమైన ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నగదు ప్రయోజనాలను అందించగలిగింది.

24. నవరత్నాలు మరియు మేనిఫెస్టోలో సూచించిన ఇతర పథకాల అమలు ద్వారా ఎస్.డి.జి.లను సాధించాలనే తపన మరియు అలుపెరగని కృషి మన రాష్ట్రాన్ని శ్రేయస్సు మార్గంలో ఉంచాయి. మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల చూపుతున్న తపన, రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి జీవితాన్ని మెరుగుపరిచే దిశగా కొనసాగుతుంది. ఈ క్రింది పంక్తులు మన గౌరవనీయ ముఖ్యమంత్రిగారి స్వభావాన్ని తెలియజేస్తాయి.

నిశ్చిత్వాయః ప్రక్రమతే నాన్తర్వసతి కర్మణాః।
అవన్ధ్యకాలో వశ్యాత్మా సా వై పాండితౌచ్యతే॥

ఈ శ్లోకానికి అర్థం ఏమిటంటే,

ఎవరైతే ఒక సంకల్పానికి ముందు దృఢ నిబద్ధతను కలిగి ఉంటారో,
ఎవరైతే అవిశ్రాంతంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తారో, ఎవరైతే తమ విలువైన సమయాన్ని వృధాచేయరో, ఆ వ్యక్తి మనసు మీద నియంత్రణ కలిగి ఉంటారు.

2022-23 ఆర్థిక సంవత్సరంగాను ప్రతిపాదించిన బడ్జెట్ కేటాయింపులను సభ అనుమతికై సమర్పిస్తున్నాను.

వ్యవసాయం

25. వ్యవసాయం కేవలం ఆహార ఉత్పత్తి చేసే కార్యకలాపం మాత్రమే కాదు, మన జనాభాలో 62% మంది జీవనోపాధి భద్రతకు వెన్నెముక మరియు పర్యావరణంతో మానవుని అనుబంధానికి నిదర్శనంగా నిలిచి ఉంది. అందువలన ఇది మూడవ మరియు నాల్గవ మూల స్తంభాలకు మరియు ఎస్.డి.జి.ల సాకారానికి ముఖ్యమయినది.

మన సమాజంలోని రైతుల ప్రధాన పాత్రను తెలియజేయడానికి మహా కవి శ్రీశ్రీ వ్యాఖ్యలలో...

రెండు తెలుగు రాష్ట్రాల్లో మరియు దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరికి తెలిసిన గొప్ప కవి శ్రీశ్రీ. వారి రచనల్లో గొప్ప పుస్తకం మహాప్రస్థానం. వారి పద్యాల సంకలనం భారతదేశ వ్యాప్తంగా one of the greatest literary affairs అని గుర్తించబడింది. శ్రీశ్రీ గారి పద్యాల్లో ఒక ముఖ్యమైన పద్యం నేను చదివి వినిపిస్తాను. శ్రీశ్రీగారు సామాజిక అన్యాయం జరిగిందని ఎవరైతే బాధ పడుతున్నారో వారికి జగన్నాథుని రథ చక్రాలు అనే పద్యం ద్వారా తెలియజేశారు.

జగన్నాథుని రథచక్రాలు

ఏడ్వద్దండీ, ఏడ్వద్దండీ జగన్నాథుని రథచక్రాలు వస్తున్నాయి, వచ్చిన తరవాత మీ కలలన్నీ కూడా తీరుస్తాయని రాశారు. జగన్నాథుని రథ చక్రాలు అనే పాట మనం ఐదు సంవత్సరాలు విన్నాం. ప్రజలకు

సామాజిక న్యాయం అందించాలనే ఆలోచన కలిగిందని సభకు గుర్తు చేస్తున్నాను.

"పొలాల నన్నీ,
హలాల దున్నీ
ఇలా తలంలో హేమం పిండగ
జగానికంతా సౌఖ్యం నిండగ" **– మహా కవి శ్రీశ్రీ**

రైతే దేశానికి వెన్నెముక. ఈ కారణంగానే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి రైతు పక్షపాత ధోరణిని వారసత్వంగా మన ప్రభుత్వం కొనసాగిస్తుంది.

డాక్టర్ వై.ఎస్.ఆర్. రైతు భరోసా – పి.ఎం. కిసాన్ యోజన

26. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి, ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతి ద్వారా 20,117.59 కోట్ల రూపాయలు రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలలో జమ చేయబడ్డాయి. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి కిసాన్ పథకం ద్వారా

అందించబడే 6,000 రూపాయలకు అదనంగా రాష్ట్ర బడ్జెట్ నుండి రైతుల బ్యాంకు ఖాతాలకు 7,500 రూపాయలు జమ చేయబడుతున్నాయి. అలాగే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాక వర్గాలవారికి చెందిన ఒక లక్షా 67 వేల భూమిలేని కౌలుదారుల మరియు అటవీ హక్కుల గుర్తింపు చట్టం క్రిందకు వచ్చే (ROFR) కుటుంబాలకు 13,500 రూపాయల చొప్పున రాష్ట్ర బడ్జెట్ నుండి ప్రత్యేక బడ్జెట్ అందించబడింది. కోవిడ్ మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటికీ, సకాలంలో ఆర్థిక సహాయం విడుదల చేయడం వలన రైతులు వ్యవసాయ కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించడం జరిగింది. 52.40 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేందుకు డాక్టర్ వై.ఎస్.ఆర్. రైతు భరోసా–ప్రధాన మంత్రి కిసాన్ యోజన కోసం 2022–23 సంవత్సరానికి 3,900 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. ఉచిత పంట బీమా

27. మన ప్రభుత్వం 'ఇ–పంట నమోదు' అనగా ఇ–క్రాప్ రిజిస్ట్రేషన్ ఆధారంగా **వై.ఎస్.ఆర్. ఉచిత పంట బీమా** పథకాన్ని అమలు చేస్తోంది. ఫలితంగా, ఇ–క్రాప్ కింద నమోదు చేసుకున్న రైతులందరూ స్వయంగా ఉచిత పంట బీమా పథకం క్రిందకు వస్తారు. నీతి ఆయోగ్ మన కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలు అనుసరించదగిన ఆదర్శ నమూనా కార్యక్రమంగా గుర్తించింది. 2019 ఖరీఫ్ సీజనులో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి, ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా 29.05 లక్షల మంది రైతులకు 3,707.02 కోట్ల రూపాయల బీమా క్లెయిమ్‌లను, గత ప్రభుత్వ బకాయిలతో సహా చెల్లించడం జరిగింది. వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకం కోసం 2022–23 లో 1,802 కోట్ల రూపాయలను కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పంట రుణాలు

28. 2019-20 రబీ కాలంలో మరియు 2020-21 ఖరీఫ్ కాలంలో తీసుకున్న ఒక లక్ష రూపాయల వరకు ఉన్న పంట రుణాల కోసం 2021-22 ఆర్థిక సంవత్సరములో 12 లక్షల 30 వేల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలకు 207.72 కోట్ల రూపాయల వడ్డీ రాయితీలను మన ప్రభుత్వం నేరుగా వారి ఖాతాలలోకే జమ చేయడం జరిగింది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుండీ, గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన బకాయిలతో సహా 65.01 లక్షల మంది రైతుల ఖాతాలలో 1,185 కోట్ల రూపాయలను ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో జమ చేయడం జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను **వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ** పంట రుణాల కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు

29. గ్రామ సచివాలయాల విస్తరణలో భాగంగా మన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ముందుగా పరీక్షించిన నాణ్యమైన మూల వనరులను సరఫరా చేయడం ద్వారా **రైతు భరోసా కేంద్రాలు** రైతులకు వివిధ సేవలను అందిస్తున్నాయి. అంతే కాకుండా ఇవి, 20 వేల రూపాయల వరకు నగదు లావాదేవీలు, బ్యాంకు ఖాతా తెరవడం, e-KYC ప్రక్రియను పూర్తి చేయడం, నగదు బదిలీల వంటి బ్యాంకింగ్ సేవలను విస్తరించడంతో పాటు, గ్రామ స్థాయిలో కొనుగోలు కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా కేంద్రాల కోసం 18 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వ్యవసాయ మార్కెటింగ్ మరియు ధరల స్థిరీకరణ నిధి

30. రైతులకు మద్దతు ధర అందించడంలో మార్కెటింగ్ శాఖకు కలిగే నష్టాలను పూడ్చేందుకు 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని మన ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మన రాష్ట్రంలో విస్తృతంగా పండించే మిరపకాయలు, పసుపు, ఉల్లి, చిన్న మినుములు, అరటి, బత్తాయి వంటి మరో ఆరు రకాల పంటలకు మన ప్రభుత్వం కనీస మద్దతు ధరని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో 1500 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ధరల స్థిరీకరణ నిధి భర్తీ కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. వ్యవసాయ పరీక్షా కేంద్రాలు

31. రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు మరియు పురుగుల మందుల కొరతతో బాధపడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, జూలై 8, 2021 న మొదటి దశలో 70 వ్యవసాయ పరీక్షా కేంద్రాలను స్థాపించడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాలు రైతులకు మంచి నాణ్యమైన మూలవనరులను పొందడంలో సహాయపడుతున్నాయి. అలాగే, ఇవి పంటల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతున్నాయి. మిగిలిన 77 పరీక్షా కేంద్రాలు నియోజకవర్గ స్థాయిలో 2022 ఖరీఫ్ కాలం నుండి పనిచేస్తాయి. **వై.ఎస్.ఆర్. వ్యవసాయ పరీక్షా కేంద్రాల** కోసం 2022-23లో 50 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

వ్యవసాయ యాంత్రీకరణ

32. మన ప్రభుత్వం ప్రతి వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రం వద్ద 10,750 వ్యవసాయ యంత్రాల అద్దె కేంద్రాలను (CHC) ఏర్పాటు చేయడం ద్వారా, చిన్న మరియు సన్నకారు రైతులకు ఎటువంటి పెట్టుబడి మరియు నిర్వహణ భారం లేకుండా అద్దెకు వ్యవసాయ యంత్రాలను అందించడానికి, వరి పంట ప్రధానంగా ఉన్న ప్రాంతాలలో పంట కోతలో యాంత్రీకరణ సేవలను ప్రోత్సహించడానికి, 1615 క్లస్టర్ల స్థాయి CHC లను పంటకోత యంత్రాలు అనగా కంబైన్డ్ హార్వెస్టర్లు, వరిగడ్డి బైలర్లు మొదలగు వాటితో మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.

ఉచిత మరియు రాయితీతో విద్యుత్ సరఫరా

33. మన ప్రభుత్వం వ్యవసాయ అవసరాల కోసం 19.64 లక్షల పంపుసెట్లకు 9 గంటల ఉచిత పగటిపూట విద్యుత్ సరఫరా చేస్తోంది. ఉద్యానవన మరియు నర్సరీలకు కూడా ఉచిత విద్యుత్‌ను మన ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇంతేగాకుండా ఆక్వా రైతులకు, యూనిట్‌కు రూ.1.50 చొప్పున రాయితీతో కూడిన విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలోని **రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా** కోసం నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తున్నాము. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు అమర్చేందుకు అయ్యే ఖర్చును కూడా మన ప్రభుత్వమే భరిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 5,000 కోట్ల రూపాయలను విద్యుత్ రాయితీ కొరకు ప్రతిపాదిస్తున్నాను.

(ఇప్పుడు కరెంటు కోత లేదా అని ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

పశు సంవర్ధక, పాడి మరియు మత్స్య పరిశ్రమాభివృద్ధి

34. కోళ్ళ పరిశ్రమ, పాడిపరిశ్రమ, పశువుల పెంపకం మరియు మత్స్య పరిశ్రమలు వ్యవసాయ సమాజానికి అనుబంధ ఆదాయం అందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాథమిక జీవనోపాధిగా మారాయి. 2020-21 లో దేశంలో గుడ్ల ఉత్పత్తిలో 1వ స్థానంలోనూ, మాంసం ఉత్పత్తిలో 2వ స్థానంలోనూ, పాల ఉత్పత్తిలో 5వ స్థానంలోనూ మన రాష్ట్రం నిలిచింది. **వై.ఎస్.ఆర్ పశు నష్ట పరిహార పథకం** క్రింద 43,988 మంది రైతులకు ఆవు లేదా గేదె ఒక్కింటికి 30,000 రూపాయల చొప్పున మరియు గొర్రె లేదా మేక ఒక్కింటికి 6,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందించడం కోసం 169.52 కోట్ల రూపాయలు మంజూరు చేయబడ్డాయి. రైతుల యొక్క పశువుల వ్యాధి నిర్ధారణ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడానికి, 154 నియోజకవర్గ స్థాయి జంతు వ్యాధుల నిర్ధారణ కేంద్రాలు మంజూరు చేయబడ్డాయి. అంతేకాకుండా, దేశంలోనే తొలిసారిగా 340 అంబులెన్స్‌లను కొనుగోలు చేయడం ద్వారా సంచార పశు అంబులేటరీ క్లినిక్‌లను ప్రారంభించడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

35. మొత్తం చేపల ఉత్పత్తిలో 46.23 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి 29.40% వాటాతో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంటూ, 16.5 లక్షల జనాభాకు జీవనోపాధిని కల్పిస్తోంది. భారత దేశ మత్స్య ఎగుమతులలో 36% వాటాను కలిగి మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. **వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా పథకం** క్రింద చేపల వేట నిషేధ కాలంలో ఇచ్చే 4000 రూపాయల నష్ట పరిహారాన్ని 10,000 రూపాయలకు పెంచడం ద్వారా 97,619 మంది తీరప్రాంత మత్స్యకారులు లబ్ది పొందుతున్నారు. గ్రామ స్థాయిలో రైతులకు మూల వనరుల పరీక్ష సౌకర్యాలు కల్పించేందుకు

మన ప్రభుత్వం 35 సమీకృత ఆక్వా ప్రయోగశాలను ఏర్పాటు చేస్తోంది. అదనంగా, సముద్రంలోని లోతైన ప్రదేశాలలో చేపల వేటను ప్రోత్సహించడానికి మరియు సురక్షితమైన బెర్తింగ్ సౌకర్యాలను అందించడానికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం 8 చేపల వేట హార్బర్‌ల నిర్మాణాన్ని మన ప్రభుత్వం చేపట్టింది. 2022-23 లో పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖకు 1,568.83 కోట్ల రూపాయలు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

ప్రజా పంపిణీ వ్యవస్థ

36. మన ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) క్రింద పౌరుల ఇంటి వద్దకే అవసరమైన వస్తువులను పంపిణీ చేస్తోంది. 1.5 కోట్ల మంది రేషన్ కార్డ్ లబ్దిదారులందరికీ పారదర్శకమయిన, తిరిగి వేలం వేసే ప్రక్రియ ద్వారా కొనుగోలుచేయబడిన 9,260 సంచార పంపిణీ యూనిట్ల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం జరుగుతుంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతుల మరియు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన యువత ఈ సంచార పంపిణీ యూనిట్లను నిర్వహిస్తున్నారు. పేద ప్రజలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద 'స్వర్ణ' మరియు 'సార్టెక్స్' రకాలకు చెందిన నాణ్యమైన బియ్యాన్ని అందించాలని మన ప్రభుత్వం నిర్ణయించింది.

తెలుగు రాష్ట్రాల్లోని గొప్ప రచయితలలో మహాకవి గురజాడ అప్పారావు ఒకరని అందరికి తెలిసిన విషయమే. ఆయన కన్యాశుల్కం అనే గొప్ప తెలుగు నాటకం రచించారు. నాటకాల్లో గొప్ప నాటకం కన్యాశుల్కం.

"దేశమును ప్రేమించుమన్నా
మంచియన్నది పెంచుమన్నా
వట్టి మాటలు కట్టి పెట్టోయ్
గట్టి మేలు తలపెట్టోయ్"

ఈ వాక్యాలను పరిపూర్ణంగా నమ్మి, మన ముఖ్యమంత్రిగారు పరిపాలన అమలు చేస్తున్నారని తెలియజేస్తున్నాను. కన్యాశుల్కంతోబాటు సారంగధర అనే కథ రచించారు.

ఆరోగ్యం మరియు పోషకాహారం

***"తిండి కలిగితే కండ కలదోయ్
కండ కలవాడేను మనిషోయ్"***

– మహాకవి గురజాడ అప్పారావు

37. మొదటి స్తంభమైన బలమైన 'మానవ సామర్థ్య అభివృద్ధి'ని సాధించడంలో మంచి ఆరోగ్య వ్యవస్థ కలిగిన సమాజం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. నీతి ఆయోగ్ వైద్య సూచిక 2021 నివేదికలో రెండేళ్ళ క్రితం 4వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం, నేడు దేశంలోనే 2వ స్థానానికి ఎదగడం ద్వారా మా ప్రభుత్వం యొక్క విశేష కృషి ప్రతిబింబించబడిందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను. నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను 919 నుండి 1,757కి పెంచడం, చికిత్సలను 1059 నుండి 2,446 కి పెంచడం ద్వారా, మరియు ఒక్కో కుటుంబానికి ఆదాయ పరిమితిని ఏడాదికి 5 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా గౌరవనీయులైన ముఖ్యమంత్రి 2019 లో **'వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ'** పథకాన్ని పునరుద్ధరించారు. 1,000 రూపాయల కంటే ఎక్కువ ఖర్చయ్యే అన్ని చికిత్సలు ఈ పథకం క్రిందకు చేర్చబడ్డాయి. QR కోడ్‌తో కూడిన దాదాపు 1.4 కోట్ల **'వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ'** స్మార్ట్ హెల్త్ కార్డులు పంపిణీ చేయబడ్డాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 4వ విడత నివేదిక ప్రకారం 2019-20 లో 74.6% గా ఉన్న ఆరోగ్య బీమా పథకం పరిధిలోకి వచ్చే కుటుంబాల శాతం 2021-22 నాటికి 91.27% కి పెరిగింది.

38. **'వై.ఎస్.ఆర్. ఆరోగ్య ఆసరా పథకం'** క్రింద మా ప్రభుత్వం ఆపరేషన్ తరువాత రోగి కోలుకునే వ్యవధిలో రోజుకు 225 రూపాయల చొప్పున ఆపరేషన్ అనంతర జీవనోపాధి భత్యాన్ని రోగులకు అందిస్తుంది. డిసెంబర్ 2019 నుండి ఆరోగ్య ఆసరా కింద 8,83,961 కేసులకుగాను శస్త్రచికిత్స అనంతర జీవనోపాధి భత్యం కోసం 489.61 కోట్ల రూపాయలు అందించడం జరిగింది.

39. అదనంగా, కోవిడ్-19 బాధిత ప్రజలకు వారి ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా నగదు రహిత ఆరోగ్య సంరక్షణ సేవను అందించాలని మన ప్రభుత్వం నిర్ణయించింది. పది కోవిడ్-19 చికిత్సలు మరియు కోవిడ్-19 అనంతర చికిత్సా విధానాలు **వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం** క్రింద చేర్చబడ్డాయి. కేవలం 2,09,765 మంది రోగుల చికిత్సకై ప్రభుత్వం 732.16 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి, వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం కోసం 2,000 కోట్ల రూపాయలను మరియు వై.ఎస్.ఆర్. ఆరోగ్య ఆసరా పథకానికి 300 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

40. **104 మరియు 108 సేవలు** కూడా మన రాష్ట్రంలో పునరుద్ధరించబడ్డాయని నేను గౌరవ సభకు తెలియజేస్తున్నాను. మండలానికి 1 చొప్పున 104 సంచార వైద్య వాహనాల యూనిట్ల సంఖ్య 292 నుండి 656 కి పెంచడం జరిగింది. వీటి ద్వారా ECG మరియు మందులతో సహా 29 రకాల పరికరాలతో అన్ని సాంక్రమిత మరియు అసాంక్రమిత వ్యాధుల నిర్ధారణా పరీక్షలతో సహా 20 రకాల సేవలను మన ప్రభుత్వం అందిస్తోంది. అదేవిధంగా, 108 అంబులెన్స్‌ల సంఖ్య 768 కి పెరిగింది. జనాభా పరంగా సంచార వాహనాల సంఖ్య నిష్పత్తి 1:1,19,595 నుండి 1:74,609 కి మెరుగుపడింది. పట్టణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా లోపాన్ని గుర్తించిన ప్రభుత్వం 120 పట్టణ స్థానిక సంస్థలలో 560 వై.ఎస్.ఆర్. పట్టణ క్లినిక్‌లను మంజూరు చేసింది.

41. గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణా సౌకర్యాలను మెరుగుపరచడానికి, సీతమ్మపేట, పార్వతీపురం, ఆర్.సి.వరం, బుట్టాయిగూడెం మరియు డోర్నాలలో 5 మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను మా ప్రభుత్వం మంజూరు చేసింది. పాడేరులో గిరిజన వైద్య కళాశాలను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులను రెండేళ్లలోపు పూర్తి చేయాలనేది మా ప్రభుత్వం సంకల్పం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఏజెన్సీలో డోలీలకు ఎప్పుడు మంగళం పాడతారని ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

(ప్రతిపక్ష సభ్యులకు వినే ఓపిక కూడా లేదని ఆర్థిక శాఖామంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు)

42. పౌరుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంపై మన ప్రభుత్వం దృష్టి సారించిన ఫలితంగా, 2019 కి ముందు 108.25 కోట్ల రూపాయలుగా ఉన్న సగటు నెలవారీ వ్యయం జూన్ 2019 తర్వాత 203.68 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇది 3వ ఎస్.డి.జి. అయిన 'మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు' సాధించడంలో మన ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచింది.

వై.ఎస్.ఆర్. కంటి వెలుగు కార్యక్రమం

43. రాష్ట్రంలోని మొత్తం 5.6 కోట్ల జనాభాకు దశలవారీగా ఉచితంగా సమగ్ర నాణ్యమైన కంటి సంరక్షణా సేవలను అందించడానికి మన ప్రభుత్వం **'వై.ఎస్.ఆర్. కంటి వెలుగు'** అనే సామూహిక కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1వ మరియు 2వ దశలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలోని విద్యార్థుల కంటి పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ఆగస్టు 16, 2021 న 3వ దశలో **'అవ్వ–తాత'** కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 60 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులకు కంటి పరీక్షలను లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్నది. ఇప్పటి వరకు 16,64,919 మందికి కంటి పరీక్షల నిర్వహణ, 8,50,364 మందికి కళ్లద్దాలు అందజేత మరియు 1,55,473 మందికి కంటి శుక్లం శస్త్రచికిత్సలు చేయడం జరిగింది.

44. ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం కోసం 2022–23 ఆర్థిక సంవత్సరానికి 15,384.26 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. ఇది 2021–22 సంవత్సర కేటాయింపుల కన్న 11.23% ఎక్కువ.

బాలల సంక్షేమం

"ఈ రోజు ప్రతి బిడ్డకు జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు,
ఆరోగ్య హక్కు, విద్య హక్కు, భద్రత హక్కు, గౌరవ హక్కు,
సమానత్వం మరియు శాంతి హక్కు కలిగి ఉండవలసిన సమయం ఇది."

– కైలాష్ సత్యార్థి

భారతదేశంలోని గొప్ప వ్యక్తుల్లో కైలాష్ సత్యార్థి గారు ఒకరు. ఆయనకు నోబెల్ బహుమతి వచ్చింది. పిల్లలకు ఇబ్బంది కలగకూడదని, వారికి న్యాయం జరగాలని, పిల్లలు స్వేచ్ఛగా ఉండాలనే విషయం మీద నోబెల్ బహుమతి సాధించారు. కైలాష్ సత్యార్థి గారి గురించి రెండు విషయాలు చెబుతాను. కైలాష్ సత్యార్థిగారు ఉన్నతమైన కుటుంబంలో పుట్టారు. ఆయన స్కూల్‌కి వెళ్లే సమయంలో చెప్పులు కుట్టే పిల్లవాడిని చూసి, నేను మంచి బడికి వెళుతున్నాను కానీ ఈ పిల్లాడు మాత్రం చెప్పులు కుట్టుకుంటూ ఉన్నాడని మధనపడ్డారు. కొన్ని రోజుల తరవాత వర్షం పడి బయట ఉన్న చెప్పులు నానిపోతున్నాయనే ఉద్దేశంతో ఆ పిల్లవాడి తండ్రి ఆపిల్లాడిని అరిచాడు. కైలాష్ సత్యార్థిగారు అది చూసి, నేను మంచి స్కూల్‌కి వెళుతున్నాను. వర్షం వస్తే నేను గొడుగు వేసుకుని వర్షంలో నానకుండా వెళుతున్నాను. మనిషి నానితే పర్వాలేదు కానీ చెప్పులు నానుతున్నాయని అతని తండ్రితో ఆ పిల్లవాడు తిట్లు తిన్నాడని కైలాష్ సత్యార్థిగారు మనసులో మధనపడ్డారు. అందుకోసం

"బచ్‌పన్ బచావో ఆందోళన్" ద్వారా భారతదేశంలోని పిల్లల హక్కుల గురించి ఒక ఉద్యమాన్ని తీసుకువచ్చారు. "బచ్‌పన్ బచావో ఆందోళన్" ఉద్యమం ద్వారా 83వేల మంది పిల్లలకు బానిసత్వం నుంచి విముక్తి కలిగింది. ఇటువంటి మాటలు కైలాష్ సత్యార్థి వంటి గొప్ప వ్యక్తి చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారి నిర్ణయాల వలన మన ప్రభుత్వం కూడా ఈ రోజు విద్యకు ప్రోత్సాహం అందిస్తోంది. అలాగే దిశ చట్టాన్ని కూడా ఈ రాష్ట్రంలో తీసుకువచ్చారని సభకు తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

45. పోషకాహార నాణ్యతను పెంపొందించే దిశగా మన ప్రభుత్వం 77 గిరిజన ఉప ప్రణాళికా మండలాలలో **వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ ప్లస్‌**ను, అదే విధంగా మైదాన ప్రాంతాలలో **వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ**ను అమలు చేస్తోంది. ఈ పథకాల క్రింద అందించబడే గుడ్డు మరియు పాలు; గర్భిణీ స్త్రీలలో మరియు పాలిచ్చే తల్లులలోని రక్తహీనతను మరియు పిల్లలలోని పోషకాహార లోపాన్ని తగ్గించడానికి అవసరమైన ఐరన్, ప్రోటీన్‌లు మరియు ఖనిజ లవణాలను అందజేస్తాయి. ఈ సంపూర్ణ అనుబంధ పోషకాహార కార్యక్రమం ద్వారా, మొత్తం 6 లక్షల మంది గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు, 6 నుండి 36 నెలల మధ్య వయస్సు గల 16 లక్షల మంది పిల్లలు మరియు 36-72 నెలల వయస్సు గల 13 లక్షల మంది పిల్లలు లబ్ది పొందుతున్నారు. మన ప్రభుత్వం ఈ పథకాలపై కేంద్ర ప్రభుత్వ కేటాయింపుల కంటే 1,560 కోట్ల రూపాయలు ఎక్కువ ఇచ్చింది.

46. 3వ ఎస్.డి.జి. అయిన 'మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు' పై పురోగతికి సంబంధించి, 9 నుండి 11 నెలల మధ్య వయస్సు గల పిల్లలలో పూర్తి స్థాయి రోగ నిరోధక శక్తిని పొందే వారి శాతం 2014-15 లో 67% గా

(ప్రైవేటు ఆసుపత్రిలో ఒక్క కాన్పు కూడా జరగలేదా? కొటేషన్స్ ఎక్కువకంటెంట్ తక్కువ అని ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం – అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండి, ఈ విధంగా రన్నింగ్ కామెంట్రీ చేయడం కరెక్టు కాదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): సభ్యులు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కూర్చునే విధానం, వారి ప్రవర్తన, ఇవన్నీ మీరు గమనించండి. ప్రజలు కూడా దీనిని గమనిస్తున్నారు. వారికి ఎంత లెక్కలేనితనం? నేను వార్షిక బడ్జెట్‌లో పిల్లలు, మాత, శిశు, ఆరోగ్యం, విద్య గురించి మాట్లాడుతున్నాను.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): (మైకు లేకుండా): స్పీకర్ సార్, దయచేసి ప్రతిపక్ష సభ్యులను బయటకు పంపించండి. ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్ ప్రసంగం చేస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేయడం తప్పు. తెలుగుదేశం పార్టీ సభ్యులను వింటే వినమండి, లేదా సభ నుండి వెళ్లమనండి. ఇది వారి పార్టీ ఆఫీసు కాదని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఇది మీ లోటస్ పాండ్ కాదు అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): తెలుగుదేశం పార్టీ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆర్థిక శాఖా మంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. మీరు మీ అభిప్రాయాలు ఏమైనా ఉంటే బడ్జెట్ పైన జరిగే చర్చలో మాట్లాడండి. మీరు రన్నింగ్ కామెంట్రీ చేయడం కరెక్టు కాదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): స్పీకర్ సర్, నేను వార్షిక బడ్జెట్ పైన ప్రసంగిస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులకు వినే ఓపిక లేకపోతే, ఈ సబ్జెక్టుపైన వారికి ఆసక్తి లేకుంటే, మాకు ఇబ్బంది కలుగజేయకుండా దయచేసి వారిని సభ నుంచి వెళ్లిపోమని చెప్పండి.

(వాస్తవాలు చెప్పండి సార్ అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వాస్తవాలు కాదన్నప్పుడు... బడ్జెట్ పైన చర్చ జరుగుతుంది అప్పుడు మీరు (ప్రతిపక్ష సభ్యులు) మాట్లాడండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): సభా సంప్రదాయాలు పాటించకుండా గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ప్రతిపక్ష సభ్యులు అంతరాయం కలుగజేశారు. ఈ రోజు బడ్జెట్‌పైన ప్రసంగిస్తుంటే రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) దయచేసి వినండి. బడ్జెట్ పైన జరిగే చర్చలో మీ వర్షన్ చెప్పండి కానీ ఫైనాన్స్ మినిస్టర్ గారు బడ్జెట్‌ని ప్రజెంట్ చేస్తుంటే మీరు రన్నింగ్ కామెంట్రీ చేయడం కరెక్టు కాదు. రామానాయుడుగారూ మీ సభ్యుల attitude ని మీరు సమర్థిస్తున్నారా? This is final warning to you. ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్ ప్రసంగిస్తుంటే అడ్డు పడటం కరెక్టు కాదు. మీరు ఎలా పడితే అలా మాట్లాడటం కరెక్టా? ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడటం కరెక్టా? మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నేను అలౌ చేయను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): ప్రతిపక్ష సభ్యులకు ప్రజల పైన, వార్షిక బడ్జెట్ పైన, పిల్లల పైన, తల్లుల పైన, చదువు మీద గౌరవం లేదు. గౌరవం ఉన్నవాళ్లైతే బడ్జెట్‌పైన జరిగే చర్చలో మాట్లాడవచ్చని ఊరుకుంటారు. శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు రన్నింగ్ కామెంట్రీ చేయడం చరిత్రలో నాకు తెలిసీ ఇదే మొదటిసారి. ఈ బడ్జెట్ ప్రతి ఒక్కరికి ఆమోదయోగ్యమైన, ఉపయోగపడే బడ్జెట్. ప్రతిపక్ష సభ్యులకు శ్రద్ధ ఉంటే పిల్లల గురించి, తల్లుల గురించి, విద్య మరియు వైద్యం గురించి మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రీ చేయడం కరెక్టు కాదు.

(ప్రతిపక్ష సభ్యులు డా.నిమ్మల రామానాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు)

(గౌరవ ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుగారు సభ నుంచి వెళ్లిపోవడానికి కారణం కూడా డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారిదే కీలకపాత్ర అని అన్నారు. మీరు కావాలంటే వీడియోలు చూడండి అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

ఉన్నది. ఇది 2021-22 నాటికి 87% కి పెరిగింది. మాతా-శిశు మరణాల రేటు 2019-20 లో ఉన్న 74 నుండి 2021-22 లో ప్రతి లక్ష జననాలకు 59 కి తగ్గింది. 5 ఏళ్లలోపు మరణాల రేటు 2019-20 లో ఉన్న 41 నుండి 2021-22 లో ప్రతి 1000 సజీవ జననాలకు 14 కి తగ్గింది. నివేదించబడిన మొత్తం కాన్పులలో సంస్థాగత కాన్పుల శాతం అనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు జిల్లా ఆరోగ్య కేంద్రాలలో జరిగిన కాన్పుల శాతం 2019-20 లో 67% ఉండగా, 2021-22 నాటికి 99.87% కి పెరిగింది.

47. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లల శారీరక, మానసిక విద్యాభివృద్ధికి పునాది వేయాలనే ఉద్దేశ్యంతో, జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా సవరించబడిన నర్సరీ విద్యా కరిక్యులమ్‌తో మన ప్రభుత్వం ఫౌండేషన్ పాఠశాలలను ప్రవేశపెట్టింది. ఆంగ్ల భాషపై దృష్టి సారించి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2 తరగతులను ప్రవేశపెట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ కొత్త ప్రీ-స్కూల్ కరిక్యులమ్‌లపై శిక్షణ అందించారు. మొత్తం 55,607 అంగన్‌వాడీ కేంద్రాలలో 27,620 అంగన్‌వాడీ కేంద్రాలు ఫౌండేషన్ పాఠశాలలుగానూ, 27,987 అంగన్‌వాడీ కేంద్రాలు ఉపగ్రహ ఆధారిత పాఠశాలలుగానూ పనిచేస్తున్నాయి.

48. కోవిడ్-19 కారణంగా తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన పిల్లల బాధ్యతను కూడా మన ప్రభుత్వం స్వీకరించింది. ఒక్కో చిన్నారికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ పథకం క్రింద ఇప్పటివరకు 298 మంది పిల్లలు లబ్ది పొందడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

49. కౌమార దశలో ఉన్న బాలికల మరియు స్త్రీల ఆరోగ్యం మరియు రుతుక్రమ కాలంలో వారి పరిశుభ్రతా అవసరాల కోసం, మన ప్రభుత్వం **'వై.ఎస్.ఆర్. స్వేచ్ఛ'** కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. దీని క్రింద అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 10 లక్షల మంది కౌమార దశలోని బాలికలు లబ్ది పొందుతున్నారు. వీరికి నెలకు 10 బ్రాండెడ్ శానిటరీ న్యాప్‌కిన్‌లను మన ప్రభుత్వం ఉచితంగా అందించడం జరుగుతోంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మహిళా సాధికారత

"మహిళల సాధికారత అనేది ఉత్తమ కుటుంబమును,
ఉత్తమ సమాజమును, చివరికి ఉన్నతమైన దేశాన్ని తయారు చేస్తుంది"

- డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం

50. అభివృద్ధి ఎజెండాలో మహిళలను కేంద్ర స్థానంలో ఉంచడం వలన సంస్థలు మరియు వాటి వనరుల నిర్వహణలో సామర్థ్యం పెరుగుతుంది. నీతి ఆయోగ్ సంస్థ ప్రకటించిన 5వ ఎస్.డి.జి.అయిన 'లింగ సమానత్వం' సూచీలో మన రాష్ట్రం కేవలం రెండేళ్ల కాలంలో 12 ర్యాంకులు మెరుగుపరుచుకుని 5వ ఉత్తమ స్థానాన్ని పొందింది. ఈ రెండేళ్ళలోనే ఈ సూచి 37 నుండి 58 కి పెరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

డాక్టర్ ఏ.పి.జే అబ్దుల్ కలాం గారు మన దేశానికి 11వ రాష్ట్రపతిగా పని చేశారు. One of the finest techno crafts. Dr. Avul Pakir Jainulabdeen Abdul Kalam గారు బీఎస్సీ చదివిన తరవాత ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసులో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తరవాత డీఆర్‌డీవో (Defence Research and Development Organization) లో సైంటిస్టుగా చేరి, భారతదేశానికి పేరు తెచ్చిన గొప్ప శాస్త్రవేత్త అని చెప్పొచ్చు. Agni And Prithvi Missiles ఈ రెండింటిని డెవలప్ చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. అదేవిధంగా 1998లో న్యూక్లియర్ టెస్ట్ పోక్రాన్–2 చేసేప్పుడు చీఫ్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్‌గా పని చేశారు. ఎస్ఎల్‌వీ–3 క్షిపణి లాంఛ్ చేయడం ద్వారా ఆయనకు మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ది ఇండియాగా పేరు వచ్చింది. భారతదేశంలోనే అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు అందుకున్నారు. ఆయన మాటలు మనం ఒకసారి గుర్తు చేసుకుందాం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ బడ్జెట్ ప్రసంగంలో ప్రతి ఒక్క కొటేషన్ ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రిగారి పాలనకు, పాలనా విధానానికి అనుగుణంగా అర్థం వచ్చే విధంగా ఉన్నాయి. అటువంటి స్ఫూర్తితోనే ఈ రోజు పరిపాలన జరుగుతోందని తెలియజేస్తున్నాను.

వై.ఎస్.ఆర్. ఆసరా

51. **వై.ఎస్.ఆర్. ఆసరా పథకం** క్రింద, 11.04.2019 నాటికి స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణ బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా నాలుగు విడతలలో తిరిగి చెల్లించడం జరిగింది. ఇప్పటి వరకు 12,757.97 కోట్ల రూపాయలను విడుదల చేయడంవలన స్వయం సహాయక సంఘాలకు చెందిన 78,74,438 అర్హతగల సభ్యులు లబ్ది పొందారు. **వై.ఎస్.ఆర్. ఆసరా** పథకానికి 2022–23 సంవత్సరంలో 6,400 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ

52. స్వయం సహాయక సంఘాల మీద రుణాల వడ్డీ భారాన్ని పేదలకు తగ్గించేందుకు మన ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పథకాన్ని** అమలు చేస్తోంది. ఈ చర్య గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని పేద స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేసింది. 2019–20 మరియు 2020–21 ఆర్థిక సంవత్సరానికిగాను 7,36,472 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు 1,789 కోట్ల రూపాయలను మా ప్రభుత్వం చెల్లించింది. 2022–23 సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ** పథకానికి 800 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(మహిళా పక్షపాతి జై జగన్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

(అధికార పక్ష సభ్యులను కూడా బయటకు పంపించండి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

వై.ఎస్.ఆర్. చేయూత

53. నవరత్నాల అమలులో భాగంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 45-60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు అందించే 75,000 రూపాయల ఆర్థిక సహాయం కొనసాగించబడుతోంది. ఈ పథకాల క్రింద సుమారు 24.95 లక్షల మంది లబ్దిదారులు వివిధ జీవనోపాధి కార్యకలాపాలను ఎంచుకోవడం జరిగింది. స్థిరమైన జీవనోపాధిని అందించడానికి హెచ్.సి.ఎల్., ఐ.టి.సి., పి అండ్ జి మరియు రిలయన్స్ వంటి ప్రఖ్యాత కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల ద్వారా వివిధ దుకాణాలు ఏర్పాటు చేయబడ్డాయి. 2022-23 లో, **వై.ఎస్.ఆర్. చేయూత** కోసం 4,235.95 కోట్ల రూపాయల కేటాయింపులను ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

54. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కోసం 2022-23 ఆర్థిక సంవత్సరానికి 4,322.86 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను. మన ప్రభుత్వం 2021-22 లో మొదటి సారి పిల్లలు మరియు జెండర్ బడ్జెట్ లను ప్రవేశపెట్టింది. 2022-23 కి సంబంధించిన చిల్డ్రన్ మరియు జెండర్ బడ్జెట్ యొక్క బుక్ లెట్‌లను గౌరవనీయుల సభ్యుల పరిశీలన కోసం ప్రవేశపెడుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

సంక్షేమం

55. మా నాల్గవ మూల స్తంభంలో పురోగతిని నమోదు చేయడానికి బలమైన సామాజిక భద్రతా వలయాన్ని నిర్మించడం అత్యవసరం. పేద, వెనుకబడిన మరియు బలహీన వర్గాల అవసరాలు మరియు ప్రాధాన్యతలను సమగ్ర వ్యూహంతో పరిష్కరించాలని ఇది పిలుపునిచ్చింది. నవరత్నాల క్రింద వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, అల్ప సంఖ్యాక వర్గాల వారు మరియు సమాజంలోని ఇతర బలహీన వర్గాల వారి అభివృద్ధికి మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్య, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, జీవనోపాధి, నైపుణ్యం మరియు స్వయం ఉపాధి కోసం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా గణించదగిన లక్ష్యాలను సాధించడానికి మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

వై.ఎస్.ఆర్. పింఛన్ కానుక

56. సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు, ముఖ్యంగా వృద్ధులు మరియు బలహీనులు, వితంతువులు మరియు వికలాంగులు గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు మన ప్రభుత్వం సహాయం చేస్తోంది. **వై.ఎస్.ఆర్. పింఛను కానుక** క్రింద 61.74 లక్షల మంది పింఛనుదారులకు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్లు అందజేస్తోంది. మన ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా, వృద్ధాప్య పింఛనుదారులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, సాంప్రదాయ చెప్పులు కుట్టేవారు మరియు A.R.T. చికిత్స పొందే HIV పింఛనుదారుల పింఛను మొత్తాన్ని 2,250 రూపాయల నుండి 2,500 రూపాయలకి పెంచింది. ఈ పెంపుదల డిసెంబర్ 2021 నుండే అమలులోనికి వచ్చింది. 2022-23 సంవత్సరానికి **వై.ఎస్.ఆర్. పింఛను కానుక** పథకం కోసం 18,000 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వైఎస్సార్ పింఛన్ పథకం కోసం రూ.18వేల కోట్లు కేటాయింపు చేయడం నాకు తెలిసి దేశ చరిత్రలో మునుపెన్నడూ జరగలేదని తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అభ్యంతరం వ్యక్తం చేశారు)

Even though, I am breaking from this speech in between ప్రతిపక్ష సభ్యులు కూడా పింఛన్ గురించి మాట్లాడితే ఎట్లా? ఎన్నికలకు మూడు నెలలు ముందుగా పింఛన్లు పెంచారు. ఇది న్యాయమా, సమంజసమా అని అడుగుతున్నాను.

వై.ఎస్.ఆర్. బీమా

57. తమ కుటుంబ పెద్దను దురదృష్టవశాత్తు కోల్పోయే పేద కుటుంబాలను ఆదుకోవడానికి, మన ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. బీమా పథకం** క్రింద 1.32 కోట్ల పేద కుటుంబాలకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తోంది. మన ప్రభుత్వం బ్యాంకుల ప్రమేయం లేకుండా జూలై 1, 2021 నుండి సొంత నిధులతో ఈ పథకం అమలును కొనసాగిస్తోంది. 2022-23 సంవత్సరానికి 372.12 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. వాహన మిత్ర

58. బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, మరమ్మతులు మరియు ఇతర అవసరాల నిమిత్తం, సొంత యజమానులైన ఆటో మరియు టాక్సీ డ్రైవర్‌లకు సంవత్సరానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని **వై.ఎస్.ఆర్. వాహన మిత్ర** మన ప్రభుత్వం అందిస్తోంది. ఈ కార్యక్రమం క్రింద 7.8 లక్షల మంది లబ్ధి పొందారు. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 260 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం

59. చేనేత పరికరాలను ఆధునీకరించడానికి మరియు మర మగ్గాల రంగానికి పోటీగా స్వంత చేనేత మగ్గాలున్న ప్రతి కుటుంబానికి మన ప్రభుత్వం **వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం** పథకం ద్వారా సంవత్సరానికి 24,000 రూపాయలు అందజేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం క్రింద 81,703 మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడ్డ తరగతులు మరియు కాపు వర్గాలకు చెందిన నేత కార్మికులు లబ్ధి పొందారు. గత 3 సంవత్సరాలుగా మా ప్రభుత్వం అందించిన సహాయం ఫలితంగా, చేనేత కుటుంబాలవారు మర మగ్గాలు మరియు వస్త్ర పరిశ్రమకు పోటీగా కొత్త పద్ధతులలో నూతన నమూనాలతో నేయడానికి తమ మగ్గాలను ఆధునీకరించారు. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 200 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(అధికార పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిగారు బీసీల పక్షపాతి అని అన్నారు)

జగనన్న తోడు

60. తోపుడు బండ్ల వారి ఆర్థిక కష్టాలను తీర్చడానికి మన ప్రభుత్వం, కేంద్రం పి.ఎం. స్వనిధి క్రింద ఇచ్చే సహకారంతో కలిపి సంవత్సరానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం **జగనన్న తోడు** పథకం క్రింద అందిస్తోంది. 2021-22 లో 86,627 మంది షెడ్యూల్డ్ కులాల వారు మరియు 19,965 మంది షెడ్యూల్డ్ తెగల వారు ఈ పథకం క్రింద లబ్ధి పొందారు. ఈ కార్యక్రమం క్రింద 2021-22 ఆర్థిక సంవత్సరంలో 14.16 లక్షల మంది ఆర్థిక సహాయం పొందారు. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 25 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

జగనన్న చేదోడు

61. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రజకులు, నాయీ బ్రాహ్మణులు మరియు కుట్టుపనివారికి సంవత్సరానికి 10,000 రూపాయలను **జగనన్న చేదోడు** పథకం ద్వారా మన ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇంతవరకూ 2,98,428 మంది లబ్దిదారులకు 583.78 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 300 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం

62. అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడ్డ తరగతులు కోసం **'ఇ.బి.సి. నేస్తం'** క్రింద, 45-60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు సంవత్సరానికి రూ.15,000 చొప్పున సహాయం అందించాలని మన ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ పథకం క్రింద 3,92,674 మంది లబ్దిదారులకు 589 కోట్ల రూపాయల విడుదల చేయడం జరిగింది. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 590 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. లా నేస్తం

63. **వై.ఎస్.ఆర్. లా నేస్తం** క్రింద అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు 5,000 రూపాయల చొప్పున ఇస్తున్నాము. ఇప్పటి వరకు 23.7 కోట్ల రూపాయలను ఈ కార్యక్రమం క్రింద పంపిణీ చేయడం జరిగింది. 2022-23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 15 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. కాపు నేస్తం

64. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా, మన ప్రభుత్వం మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తుందని హామీ ఇచ్చింది. ఈ మేరకు **వై.ఎస్.ఆర్. కాపు నేస్తం** క్రింద కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి వర్గాలకు చెందిన 45-60 సంవత్సరాల వయస్సు గల అర్హులైన మహిళలకు ఐదేళ్ల కాలవ్యవధిలో సంవత్సరానికి 15,000 రూపాయల చొప్పున మొత్తం 3,27,349 మంది లబ్ధిదారులకు గత రెండేళ్లలో రూ.982 కోట్ల ఆర్థిక సహాయాన్ని మన ప్రభుత్వం అందించింది. రాబోయే 2022-23 ఆర్థిక సంవత్సరంలో వై.ఎస్.ఆర్. కాపు నేస్తం కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

65. అల్పసంఖ్యాక వర్గాల వారికి అన్ని సంక్షేమ కార్యక్రమాలలో ఉపాధి అవకాశాల కోసం రుణ సదుపాయాలను కల్పించడం ద్వారా వారి ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం జరుగుతోంది. స్వయం ఉపాధి కల్పన మరియు సాంకేతిక శిక్షణల ద్వారా నైపుణ్యాన్ని పెంచడానికి వారికి న్యాయమైన వాటా ఉండేలా మన ప్రభుత్వం భరోసా ఇస్తోంది. మన ప్రభుత్వం నెలకు ఇమామ్‌లకు 10,000 రూపాయలు, మౌజన్‌లకు 5,000 రూపాయలు, పాస్టర్లకు 5,000 రూపాయలు చొప్పున పెంచిన గౌరవ వేతనాన్ని అందజేస్తోంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

66. **షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కోసం 18,518 కోట్ల రూపాయలు, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికకు 6,145 కోట్ల రూపాయలు, వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికకు 29,143 కోట్ల రూపాయలు, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం 3,661 కోట్ల రూపాయల** కేటాయింపులను నేను ప్రతిపాదిస్తున్నాను. అదేవిధంగా 2022-23 లో **కాపు సంక్షేమానికి 3,537 కోట్ల రూపాయల** కేటాయింపులను ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(అధికార పార్టీ సభ్యులు ముఖ్యమంత్రిగారు బీసీల పక్షపాతి అని అన్నారు)

(అల్ప సంఖ్యాక వర్గాల మహిళలకు సంబంధించి ఇంతేనా అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు). అదే విధంగా 2022-23లో కాపు సంక్షేమానికి 3,537 కోట్ల రూపాయల కేటాయింపులను ప్రతిపాదిస్తున్నాను.

(జై జగన్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

విద్యారంగం

పరులకు సోదరులకు భూ
వరులకు గొనరాదు సర్వవశ్యము తానె
వ్వరి కిచ్చిన గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్య తన ధన మెపుడున్.

పంచిన కొద్దీ అనేక రెట్లు పెరిగేది ఒక్క విద్యాధనం మాత్రమే. చిన్నారుల చదువు కోసం పెట్టే ప్రతి రూపాయి రాష్ట్రాభివృద్ధికి తొలిమెట్టు అని మన ప్రభుత్వం బలంగా నమ్ముతోంది.

67. మానవ సామర్థ్య వికాసానికి మొదటి మూలస్తంభం విద్య. నీతి ఆయోగ్ యొక్క 2021 బహు ముఖ పేదరిక సూచిక నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని జనాభాలో 2% కంటే తక్కువ మంది పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారు.

జగనన్న అమ్మ ఒడి

అమ్మంటే అంతులేని సొమ్మురా...
అది ఏనాటికీ తరగని భాగ్యమ్మురా...
అమ్మ మనసున్న అమృతమే చూడరా...
అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా...

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గౌరవ సభ్యుల కోసం జగనన్న అమ్మ ఒడి పాయింట్‌ని మరొక్కసారి చదువుతున్నాను.

68. ఏ తల్లికీ బిడ్డలను చదివించేందుకు పేదరికం అడ్డుకాకూడదనే ఆలోచనతో మా ప్రభుత్వం **జగనన్న అమ్మఒడి** కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. మన ప్రభుత్వం 15,000 రూపాయల చొప్పున నేరుగా 44,48,865 మంది తల్లుల ఖాతాలలోకి చేర్చడం వలన 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న సుమారు 84 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తోంది. 2022-23 లో **జగనన్న అమ్మఒడి** పథకం కోసం 6,500 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.

పిల్లల చదువులపై శ్రద్ధ తీసుకుని మునుపెన్నడూ లేని విధంగా విద్యపైన ముఖ్యమంత్రిగారు అధిక కేటాయింపులు చేశారు.

(ప్రతిపక్ష సభ్యులు ఈ సంవత్సరం అమ్మ ఒడి రాలేదని అన్నారు)

(ఏనాడైనా పిల్లల చదువుల గురించి కానీ, వారి భవిష్యత్తు గురించి కానీ, గత ప్రభుత్వానికి ఆలోచన వచ్చిందా అని ప్రధాన సచేతక్ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు)

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

69. నాలుగు గోడలతో కూడిన భవనం రేపటి దేశ భవిష్యత్తును తనలో నింపుకుంటే దానిని పాఠశాల అని అంటారు. **నాడు-నేడు** కార్యక్రమం క్రింద, మొదటి దశలో 15,715 పాఠశాలలలో 10 మౌలిక సదుపాయాల ఆధునీకరణ పూర్తయింది. ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డులు, ఫ్యాన్లు మరియు లైట్లు, త్రాగునీరు, పెయింటింగ్, అవసరమైన మరమ్మతులు, మంచి మరుగు దొడ్లు, ప్రహరీ గోడ, వంటగది మరియు ఇంగ్లీష్ ల్యాబ్‌తో 10 రకాల మౌలిక సదుపాయాలను మా ప్రభుత్వం అందజేస్తోంది. రెండవ దశలో భాగంగా 16,368 పాఠశాలల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి. మూడవ దశలో 24,620 పాఠశాలల ఆధునీకరణ చేపట్టనున్నాము. 2022-23 లో **మన బడి, నాడు-నేడు** కార్యక్రమాల కోసం 3,500 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

70. పాఠశాల విద్యను మధ్యలోనే వదిలిపెట్టేవేసే విద్యార్థుల శాతానికి, విద్యార్థులు ముఖ్యంగా బాలికల పాఠశాలలలో సరైన పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడానికి మధ్య సంబంధం ఉన్నదని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి మన ప్రభుత్వం 15,000 రూపాయల అమ్మఒడి ఆర్థిక సహాయం నుండి 1,000 రూపాయిలను జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో మరుగు దొడ్ల నిర్వహణ నిధికి కేటాయించడం జరిగింది. ఈ నగదు మొత్తం పాఠశాలల మరుగుదొడ్ల నిర్వహణ నిధికి బదిలీ చేయబడి, పాఠశాల అభివృద్ధి కమిటీల పర్యవేక్షణలో పాఠశాలలలో టాయిలెట్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఉపయోగించబడుతుంది.

71. విజ్ఞాన సామర్థ్యాల అభివృద్ధిలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తూ, మెరుగైన ఫలితాలకు దారితీస్తుంది. **జగనన్న గోరుముద్ద** కార్యక్రమం ద్వారా మన ప్రభుత్వం 45,484 ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో చదువుతున్న సుమారు 37 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టికాహారమైన, రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన వేడి వేడి భోజనం అందిస్తోంది. కోవిడ్-19 సంక్షోభ సమయంలో కూడా, స్వచ్ఛంద సేవకుల ద్వారా విద్యార్థుల ఇంటి వద్దకే పొడి రేషన్ పంపిణీ చేయబడింది.

72. **జగనన్న విద్యా కానుక** పథకం క్రింద 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పాఠశాలలలో మొట్టమొదటి రోజునే విద్యార్జన కిట్ లను అందజేస్తుంది. ఈ కిట్‌లలో 3 జతల ఏకరీతి వస్త్రాలు, కుట్టు ఛార్జీలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల సెట్, ఒక జత బూట్లు, 2 జతల సాక్స్, 1 స్కూల్ బ్యాగ్, 1 బెల్ట్ మరియు 3 మాస్క్‌లు ఉన్నాయి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

73. విద్యారంగంలో మన ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల ప్రభావం నాణ్యమైన విద్య యొక్క 4వ ఎస్.డి.జి.లలో సాధించిన అద్భుతమైన పురోగతిలో ప్రతిబింబిస్తుంది. ప్రాథమిక విద్యలో (1-8వ తరగతి) 2019-20లో 80.48% గా ఉన్న సర్దుబాటు చేయబడిన నికర నమోదు నిష్పత్తి 2021-22 లో 91.72% కి పెరిగింది. సెకండరీ స్థాయిలో (9-10వ తరగతి) 2019-20 నాటికి సగటు వార్షిక డ్రాపౌట్ రేటు 15.71% ఉండగా, 2021-22 లో 2.84% కి గణనీయంగా తగ్గింది. హయ్యర్ సెకండరీ విద్య (11-12వ తరగతి) లో 2014-15 లో 69% స్థూల నమోదు నిష్పత్తి (GER) ఉండగా ఇది 2021-22 లో 75.46% కి పెరిగింది. ఇంతేగాకుండా 94.56% పాఠశాలలలో విద్యుత్, త్రాగు నీరు వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింది. సెకండరీ స్థాయి ఉపాధ్యాయులందరికీ 100% శిక్షణ ఇవ్వడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆయా నియోజకవర్గాల శాసన సభ్యుల నుంచి రికమండేషన్ లెటర్లు తీసుకుంటున్నారని గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పారు. అది క్లియర్‌గా కనపడుతోంది.

74. పాఠశాల విద్య కోసం 2022-23 ఆర్థిక సంవత్సరానికి 27,706.66 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సర కేటాయింపుల కన్నా 12.52% ఎక్కువగా ఉంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

జగనన్న విద్యా దీవెన మరియు జగనన్న వసతి దీవెన

75. ఉన్నత విద్యలో (18-23 సంవత్సరాలు) 2019-20 లో 32.4% ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (GER) 2021-22 లో 53.89% పెరిగింది. వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు **జగనన్న విద్యా దీవెన** మరియు **జగనన్న వసతి దీవెన** ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అందిస్తున్న మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు నిర్వహణ రుసుము స్థూల నమోదు నిష్పత్తిలోని ఈ పెరుగుదలకు కారణమని చెప్పవచ్చు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న మొత్తం విద్యార్థులలో, 87% మందికి వారు కట్టిన ఫీజు 4,500 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించడం జరిగింది. 2022-23 లో జగనన్న విద్యా దీవెనకు, 2,500 కోట్ల రూపాయలు, జగనన్న వసతి దీవెనకు 2,083.32 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(అధికారపక్ష సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి విద్యా ప్రధాత అని అన్నారు)

76. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులవారికి ఉన్నత విద్యా అవకాశాలను మెరుగుపరచడానికి రాష్ట్రంలోని ఆశావహ జిల్లాలలో కొత్త మోడల్ డిగ్రీ కళాశాలలు స్థాపించబడుతున్నాయి. గిరిజన ప్రాంతంలోని బాలికలకు ఉన్నత విద్యనందించేందుకు అరకులో నూతన మోడల్ డిగ్రీ కళాశాలను నిర్మిస్తున్నాము.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

77. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఉన్నత విద్య కోసం 2,014.30 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. ఈ కేటాయింపు **జగనన్న విద్యాదీవెన** మరియు **జగనన్న వసతి దీవెన** పథకాల క్రింద సంక్షేమ కార్పోరేషన్‌లకు కేటాయించిన మొత్తానికి అదనం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గృహ నిర్మాణం

"పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టెనేని బిగియ పట్టవలయు
పట్టివిడుట కన్న పరగ చచ్చుట మేలు
విశ్వదాభిరామ వినురవేమ!"

–యోగి వేమన

(జెండాలు పెట్టుకోవడం కాదు ఇళ్లు కట్టించాలి, జెండాలు పెట్టుకుంటే ఏమొస్తుంది అని చీఫ్ విప్ శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లెక్కవేసినా కూడా 30లక్షల ఇళ్లు నాకు తెలిసి ఏ ప్రభుత్వం కట్టించలేదు.

ఇది గొప్ప ఆశయం. కుమార గిరి వేమా రెడ్డిగారు గొప్ప తత్వవేత్త, జ్ఞానం మీద, నైతికత మీద వారు శతకాలు రాశారు. అందులో ఇది ఒకటి.

పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టేనేని బిగియ పట్టవలయు
పట్టివిడుట కన్న పరగ చచ్చుట మేలు
విశ్వదాభిరామ వినురవేమ

అంటే అసాధ్యమైన పనికి సాధారణంగా పూనుకోకూడదు. ఒక వేళ పూనుకుంటే, ఎన్ని కష్టనష్టాలొచ్చినా మధ్యలో వదలక ఆ కార్యాన్ని నెరవేర్చాలి.

అసాధ్యమైన పనికి సాధారణంగా పూనుకోకూడదు. ఒకవేళ పూనుకుంటే, ఎన్ని కష్టనష్టాలొచ్చినా వాటిని మధ్యలోనే మన ప్రభుత్వం కానీ, ముఖ్యమంత్రిగారు కానీ వదలరని తెలియజేస్తున్నాను. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఇవన్నీ చూసి చంద్రబాబునాయుడు గారు ఓర్వలేక సభ నుంచి పారిపోయారని అధికార పక్ష సభ్యులు అన్నారు)

78. 2023 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత కలిగిన కుటుంబాలకు సంతృప్త స్థాయిలో శాశ్వత గృహాలను అందించడానికి మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. రెండు దశలలో 28.3 లక్షల ఇళ్లను నిర్మించనున్నాము. 15.6 లక్షల ఇళ్లకు 28,084 కోట్ల రూపాయలు వెచ్చిస్తూ మొదటి దశలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. వీటిలో **వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీ**లలో 11.44 లక్షల ఇళ్లు, సొంత స్థలాలలో మరో 4.16 లక్షల ఇళ్లు ఉన్నాయి. 15.6 లక్షల ఇళ్లలో, 10.88 లక్షల ఇళ్లు పునాది దశలో ఉండగా, 2.5 లక్షల ఇళ్లు కట్టుబడి దశలో ఉన్నాయి. రిజిస్ట్రేషన్, మ్యాపింగ్‌కు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. జియో ట్యాగింగ్ చివరి దశలో ఉంది. లబ్ధిదారులకు మన ప్రభుత్వం 20 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందజేస్తుంది. అదనంగా 3 శాతం వడ్డీ రేటుతో ఆర్థిక సంస్థల ద్వారా అదనంగా 35,000 రూపాయలను లబ్ధిదారులకు అందించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి. 15.6 లక్షల గృహాల కొరకు మొదటి దశ నిర్మాణంలో 21.7 కోట్ల పనిదినాలు సృష్టించబడ్డాయని అంచనా వేయడం జరిగింది. ఇప్పటి వరకు భవన నిర్మాణ ఖర్చుతో సహా లబ్ధిదారులకు 1,146.7 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. 2022-23 లో పేదలందరికి ఇళ్ల కోసం 4,791.69 కోట్ల రూపాయల కేటాయింపును గృహనిర్మాణ శాఖ కు ప్రతిపాదిస్తున్నాను.

జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం

79. గృహనిర్మాణ శాఖ ద్వారా రుణాలు పొంది 2011 కి ముందు ఇళ్లు నిర్మించుకున్న లేదా ఎలాంటి ఆర్థిక సహాయం లేకుండా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల రుణాల మాఫీ కోసం మన ప్రభుత్వం **'వన్ టైమ్ సెటిల్‌మెంట్'** పథకాన్ని అమలు చేసింది. లబ్ధిదారులకు స్పష్టమైన టైటిల్ మరియు స్వాధీనపు హక్కుతో కూడిన పత్రాలను విడుదల చేయడం జరుగుతున్నది. ఇప్పటివరకు 8.56 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందారని ఈ గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(జై జగన్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

గ్రామీణాభివృద్ధి

"భారత దేశపు ఆత్మ గ్రామాలలో ఉంది"

- మహాత్మా గాంధీ

మహాత్మాగాంధీ గారి గురించి వివరణ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎందుకంటే, ఆయన జాతి పిత.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

80. స్వచ్ఛమైన మరియు ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌ని సృష్టించాలనే దృఢ సంకల్పంతో మన ప్రభుత్వం గ్రామీణ పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు **'జగనన్న స్వచ్ఛ సంకల్పం – క్లీన్ ఆంధ్రప్రదేశ్'** (CLAP) కార్యక్రమాన్ని – అక్టోబర్ 2, 2021న 'చెత్త రహిత–వ్యర్థ పదార్థాలు లేని–దృశ్యపరంగా పరిశుభ్రమైన' గ్రామాలను సాధించే లక్ష్యంతో 100 రోజుల పారిశుధ్య ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన పారిశుధ్య పద్ధతులను పాటిస్తూ, గృహ వ్యర్థాలను సేకరిస్తూ, వాటిని వేరు చేస్తూ మరియు ప్రాసెసింగ్ చేస్తున్న 34,773 క్లాప్ మిత్రాలతో కూడిన 10,718 సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి.

81. **జగనన్న పల్లె వెలుగు** ప్రాజెక్టు ద్వారా మెరుగైన వెలుతురు మరియు భద్రత కోసం మరియు శక్తి సామర్థ్యాన్ని నిర్ధారించడానికి కేంద్రీకృత నియంత్రణ మరియు నిర్వహణ వ్యవస్థ (CCMS) కు సంబంధించిన జంక్షన్ బాక్స్‌ల ద్వారా అనుసంధానించబడిన 25.23 లక్షల ఎల్.ఈ.డీ. వీధి లైట్లను సంప్రదాయ వీధి లైట్ల స్థానంలో తిరిగి అమర్చడం ద్వారా 10,912 గ్రామ పంచాయితీలలో ఉన్న వీధి లైట్లు స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్ సిస్టమ్‌లకు మార్చబడ్డాయి.

82. 2021–22 లో, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2,176 లక్షల పనిదినాలు కల్పించబడ్డాయి. ఈ పథకం క్రింద ఉపాధిని కోరిన వ్యక్తుల శాతంలో, ఉపాధిని పొందిన వ్యక్తుల శాతం 2019–20 లో 91.28% ఉండగా ఇది 2021–22 నాటికి 98% నికి పెరిగింది. 15 రోజులలోనే 99.41% చెల్లింపులు జరగడం గమనించదగిన విషయం. 2022–23 లో, ఈ పథకం క్రింద మూడు వేల లక్షల పని దినాలను కల్పించాలని మన ప్రభుత్వం భావిస్తోంది. 2022–23 సంవత్సరానికి ఈ పథకం క్రింద 5,000 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

83. ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల ప్రాజెక్ట్ మరియు నాబార్డ్ మద్దతు ఉన్న ప్రాజెక్ట్‌ల అమలు ద్వారా మన ప్రభుత్వం అన్ని గ్రామీణ మరియు రోడ్డు అనుసంధానం లేని నివాస ప్రాంతాలకు అన్ని కాలాలను తట్టుకొనే BT మరియు CC రోడ్ కనెక్టివిటీని అందిస్తోంది మరియు గ్రామీణ రోడ్లను ఆధునీకరణ చేస్తోంది. 2021–22 లో 2,100 కి.మీ కంటే ఎక్కువ గ్రామీణ రోడ్లు ఈ ప్రాజెక్టుల క్రింద నిర్మించబడ్డాయి మరియు ఆధునీకరణ చేయబడ్డాయి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ఎక్కడ సార్, ఏ దేశంలో అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

84. ఒత్తిడితో కూడిన మరియు నాణ్యత లోపించిన 1249 నివాస ప్రాంతాలకు మంచినీటిని అందుబాటులోనికి తీసుకొని రావడానికి మన ప్రభుత్వం 3 త్రాగునీటి ప్రాజెక్టులను మంజూరు చేసింది. చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు కృష్ణా జిల్లాలలోని ఒత్తిడితో కూడిన మరియు నాణ్యత లోపించిన నివాస ప్రాంతాలకు కూడా నాణ్యమైన నీటిని అందుబాటులోనికి తీసుకురావడం జరుగుతుంది.

85. 2022–23 ఆర్థిక సంవత్సరానికిగాను గ్రామీణాభివృద్ధికి 15,846.43 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

పట్టణ అభివృద్ధి

86. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు సేవా స్థాయిలను మెరుగుపరచడం ద్వారా అన్ని పట్టణ స్థానిక సంస్థలకు రక్షిత మంచినీటిని అందించడానికి మన ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 86,356 మంచినీటి కనెక్షన్‌లు ఇవ్వబడ్డాయి. 11వ ఎస్.డి.జి. అయిన 'సుస్థిర నగరాలు మరియు సంఘాలు" క్రింద, 100% వార్డులలో ఇంటింటికీ చెత్త సేకరణ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ విధానంలో భాగంగా మునిసిపల్ వ్యర్థాలను తగ్గించడం, రీసైకిల్ చేయడం మరియు తిరిగి ఉపయోగించడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం 85 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టలను మంజూరు చేయగా 32 ప్రాజెక్టులు ఇప్పటికే పని చేస్తున్నాయి. లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న 93 పట్టణ స్థానిక సంస్థలలో 93 మురుగునీటి శుద్ధి ప్లాంట్‌లను వచ్చే మూడేళ్లలో నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. 2019-20 లో ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్రాసెస్డ్ మునిసిపల్ ఘన వ్యర్థ పదార్థాలు 48% ఉండగా 2021-22 లో ఇది 53.62% కి పెరిగింది. 2022-23లో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖకు 8,796.33 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

పర్యావరణం మరియు అడవులు

"పర్యావరణం మరియు ఆర్థిక వ్యవస్థ నిజంగా ఒకే నాణేనికి రెండు వైపులా ఉన్నాయి.

పర్యావరణాన్ని పరిరక్షించలేకపోతే మనం మనుగడ సాధించలేము.

– నోబెల్ గ్రహీత వంగరి మాతై

కెన్యా దేశానికి చెందిన వంగరి మాతై నోబెల్ గ్రహీత. మొట్ట మొదటి female scholar. Eastern and central Africa నుంచి బయాలజీలో పిహెచ్‌డి సాధించి, ఆ తరవాత పర్యావరణాన్ని పరిరక్షించడం ముఖ్యమని గ్రహించి, ఆఫ్రికాలో మిలియన్ల చెట్లు నాటించారు. అది ప్రపంచమంతా గుర్తించి ఆమెకు నోబెల్ బహుమతి ఇచ్చారు. పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ రెండూ కూడా ఒక నాణానికి ఇరు వైపులా ఉన్నట్టుగా ఉంటుంది. పర్యావరణాన్ని పరిరక్షించలేకపోతే మనం మనుగడ సాధించలేం. మన రాష్ట్రం సుసంపన్నమైన జీవ వైవిధ్యాన్ని కలిగి ఉంటుంది. దీనిని పరిరక్షించడం అందరి బాధ్యత. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) నిన్న ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. అది ప్రజలు గమనిస్తున్నారు కానీ మన ప్రభుత్వం advertise చేసుకోవడం లేదు.

87. మన రాష్ట్రం సుసంపన్నమైన జీవ వైవిధ్యాన్ని కలిగి ఉంది. దీనిని పెంపొందించు కోవడం మన అందరి బాధ్యత. రాష్ట్రంలో నమోదైన అటవీ ప్రాంతం మన రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో దాదాపు 23%. జాతీయ అటవీ విధానం, 1988 కి అనుగుణంగా భౌగోళిక ప్రాంతంలో 33% పచ్చదనాన్ని మెరుగుపరచాలని మరియు పౌరులకు సుస్థిరమైన నివాస యోగ్య స్థలాన్ని సృష్టించాలని మన ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో, ఈ సంవత్సరంలో, అన్ని ముఖ్య ప్రభుత్వ శాఖలు, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, కాంపన్‌సేటరీ ఫారెస్ట్రేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (CAMPA), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS), రాష్ట్ర అభివృద్ధి పథకాల మరియు కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి నిధులను సమకూర్చడం ద్వారా మరియు 9.39 కోట్ల మొక్కలు నాటడం ద్వారా **జగనన్న పచ్చతోరణం** క్రింద భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ప్రయత్నం ఫలితంగా, ఇటీవల విడుదల చేసిన భారత దేశ అటవీ రాష్ట్ర నివేదిక 2021 ప్రకారం 647 చ.కి.మీ.ల మేర పచ్చదనాన్ని అదనంగా పెంచగలిగి భారతదేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయం.

88. స్మార్ట్, క్లీన్ మరియు హెల్తీ సిటీల కోసం పట్టణ మరియు పట్టణ శివారు ప్రాంతాలలో స్వచ్ఛమైన గాలి లభ్యతగల ప్రదేశాలను అందుబాటులోకి తేవడం మరియు విస్తరించడం ద్వారా వాతావరణ మార్పులను తట్టుకోగల నగరాలను అభివృద్ధి చేయాలని మన ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి **'నగర వనం'** పథకం అమలవుతోంది. 2022-23 లో పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక రంగాల విభాగానికి 685.36 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నీటి వనరులు

89. మంచి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక వృద్ధికి మరియు పర్యావరణ స్థిరత్వానికి కూడా నీరు ఎంతో కీలకం. నీతి ఆయోగ్, 6వ ఎస్.డి.జి. అయిన 'స్వచ్ఛమైన నీరు మరియు పారిశుధ్యం' అనే అంశంలో ఆంధ్రప్రదేశ్‌కు 4వ ర్యాంక్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, 'స్వచ్ఛమైన నీరు మరియు పారిశుధ్యం' కార్యక్రమానికి అనుగుణంగా, దాదాపు 97% పరిశ్రమలు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిబంధనలను పాటిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సాగునీటి సౌకర్యాలు, త్రాగునీటి కల్పన, పరిశ్రమలకు భరోసా కల్పించేందుకు **జలయజ్ఞం** కింద చేపట్టిన భారీ ప్రాజెక్టులకు మన ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన సమకాలీన సమాచారాన్ని ఈ గౌరవ సభకు అందించడం నాకు సంతోషంగా ఉంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

90. పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది 2023 నాటికి దీనిని పూర్తి చేయాలని మా ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాల పునరావాసంలో చురుకైన పురోగతితో పాటు పునరావాస మరియు పునర్నిర్మాణ కాలనీల నిర్మాణ పనులు కూడా ఏకకాలంలో కొనసాగుతున్నాయి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

91. వెలిగొండ ప్రాజెక్ట్ 1వ టన్నెల్ పూర్తయింది. నల్లమల సాగర్ రిజర్వాయర్ ఇప్పటికే పూర్తికాగా, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలోని కరువు పీడిత ప్రాంతాలకు వచ్చే ఖరీఫ్‌లో రిజర్వాయర్‌లో నీటిని నిల్వవుంచి అందించేందుకు పునరావాస మరియు పునర్నిర్మాణ పనులు ఏకకాలంలో కొనసాగుతున్నాయి. పెన్నా డెల్టా వ్యవస్థ, కావలి కాలువ, కానుపూరు కాలువల క్రింద ఉన్న ఆయకట్టును స్థిరీకరించేందుకు నెల్లూరు జిల్లాలోని పెన్నా నదిపై ఉన్న సంగం మరియు నెల్లూరు బ్యారేజీలు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతానికి మెరుగైన నీటిపారుదల సౌకర్యాన్ని అందించడానికి, వంశధార ప్రాజెక్ట్ రెండవ ఫేజ్‌లోని రెండవ స్టేజ్ మరియు వంశధార–నాగవళి అనుసంధాన ప్రక్రియను 2022 జూన్, నాటికి పూర్తి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గండికోట రిజర్వాయర్‌కు అదనంగా 10,000 క్యూసెక్కుల నీటిని తరలించేందుకు 2022 ఆగస్టు నాటికి అవుకు టన్నెల్ రెండవ దశను పూర్తి చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

92. అదనంగా, సెప్టెంబర్ 2020లో ప్రారంభించబడిన **వై.ఎస్.ఆర్. జలకళ** కార్యక్రమం క్రింద, మరింత సాగుకు యోగ్యమైన భూమిని సాగులోకి తీసుకురావడానికి అవసరమైన మరియు అర్హులైన రైతుల కోసం మన ప్రభుత్వం 9,187 బోర్ వెల్స్‌ను ఉచితంగా డ్రిల్ చేయించడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

93. 2022–23 లో నీటి వనరుల అభివృద్ధికి 11,482.37 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాలు

94. చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు, ప్రజల జీవనోపాధికి మరియు మన 3వ మూల స్థంభానికి పునాదిగా నిలుస్తాయి. 8వ మరియు 9వ ఎస్.డి.జి.లు అయిన 'మర్యాద పూర్వకమైన పని' మరియు 'పరిశ్రమ, ఆవిష్కరణ మరియు మౌలిక సదుపాయాల' యొక్క అమలుకు ఇవి మూల కేంద్రాలుగా నిలుస్తాయి. మన రాష్ట్రం ఆహారం మరియు వ్యవసాయ ప్రాసెసింగ్, వస్త్ర మరియు స్పిన్నింగ్, సముద్ర ఉత్పత్తులు, ఖనిజ ఉత్పత్తులు, ఇనుము మరియు ఉక్కు సిమెంట్, గ్రానైట్, ఫెర్రో మిశ్రమాలు, ఇంజనీరింగ్ వస్తువులు, ఆటోమొబైల్స్, డిఫెన్స్ మరియు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్, బయోటెక్, మరియు సూక్ష్మ వాణిజ్య రంగాలలో పెట్టుబడులకు భారీ అవకాశాలను కలిగి ఉంది. చిత్తూరు–నెల్లూరు ప్రాంతం దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ భారతదేశంలోని టాప్–10 తయారీ గమ్యస్థానాలలో ఒకటిగా ఉంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

95. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫ్రేమ్‌వర్క్ క్రింద, అన్ని ఆమోదాలు 21 రోజుల్లో అందించబడతాయి. ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల పనితీరును 2019–20లో 7వ ర్యాంక్ నుండి 2020–21లో ర్యాంక్ 4కి మెరుగుపరుచుకుంది, 2020–21లో ఎగుమతులు 16.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి, ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 13.8% వృద్ధి. జాతీయ ఎగుమతుల్లో రాష్ట్రం 5.8% సహకరిస్తుంది మరియు 2030 నాటికి ఎగుమతులను రెట్టింపు చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

96. ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 31, 2021 నాటికి మొత్తం 7,107 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు 2,099 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించబడ్డాయి. 46,811 మందికి ఉపాధి కల్పిస్తూ, జనవరి 31, 2022 వరకు 2,048 కోట్ల రూపాయల పెట్టుబడితో 11 మెగా ప్రాజెక్ట్‌లు స్థాపించబడ్డాయి. వీటి ద్వారా 3,989 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. అదనంగా, 93,116 మందికి ఉపాధి కల్పిస్తూ, 55 భారీ మరియు మెగా ప్రాజెక్టులు 44,097 కోట్ల రూపాయల పెట్టుబడితో వివిధ దశలలో ఉన్నాయి.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలోని పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమంత్రిగారి శ్రద్ధ, సూచనలతో, పరిశ్రమల అభివృద్ధిలో దివంగతనేత మేకపాటి గౌతమ్ రెడ్డి గారిని గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

97. **వై.ఎస్.ఆర్. నవోదయం** ద్వారా, 7,976 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన 1,78,919 సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ఖాతాలు MSME రుణాల స్కీమ్ యొక్క వన్ టైమ్ రీస్ట్రక్చరింగ్ కింద సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి పునర్నిర్మించ బడ్డాయి. 2021–22 లో మన ప్రభుత్వం, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు మరియు సాధారణ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు మరియు వస్త్ర పరిశ్రమలను అందుబాటులోనికి తేవడానికి 671 కోట్ల రూపాయల ప్రోత్సాహకాలను విడుదల చేసింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

98. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యవస్థాపకతా సంస్కృతిని పెంపొందించడం మరియు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం కోసం మన ప్రభుత్వం **'ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫేక్చరింగ్ పాలసీ 2021–2024'** మరియు **'ఆంధ్రప్రదేశ్ ఐ.టి. పాలసీ 2021–2024'** లను తీసుకువచ్చింది. E.M.C. 2.0 పథకం కింద భారత ప్రభుత్వంచే ప్రప్రథమంగా ఆమోదించబడిన **వై.ఎస్.ఆర్. E.M.C.** పథకం అనగా **ఎలక్ట్రానిక్ మాన్యుఫేక్చరింగ్ క్లస్టర్** పథకాన్ని గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు డిసెంబర్ 23, 2021న, కొప్పర్తిలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం క్రింద 500 ఎకరాల విస్తీర్ణంలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో, 25,000 వేల మంది కంటే ఎక్కువ మంది ఉపాధి అవకాశాలను అందించేందుకు 8,000 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే పలు కంపెనీలు దాదాపు 660 కోట్ల రూపాయల సంచిత పెట్టుబడులతో సుమారు 9,000 పై చిలుకు మందికి ఉపాధిని కల్పించేందుకు పలు కంపెనీలు ఇప్పటికే ఆసక్తి కనబరుస్తూ ముందుకు రావడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

99. రానున్న 2 నుండి 5 సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ పెట్టుబడులతో 20,000 ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఐ.టీ. రంగం క్రింద 10 పెట్టుబడి ప్రతిపాదనలు అధునాతన దశలో ఉన్నాయి. వీటికి అదనంగా, వచ్చే 3 సంవత్సరాలలో 4,000 కోట్ల రూపాయల కంటే ఎక్కువ పెట్టుబడితో 25,000 ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫేక్చరింగ్ (ESDM) సెక్టార్ క్రింద మరో 15 పెట్టుబడి ప్రతిపాదనలు ప్రారంభ దశలో ఉన్నాయి.

100. రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గతంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేయడానికి మన రాష్ట్రం రాయితీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇది ఆర్థిక చెల్లింపుల ముగింపు దశలో ఉంది. దక్షిణ భారతదేశంలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందించబడిన మొదటి విమానాశ్రయంగా కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు వద్ద గల ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం నిలిచింది. కర్నూలు నుండి చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం నగరాలకు రాష్ట్రం విమాన సర్వీసులు నడపటం ప్రారంభించింది. కర్నూలు నుండి తిరుపతి, విజయవాడకు కొత్త మార్గాలను ప్రతిపాదించడం జరిగింది. చెన్నై–కడప–విజయవాడ మధ్య షెడ్యూల్డ్ విమాన సర్వీసులను ప్రారంభించే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. ఇంకా, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్, ఏరో స్పోర్ట్స్, నిర్వహణ మరియు మరమ్మత్తు సౌకర్యాలతో సహా 541 ఎకరాలలో ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ సిటీ కర్నూలు విమానాశ్రయంలో అభివృద్ధి దశలో ఉంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

101. 2022–23లో పారిశ్రామిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి 2,755.17 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

రోడ్డు రవాణా మరియు మౌలిక సదుపాయాలు

102. జిల్లా కేంద్ర కార్యాలయాల నుండి మండల కేంద్ర కార్యాలయాలకు మరియు వివిధ మండల కేంద్ర కార్యాలయాల మధ్య డబుల్ లేన్ కనెక్టివిటీని అందించడం కోసం **'ఆంధ్రప్రదేశ్ మండల్ కనెక్టివిటీ మరియు రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్'** మరియు **'ఆంధ్రప్రదేశ్ రోడ్లు మరియు వంతెనల పునర్నిర్మాణ ప్రాజెక్ట్'** అనే రెండు ప్రాజెక్ట్‌లను 6,400 కోట్ల రూపాయల ప్రతిపాదనతో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ యొక్క ఆర్థిక సహాయంతో చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ కింద 2,522 కి.మీ మేర రోడ్ల విస్తరణ మరియు 464 వంతెనల నిర్మాణం మరియు పునర్నిర్మాణ కార్యక్రమాలు ప్రతిపాదించ బడ్డాయి. ఇప్పటికే మొదటి దశ పనులకు మన ప్రభుత్వం పరిపాలనా అనుమతులను ఇచ్చింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

103. 2వ దశ పనుల కోసం 1,268 కి.మీ రోడ్ల అభివృద్ధి ప్రక్రియలో భాగంగా 3,386 కోట్ల రూపాయల మొత్తానికి పరిపాలనా అనుమతులు పురోగతిలో ఉన్నాయి. కేంద్ర రహదారి నిధి క్రింద 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ 15.8 కోట్ల రూపాయల వ్యయంతో 125 కి.మీ. జాతీయ రహదారి విస్తరణ పనులను చేపట్టడం జరిగింది. రాబోయే 2022-23 ఆర్థిక సంవత్సరంలో దీనిని 600 కి.మీ.కు పెంచడం మన ప్రభుత్వ లక్ష్యం. ఇందుకుగాను అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 8,268 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు మరియు ప్రధాన జిల్లా రహదారుల పునరుద్ధరణకు మన ప్రభుత్వం పరిపాలనాపరమైన అనుమతిని ఇవ్వడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

104. రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా, రోడ్డు భద్రతా పటిష్టత కార్యక్రమంలో మన రాష్ట్రం పాల్గొంటోంది. ఇందులో పోలీసు, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మరియు ఆరోగ్య శాఖలకు ముఖ్య పాత్రను ఇస్తూ, రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గింపు లక్ష్యంగా స్పష్టమైన పనితీరు సూచికలతో కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాము.

105. 2022-23 లో రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ కోసం 8,581.25 కోట్ల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరపు కేటాయింపుల కంటే 13% ఎక్కువ.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇంధనం

106. దాదాపు 21 లక్షల మంది షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీ అందించబడుతోంది. అంతే కాకుండా, ధోబీ ఘాట్‌లకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉ న్న రజక సంఘాలకు, చాలా వెనుకబడిన కుల సంఘాలకు, చేనేత కార్మికులకు, క్షౌరశాలలకు, బంగారు కవరింగ్ యూనిట్లకు మరియు ఇమిటేషన్ జ్యువెలరీ యూనిట్లకు కూడా రాయితీ విద్యుత్‌ను మా ప్రభుత్వం అందజేస్తున్నది. 7వ

ఎస్.డి.జి. అయిన 'సరసమైన, స్వచ్ఛ విద్యుత్ శక్తి అందించడం'లో భాగంగా, మన రాష్ట్రంలో విద్యుదీకరించబడిన గృహాల శాతం 2014-15లో 92.5% గా ఉంటే, 2021-22 నాటికి 100% కి పెరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

(ప్రతిపక్ష సభ్యులు అవాస్తవమని అన్నారు)

107. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినియోగించే శక్తిని లెక్కించడానికి మరియు నష్టాలను తగ్గించడానికి, అన్ని పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్‌లు మరియు ఫీడర్‌లకు మీటర్లు అందించబడతాయి. ప్రభుత్వం వ్యవసాయ ఫీడర్‌ల విభజనను చేపట్టింది. దీనివలన అన్ని గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల నిరంతర 3-ఫేజ్ విద్యుత్ సరఫరాను ప్రభుత్వం అందిస్తుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధికి మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

108. 2022-23 లో రైతులకు, ఆక్వా రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ రాయితీతో సహా ఇంధన శాఖకు 10,281 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

గృహ మంత్రిత్వం

109. పోలీసు శాఖను ఆధునీకరించే చర్యలలో భాగంగా, మన ప్రభుత్వం మెరుగైన సాంకేతికత, వాహనాలతోపాటు, నిఘా వ్యవస్థ కోసం, నేర నిర్ధారణ నైపుణ్యాల అభివృద్ధి కోసం నిరంతరం చర్యలు తీసుకుంటోంది. **'దిశ చట్టం'** క్రింద మహిళా భద్రతలో భాగంగా, మహిళల రక్షణ, భద్రత మరియు సాధికారత కోసం అనేక చర్యలు తీసుకోబడుతున్నాయి. 2021 సంవత్సరానికి గానూ లైంగిక నేరాల ఇన్వెస్టిగేషన్ ట్రాకింగ్ వ్యవస్థలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. విచారణ సమ్మతి రేటు అంటే లైంగిక నేరాలలో 60 రోజులలోపు పూర్తయిన దర్యాప్తు రేటు మన రాష్ట్రంలో 92.27% ఉంటే జాతీయ సగటు రేటు 40% మాత్రమే. 2022-23 లో గృహ మంత్రిత్వ శాఖకు 7,586.84 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

యువజన, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ

110. పారిశ్రామిక శిక్షణా సంస్థలు మరియు అప్రెంటిస్ షిప్ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో సాంకేతికంగా నైపుణ్యం కలిగిన మానవ వనరుల మరియు సామర్థ్యాన్ని పెంపొందించడంపై మన ప్రభుత్వం ఎంతో దృష్టి పెట్టింది. ఈ శిక్షణా విధానాన్ని నిర్వహించడం కోసం పారిశ్రామిక భాగస్వాములతో 44 అవగాహనా ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకున్నది. దీనిలో, విద్యార్థులు తమ కోర్సు వ్యవధిలోని సగం కాలాన్ని పరిశ్రమలో వృత్తి శిక్షణ పొందుతూ, నైపుణ్యాభివృద్ధి సాధించి, ఉపాధి కల్పన దిశగా అడుగు వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమయిన పారిశ్రామిక విలువల పెంపుదల కొరకు నైపుణ్యాల అభివృద్ధి (స్ట్రైవ్) ప్రాజెక్ట్ క్రింద 15 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఎంపిక చేయబడ్డాయి. ప్రతి పారిశ్రామిక శిక్షణా సంస్థలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త కోర్సులను ప్రారంభించడం కోసం మరియు ఉపాధ్యాయుల శిక్షణ కోసం పనితీరు ఆధారిత గ్రాంట్లు అందచేయబడుతున్నాయి. రాయచోటి, ఆదోని, చాగలమర్రి, నరసరావుపేటలో అల్పసంఖ్యాక వర్గాల వారి కోసం ప్రత్యేకంగా నాలుగు నూతన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయాలని మన ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

111. మన రాష్ట్రం సమృద్ధిగా పర్యాటక సామర్థ్యాన్ని కలిగి ఉంది. పర్యాటక రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కీలకమైన వృద్ధి సూచికలలో ఒకటి. అలాగే అది ఉపాధి కల్పనకు ముఖ్యమైన వనరు. పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి 1,000 కోట్ల రూపాయల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు ప్రక్రియ దశలో ఉన్నాయి.

112. హస్తకళలను అభివృద్ధి చేయడానికి మరియు మెరుగైన జీవనోపాధి అవకాశాల కోసం కళాకారుల సంఘానికి ప్రత్యక్ష మార్కెటింగ్ వేదికను అందించడానికి మన ప్రభుత్వం శిల్పారామం కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం పులివెందులలో ఉన్న శిల్పారామం పార్కును మరింత శక్తివంతమైన, ఆకర్షణీయమైన, పర్యాటక మరియు సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు, మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. గుంటూరులో నూతనంగా నిర్మిస్తున్న శిల్పారామం పార్కు నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ఇదే తరహాలో, ఆదాయాన్ని పెంపొందించడానికి మరియు చేతివృత్తుల వారి స్వయం-సమృద్ధి కోసం తిరుపతి, విశాఖపట్నం మరియు కడపలలో ఇప్పటికే ఉన్న శిల్పారామం పార్కుల సమగ్ర అభివృద్ధిని మా ప్రభుత్వం చేపట్టడం జరుగుతుంది.

113. 2022-23 లో యువజన, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ కోసం 290.31 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

పరిపాలన

114. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి దార్శనిక నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రజా సేవలను అందించడంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం యొక్క అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి, ఈ దిశగా అనేక చర్యలు చేపడుతోంది. ఒక కోటి మరియు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన వస్తువులు, సేవలు మరియు పనుల సేకరణకు సంబంధించి రివర్స్ టెండరింగ్ విధానం తప్పనిసరి చేయడం జరిగింది. ఈ చర్య వలన రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 4,000 కోట్ల రూపాయలను ఆదా చేయగలిగింది. ఈ విధంగా ఆదా చేసిన మొత్తాన్ని పౌర-కేంద్రీకృత మరియు సంక్షేమ కార్యక్రమాల కోసం ఉపయోగించడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

115. సుపరిపాలన ఎలా నిర్వహించాలో మరియు సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా సంక్షేమాన్ని ఎలా సాధించవచ్చో నిరూపించడంలో మన రాష్ట్రం ఒక ఉదాహరణగా నిలిచింది. ప్రత్యక్ష నగదు బదలీ పద్ధతి ద్వారా పథకాలను అమలు చేయడం వలన ప్రజలు తమ ప్రయోజనాలను పారదర్శకంగా సకాలంలో పొందగలుగు తున్నారు.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

116. జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా మన ప్రభుత్వం సుపరిపాలన దిశగా మరో అడుగు వేస్తోంది. ఈ చర్య ఫలితంగా వికేంద్రీకరణ మరియు సమర్థవంతమైన పరిపాలనను అందించే దిశగా కేంద్రీకృతమైన, సమ్మిళిత మరియు సుస్థిరమైన వృద్ధివైపు మన రాష్ట్రం దారి తీస్తుంది.

117. కోవిడ్-19 వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి ఉన్నప్పటికీ, మన ప్రభుత్వం 23% ఫిట్‌మెంట్‌తో ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు 11వ వేతన సవరణను అమలు చేసింది. 5 కరువు భత్యాల వాయిదాలను ఒకేసారి విడుదల చేయడం, పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచడం వంటి అనేక ఇతర ప్రయోజనాలను కూడా అమలు చేయడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

118. స్థానిక అవసరాలు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలో సంక్షేమాన్ని పెంచడానికి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి మన ప్రభుత్వం **ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధి (ఎస్.డి.పి.ఎఫ్.)** ని ఏర్పాటు చేస్తోంది. ఈ నిధి ద్వారా పౌరులు మరియు ఎన్నికైన ప్రతినిధులు గుర్తించిన వివిధ సమస్యలను పరిష్కరించడానికి దిద్దుబాటు చర్యలు తీసుకుంటూ, రాష్ట్రమంతటా అభివృద్ధిని సమానంగా విస్తరించేలా కార్యాచరణ చేపడుతుంది. ఇకపై రాష్ట్ర శాసనసభలోని ప్రతి సభ్యుడు మరియు సభ్యురాలి వద్ద 2 కోట్ల రూపాయల నిధి ఉంటుంది. 2022-23 లో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి నిధి (ఎస్.డి.పి.ఎఫ్.) కి 350 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్ అని అన్నారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి 175నియోజకవర్గాల్లోని శాసనసభ్యులందరికా అని ప్రశ్నించారు)

(Magnanimity ఇక్కడ కనబడుతోంది. మన ముఖ్యమంత్రిగారు గొప్ప ఆలోచన చేశారు).

మీ పర్మిషన్‌తో **Economic Growth Trends** ఇంగ్లీషులో చదువుతాను.

Review of Economic Growth Trends

Accounts 2020-21

119. The finance accounts finalized by the Accountant General of Andhra Pradesh show a revenue deficit of Rs.35,540crore, and a fiscal deficit of Rs.55,167crore, which was 3.6 percent and 5.59 percent of the GSDP respectively, for the period from April 01, 2020 to March 31, 2021.

Revised Estimates 2021-22

120. The revised estimate for revenue expenditure for FY 2021-22 is Rs.1,73,818crore, whereas for capital expenditure it is Rs.18,529crore. The revenue deficit for 2021-22 is around Rs.19,545crore, whereas the fiscal deficit for the same period is around Rs.38,224crore, which amounts to 1.63 percent and 3.18 of the GSDP respectively.

Budget Estimates 2022-23

121. For the financial year 2022-23, I propose an expenditure of Rs.2,56,257crore,

(Thumping on treasury benches)

with revenue expenditure estimated at Rs.2,08,261crore, and capital expenditure Rs.47,996crore. The estimated revenue deficit is around Rs.17,036crore and the fiscal deficit is estimated at around Rs.48,724crore. The fiscal deficit will be around 3.64 percent of the GSDP, whereas the revenue deficit will be around 1.27 percent of the GSDP.

122. In last three years, out Government has set in motion transformational changes in the state through the Navaratnalu and manifesto schemes. Through sustained efforts of our Government, institutional strengthening, and social inclusion, this process has gathered the momentum to make Andhra Pradesh a leader in all SDGs.

123. In the process, my Government has taken care to ensure welfare of the common man; made the beneficiary selection process transparent and free of discrimination; adopted DBT mode on a massive scale for distribution of benefits; established robust decentralized Governance. In the energy sector, our Government has promoted solar energy in a transparent and cost effective manner. Impactful interventions have been made in health and education sectors through Nadu-Nedu programs. My Government has recruited 1.34lakh Village/ward Secretariat staff so far. Further, vacancies are being filled up as per the published job calendar. Finally, I am happy to inform this august House that my Government is able to continue all the development oriented programs promised to the people, while handling the Covid-19 pandemic in the most effective manner, keeping the loss of life and hardship to the people at the minimum.

(ఈ పాయింట్ మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వర్తిస్తుంది అని శ్రీ బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు)

భరతఖండం మనకు ఇచ్చిన గొప్ప కవులలో కాళిదాసు ఒకరు. ఆయన్ని పాశ్చాత్య ప్రపంచమంతా కూడా "షేక్స్పియర్ ఆఫ్ ఇండియా" అని పిలుస్తారు. వారు రాసిన నాటక రచనల్లో కుమార సంభవం కార్తికేయుని జన్మ, రఘువంశము అనే మహాకావ్యాలు ముఖ్యమైనవి. మాళవికాగ్ని మిత్రం, అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయము అనే మూడు నాటకాలు ఆయన రచనల్లో పేరు గాంచినవి. విలియం షేక్స్పియర్ కంటే కాళిదాసుగారు గొప్ప స్థానంలో ఉన్నారు. శాకుంతలాన్ని సంస్కృతంలో అనువదించారు.

124. విమర్శకులు మనం చేస్తున్న పనిని తప్పుగా చిత్రీకరిస్తూ మన మార్గంలో అనేక అడ్డంకులు సృష్టిస్తారు. అయినప్పటికీ, మడమ తిప్పకుండా, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అత్యున్నత కర్తవ్యానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నేను సంస్కృత కవి కాళిదాసు రాసిన ఒక రచనతో ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

"ప్రతి నిన్నా ఒక జ్ఞాపకం మాత్రమే,
అలాగే రేపు అనేది ఒక లక్ష్యం మాత్రమే,

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్ అని అన్నారు)

(ఇది దగా బడ్జెట్, 94వేల కోట్ల రూపాయలు ఏమయ్యాయి, రాజధాని ఏమైందని ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

(మ.12.09ని.లకు బడ్జెట్ ప్రసంగం ముగిసింది)

ANNEXURE – I

SECRETARIET DEPARTMENT WISE BUDGET ALLOCATION

Sl.No	DEPARTMENT	BE 2021-22	RE 2021-22	BE 2022-23
1	Agriculture Marketing & Co-Operation	11,210.80	10,179.36	11,387.69
2	Animal Husbandry, Dairy Development & Fisheries	1,511.28	1,342.81	1,568.83
3	Backward Classes Welfare	12,387.80	10,864.44	20,962.06
4	Environment, Forest, Science & Technology	806.47	428.59	685.36
5	Higher Education	1,973.16	2,031.24	2,014.30
6	Energy and Infrastructure	6,637.24	12,768.30	10,281.04
7	Secondary Education	24,624.22	23,269.48	27,706.66
8	Department of Economically Weaker Sections (EWS) Welfare	5,986.16	6,162.06	10,201.60
9	Food & Civil Supplies	3,695.89	2,167.48	3,719.24
10	Finance	58,786.01	54,320.78	58,583.61
11	General Administration	1,128.17	1,012.10	998.55
12	Gram Volunteers/Ward Volunteers and Villages /Wards	2,916.71	2,890.26	3,396.25
13	Health, Medical & Family Welfare	13,830.44	13,702.82	15,384.26
14	Home	7,039.18	7,063.64	7,586.84
15	Housing	4,715.02	3,786.47	4,791.69
16	Water Resources	13,237.78	8,428.23	11,482.37
17	Infrastructure And Investment Department	1,133.10	331.59	1,142.53
18	Industries and Commerce	2,540.24	1,906.08	2,755.17
19	Information Technology, Electronics & Communications	207.89	180.94	212.13
20	Labour and Employment	711.88	688.24	790.04
21	Law	776.91	721.85	924.03
22	Legislature	96.02	102.30	107.16
23	Municipal Administration and Urban Development	8,727.08	8,055.25	8,796.33
24	Minorities Welfare	1,434.00	1,242.96	2,063.15
25	Public Enterprises	1.56	1.04	1.67
26	Planning	510.89	391.99	615.33
27	Panchayat Raj and Rural Development	15,995.25	12,836.53	15,846.43
28	Revenue	5,869.40	3,555.66	5,306.94
29	Department of Real Time Governance	52.11	82.03	52.72
30	Skill Development, Entrepreneurship and Innovation	899.31	774.01	969.91
31	Social Welfare	8,156.63	7,343.99	12,728.26
32	Transport, Roads and Buildings	7,594.06	5,975.73	8,581.25
33	Women, Children, Disabled and Senior Citizens	4,301.52	3,255.90	4,322.86
34	Youth and Sports	285.09	242.42	290.31
	Total	**2,29,779.27**	**2,08,106.57**	**2,56,256.56**

ANNEXURE – II

Sector Wise Budget Estimates 2022-23

SECTOR	BE 2021-22	RE 2021-22	BE 2022-23
ECONOMIC SERVICES			
Agriculture & Allied Services	13,517.87	1,942.26	13,630.10
Energy	6,637.24	12,768.30	10,281.04
General Eco Services	4,284.03	2,645.67	4,420.07
Industry & Minerals	2,540.24	1,906.08	2,755.17
Irrigation & Flood Control	13,237.78	8,428.23	11,482.37
Rural Development	16,221.32	13,187.45	17,109.06
Science Tech, Environment	10.68	8.50	11.78
Transport	8,657.74	6,246.33	9,617.15
ECONOMIC SERVICES Total	**65,106.91**	**57,132.82**	**69,306.74**
% of Total Budget	**28.33**	**27.45**	**27.05**
SOCIAL SERVICES			
Art and Culture	22.57	19.07	20.67
General Education	26,994.91	25,594.30	30,077.20
Housing	4,715.02	3,786.47	4,791.69
I & P	278.82	239.95	261.65
Labor and Employment	936.26	832.36	1,033.86
Medical	13,830.44	13,702.82	15,384.26
Social Security & Welfare	4,313.72	3,262.81	4,331.85
Sports & Youth Services	138.05	103.01	140.48
Technical Education	324.60	370.46	413.50
Urban Development	8,727.08	8,055.25	8,796.33
Water Supply , Sanitation	2,690.64	2,539.34	2,133.63
Welfare	27,964.59	25,613.44	45,955.07
SOCIAL SERVICES Total	**90,936.71**	**84,119.27**	**1,13,340.20**
% of Total Budget	**39.58**	**40.42**	**44.23**
GENERAL SERVICES	73,735.66	66,854.47	73,609.63
% of Total Budget	**32.09**	**32.13**	**28.72**
Grand Total	**2,29,779.27**	**2,08,106.57**	**2,56,256.56**

ANNEXURE – III

Subplan Allocation

Sub Plan/Action Plans	BE 2021-22	BE 2022-23
SC Sub-Plan	13,835	18,518
Tribal Sub Plan	5,318	6,145
BC Sub Plan	28,238	29,143
Minorities Action Plan	3,077	3,662
Kapu Welfare	3,306	3,532
EBC Welfare	3,743	6,669

DBT SCHEMES

Sl.No	Item	BE 21-22	RE 2021-22	BE 2022-23
1	YSR Pension Kanuka	17,000.00	16,752.45	18,000.90
2	YSR Rythu Bharosa	3,845.30	3,825.95	3,900.00
3	Jagananna Vidya Deevena	2,500.00	2,050.87	2,500.00
4	Jagananna Vasati Deevena (MTF)	2,223.15	1,088.75	2,083.32
5	YSR - PM Fasal Bima Yojana	1,800.00	1,738.93	1,802.04
6	Y.S.R Interest free loans to Self Help Groups	865.00	862.87	600.00
7	Y.S.R Interest free loans to Urban Self Help Groups	247.00	246.15	200.00
8	Y.S.R Interest free Loans to Farmers	500.00	375.87	500.00
9	YSR Kapu Nestham	500.00	479.44	500.00
10	YSR Jagananna Chedodu	300.00	287.12	300.00
11	YSR Vahana Mitra	285.00	256.06	260.00
12	YSR Nethanna Nestham	190.00	192.10	199.99
13	YSR Matsyakara Bharosa	120.00	120.05	120.49
14	Diesel Subsidy to Fishermen Boats	50.00	44.76	50.00
15	Exgratia to Farmers	20.00	15.35	20.00
16	Law Nestham	16.64	19.62	15.00
17	Jagananna Thodu	20.00	32.52	25.01
18	EBC Nestham	500.00	589.01	590.00
19	YSR Aasara*		6,429.14	6,400.00
20	YSR Cheyuta*		4,208.97	4,235.95
21	Amma Vodi			6,500.00
Grand Total		**30,982.10**	**39,615.98**	**48,802.71**

* YSR Aasara and YSR Chayutha in 2021-22 were implemented through APSDC

Expenditure Through Corporations

AP Scheduled Castes Corporation

Items	2020-21	2021-22	BE 22-23
YSR Pension Kanuka	2,633.72	2,751.00	3,051.39
YSR Cheyuta	1,061.06	1,020.98	1,017.14
Jagananna Vidya Deevena	368.00	370.47	218.74
Jagananna Vasati Deevena	296.00	198.35	247.79
YSR Vahana Mitra	64.85	59.69	64.66
YSR Jagananna Chedodu	21.64	21.62	23.08
YSR Nethanna Nestham	2.01	1.61	2.07
YSR Matsyakara Bharosa	0.44	0.57	0.75
YSR Aasara	1,275.93	1,290.00	1,288.06
Ammavodi	1,219.11	-	1,284.37
Others	9.19	24.57	12.30
Total	**6,951.95**	**5,738.86**	**7,210.34**

AP Scheduled Tribe Corporation

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	924.04	957.45	971.76
2	YSR Cheyuta	252.02	252.23	251.07
3	Jagananna Vasati Deevena	39.42	31.55	150.75
4	Jagananna Vidya Deevena	36.20	29.59	148.39
5	YSR Vahana Mitra	10.67	9.91	10.52
6	YSR Jagananna Chedodu	3.46	3.07	2.12
8	YSR Nethanna Nestham	0.64	0.55	0.65
9	YSR Matsyakara Bharosa	0.29	0.31	0.38
10	YSR Aasara	169.67	174.00	174.00
11	Ammavodi	395.27	-	416.43
12	Others	36.08	16.76	1.50
	Total	**1,867.76**	**1,475.40**	**2,127.58**

AP State Backward Classes Corporations

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	7,918.87	8,096.00	8,411.35
2	YSR Cheyuta	2,703.12	2,797.94	2,692.96
3	Jagananna Vidya Deevena	611.49	922.43	1,112.72
4	Jagananna Vasati Deevena	838.00	506.37	1,062.73
5	YSR Jagananna Chedodu	225.96	210.90	215.27
6	YSR Nethanna Nestham	169.49	155.10	184.65
7	YSR Vahana Mitra	123.49	134.39	129.17
8	YSR Matsyakara Bharosa	107.95	96.48	118.54
10	YSR Aasara	3,027.25	3,071.00	3,053.39
11	Ammavodi	3,192.40	-	2,975.65
12	Others	22.87	54.22	52.00
	Total	**18,940.89**	**16,044.83**	**20,008.42**

AP KAPU Welfare Corporation

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	1,068.02	1,083.59	1,096.88
2	YSR Kapu Nestham	491.02	459.64	500.00
3	Jagananna Vidya Deevena	231.01	204.63	360.78
4	Jagananna Vasati Deevena	86.92	96.36	231.57
5	YSR Vahana Mitra	31.14	26.40	35.68
6	YSR Jagananna Chedodu	16.63	15.47	20.41
7	YSR Nethanna Nestham	6.92	5.64	9.35
8	YSR Aasara	655.21	670.00	667.01
9	Ammavodi	579.00	-	609.99
	Total	**3,165.88**	**2,561.73**	**3,531.68**

AP State Minorities Corporation

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	667.83	632.79	634.90
2	YSR Cheyuta	422.38	122.91	122.45
3	Jagananna Vidya Deevena	211.86	117.15	173.15
4	Jagananna Vasati Deevena	84.00	64.83	70.00
5	YSR Jagananna Chedodu	18.33	16.64	17.86
6	YSR Vahana Mitra	38.46	4.21	4.50
7	YSR Nethanna Nestham	5.16	0.11	0.11
9	YSR Aasara	130.98	133.14	133.00
10	Ammavodi	457.00	-	458.73
11	Incentives to Imams and Mouzans	50.00	78.85	126.00
12	Others	5.32	6.72	9.80
	Total	**2,091.32**	**1,177.34**	**1,750.50**

AP State Christian Corporation

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	40.00	40.00	46.00
1	YSR Cheyuta	16.44	14.92	16.38
2	Jagananna Vidya Deevena	7.06	9.61	9.31
3	Jagananna Vasati Deevena	7.91	4.41	4.70
4	YSR Vahana Mitra	1.06	0.89	0.82
5	YSR Jagananna Chedodu	0.22	0.25	0.01
7	YSR Nethanna Nestham	0.02	0.02	0.03
8	YSR Aasara	13.33	13.00	13.68
9	Ammavodi	18.10	-	19.07
10	Others	2.64	0.68	3.40
	Total	**106.79**	**83.78**	**113.40**

AP Brahmin Welfare Corporation Limited				
Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	75.07	68.95	196.00
2	YSR Jagananna Chedodu	0.40	0.39	0.01
3	YSR Vahana Mitra	0.60	0.49	0.44
4	YSR Aasara	14.93	15.00	60.92
5	Ammavodi	26.65	-	38.09
6	EBC Nestham	-	33.45	33.46
7	Jagananna Vasati Deevena	4.68	4.63	4.46
8	Jagananna Vidya Deevena	1.00	1.00	1.85
9	Archakas	-	-	120.00
	Total	**123.33**	**123.91**	**455.23**

AP State Economically Backward Classes Corporations

Sl.No	Items	2020-21	2021-22	BE 22-23
1	YSR Pension Kanuka	2,985.77	3,057.00	3,278.00
2	EBC Nestham	-	556.01	556.54
3	Jagananna Vidya Deevena	375.37	422.53	449.00
4	Jagananna Vasati Deevena	169.06	144.15	297.00
5	YSR Vahana Mitra	15.38	12.50	13.82
7	YSR Nethanna Nestham	3.31	2.52	3.13
8	YSR Jagananna Chedodu	11.26	2.20	20.04
9	YSR Matsyakara Bharosa	0.58	0.60	0.82
10	YSR Aasara	1,050.13	1,063.00	1,095.00
11	Ammavodi	609.83	-	632.46
	Total	**5,220.69**	**5,260.50**	**6,345.82**

EBC Corporation / Scheme	BE 22-23
Andhra Pradesh Reddy Welfare and Development Corporation	3,088.99
YSR Pension Kanuka	1,614.83
YSR Aasara - Loans to Women Cooperative Societies	498.29
Amma Vodi	311.55
EBC Nestham	274.66
Fees reimbursement (Jagananna Vidya Deevena)	221.58
Jagananna Vasati Deevena (MTF)	146.72
YSR Jagananna Chedodu	9.87
YSR Vahana Mitra	6.81
Jagananna Thodu	2.89
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	1.79

EBC Corporation / Scheme	BE 22-23
Andhra Pradesh Kamma Welfare and Development Corporation	1,899.74
YSR Pension Kanuka	988.59
YSR Aasara - Loans to Women Cooperative Societies	314.33
Amma Vodi	190.73
EBC Nestham	167.54
Fees reimbursement (Jagananna Vidya Deevena)	135.65
Jagananna Vasati Deevena (MTF)	89.82
YSR Jagananna Chedodu	6.04
YSR Vahana Mitra	4.17
Jagananna Thodu	1.77
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	1.09

EBC Corporation / Scheme	BE 22-23
Andhra Pradesh Arya Vysya Welfare and Development Corporation	**915.49**
YSR Pension Kanuka	462.95
YSR Aasara - Loans to Women Cooperative Societies	173.05
Amma Vodi	89.32
EBC Nestham	78.46
Fees reimbursement (Jagananna Vidya Deevena)	63.53
Jagananna Vasati Deevena (MTF)	42.06
YSR Jagananna Chedodu	2.83
YSR Vahana Mitra	1.95
Jagananna Thodu	0.83
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.51

EBC Corporation / Scheme	BE 22-23
Andhra Pradesh Kshatriya Welfare and Development Corporation	**314.02**
YSR Pension Kanuka	157.82
YSR Aasara - Loans to Women Cooperative Societies	60.92
Amma Vodi	30.45
EBC Nestham	26.75
Fees reimbursement (Jagananna Vidya Deevena)	21.66
Jagananna Vasati Deevena (MTF)	14.34
YSR Jagananna Chedodu	0.96
YSR Vahana Mitra	0.67
Jagananna Thodu	0.28
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.17

EBC Corporation / Scheme	BE 22-23
Andhra Pradesh EBC Welfare and Development Corporation	**139.18**
YSR Pension Kanuka	53.96
YSR Aasara - Loans to Women Cooperative Societies	48.70
Amma Vodi	10.41
EBC Nestham	9.14
Fees reimbursement (Jagananna Vidya Deevena)	7.40
Jagananna Vasati Deevena (MTF)	4.90
YSR Nethanna Nestham	3.13
YSR Matsyakara Bharosa	0.82
YSR Jagananna Chedodu	0.33
YSR Vahana Mitra	0.23
Jagananna Thodu	0.10
Economic Support - Backend Subsidy to Mobile Dispensing Units	0.06

Important Major and New Schemes

Agriculture

YSR Rythu Bharosa	3,900.00
YSR - PM Fasal Bima Yojana	1,802.04
Calamity Relief Fund	2,000.00
Rashtriya Krushi Vikasa Yojana (RKVY)	1,750.00
Krishionnati Yojana	760.00
Y.S.R Interest free Loans to Farmers	500.00
Supply of Seeds to Farmers	200.00
KFW Germany - Zero Based Natural Farming (ZBNF)	87.27
YSR - Agri Testing Labs	50.00
Storage, interest and other related costs of fertilizer buffers	40.00
Rythu Bharosa Kendralu	18.00
Price Stabilization Fund Rs. 3000 Cr. Recoupment	500.00
Agriculture Market Infrastructure Fund (AMIF)	100.00
Construction of Buildings for Andhra Pradesh Fisheries University	40.00
National Livestock Mission	100.00
Fodder and Feed Development	72.70
Livestock Loss Compensation	50.00
Pradhan Mantri Matsya Sampada Yojana (PMMSY)	100.00
Construction of Fish Landing Centers / Jetties	100.00
Diesel Subsidy to Fishermen Boats	50.00

Medical Education Department

NHM (NUHM & NRHM)	2,462.03
Dr. YSR Aarogyasri Health Care Trust	2,000.00
Medical Buildings (NAADU-NEDU)	1,603.00
Medical Colleges	753.84
Establishment of new Medical College along with Hospital in Plain Areas	320.00
Dr YSR Aarogya Aasara - POP	300.00
Establishment of New Medical Colleges	250.45
Establishment of Multi-Speciality Hospitals in Tribal Areas	170.00
Mobile Medical Units (104 Services)	140.22
Andhra Pradesh Emergency Response Services - 108 Ambulance Services	133.19
Increase of Seats in existing Government Medical Colleges (PMSSN)	100.00
NAADU NEEDU - Infrastructure facilities for Hospitals	500.00
NHM-Infrastcture Maintanence	695.88
Honorarium to Asha Workers	343.97
Family Welfare Centres	280.70
Pradhan Mantri Ayushman Bharat Health Infrastructure Mission (PMABHIM)	250.00

Food and Civil Supplies Department

Subsidy on Rice (Human Resources Development)	3,100.00
Door Delivery of Rice	200.02

Industries, Commerce and Export Promotion Department

Incentives for Industrial Promotion for Micro Small and Medium Enterprises (MSMEs)	450.00
Incentives for Industrial Promotion	411.62
ADB (Asian Development Bank) - Visakhapatnam-Chennai Industrial Corridor Development Program - APRDC Component	250.00
ADB (Asian Development Bank) - Visakhapatnam-Chennai Industrial Corridor Development Program - APIIC Component	236.86
Incentives to the S.C. Entrepreneurs for Industrial Promotion	175.00
ADB (Asian Development Bank) - Visakhapatnam-Chennai Industrial Corridor Development Program - APTRANSCO Component	125.00
Incentives to IT & Electronics Industries/ Organizations	60.00
YSR Bima	372.12

Women Development and Child Welfare Department

Saksham Anganwadi and Poshan 2.0 (ICDS - Anganwadi Services)	1,517.64
Saksham Anganwadi and POSHAN 2.0 (Supplementary Nutrition Programme)	1,200.00
YSR Sampoorna Poshana	901.56
YSR Sampoorna Poshana & Plus	201.82
Saksham Anganwadi and Poshan 2.0 (construction of anganwadi center buildings under mgnrega)	160.00
Saksham Anganwadi and Poshan 2.0 (Poshan Abhiyan)	120.63
Mission Vatsalya (Child Protection Services and Child Welfare Services)	53.80

Minorities Welfare Department

Andhra Pradesh State Minorities Finance Corporation	988.98
YSR Pension Kanuka	634.91
Pradhan Mantri Jan Vikas Karyakaram	150.00
Incentives to Imams and Mouzans	126.00
Assistance to Andhra Pradesh Haj Committee	26.10

Rural Development Department

Mahatma Gandhi National Rural Employment Guarantee Act	5,000.00
Interest Free Loans to DWACRA Women (Vaddileni Runalu)	600.00
National Rural Livelihood Mission (NRLM)	389.06

Rural Water Supply Department

Jal Jeevan Mission (JJM)/National Rural Drinking Water Mission	1,149.93
Swachh Bharat Mission - Gramin	500.00

MR.SPEAKER: Now, presentation of Agriculture Budget by Sri Kurasala Kannababu, Hon'ble Minister for Agriculture&Co-operation.

(వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కురసాల కన్నబాబు గం.12.10ని.లకు వ్యవసాయ బడ్జెట్ ప్రసంగ పఠనాన్ని ప్రారంభించారు)

అధ్యక్షా, 2022-23 సంవత్సరానికి గాను వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నాను.

గౌరవ సభాపతి, గౌరవ ముఖ్యమంత్రివర్యులు, సహచర మంత్రివర్యులు గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారములు.

ప్రజల కడుపు నింపడానికి నిరంతరం కష్టపడుతున్న రైతులకు ఈ సభ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలతో నమస్కరిస్తున్నాను.

పాలకుడు ప్రజారంజకుడైతే ప్రకృతి హర్షిస్తుంది.. కరుణిస్తుంది....వర్షిస్తుంది... ఆంధ్రప్రదేశ్‌లో పాలన జగన్మోహనమైంది. అందుకే రైతన్న హర్షించేలా వర్షాలు కురిసాయి. పంటలు కళకళ లాడుతున్నాయి. రైతు బాగుండాలి, వ్యవసాయం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా నమ్మి పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి కలలు వాస్తవ రూపం దాల్చుతున్నాయి. ఆయన నాయకత్వంలో ఈ దేశంలోనే మన వ్యవసాయ రంగం ఎన్నో విజయగాథలను నమోదు చేస్తోంది. దేశంలోనే వ్యవసాయ రంగంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకొసారి ప్రకటించే గుడ్ గవర్నెన్స్ సూచీ 2021 ఈ విషయాన్ని వెల్లడించింది. ఇదికాకుండా తాజాగా వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందని స్కోచ్ గవర్నెన్స్ అవార్డ్ ఇచ్చింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

కోవిడ్ కష్ట కాలంలోనే కాదు, ఆరుగాలాల్లోనూ రైతు వెన్నంటి ఉండి సాయం అందించడం వల్లనే ఇది సాధ్యమైంది. విత్తనం నుంచి పంట విక్రయం వరకు అడుగడుగునా ప్రభుత్వం అండగా నిలవాలన్న గౌరవ ముఖ్యమంత్రి సంకల్పం సత్ఫలితాలిస్తోంది. **అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొక్కవోని దీక్షతో తప్ప మొక్కుబడిగా ఎప్పుడూ ఈ ప్రభుత్వం పని చేయలేదు.**

కరోనా వచ్చినా, ఎన్ని కష్టాలొచ్చినా రైతులకు చేస్తామన్న సాయాన్ని, అమలు చేస్తామన్న పథకాలను ఆపలేదు, ఆలస్యం చేయలేదు. రైతుకి సాయం చేసే విషయంలో రెండో ఆలోచనే లేదని,

"మాటల ముఖ్యమంత్రి కాదు చేతల ముఖ్యమంత్రి" అని నిరూపించుకున్న శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి రైతాంగం తరపున కృతజ్ఞతలు చెబుతున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

"రైతులు మన నుంచి కోరుకునేది గౌరవం, ఉత్తమ సేవలే గాని, జాలి కాదు" అని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు పదే పదే చెబుతారు. రైతు గౌరవాన్ని పెంచే విధంగా వివిధ పథకాలు, కార్యక్రమాలతో వెన్నుదన్నుగా ఉంటూ ముందుకు కదులుతున్నాం.

వ్యవసాయ రంగంలో జాతీయాభివృద్ధి రేటు కన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2020-21లో జాతీయ స్థాయిలో 7.5% నమోదు కాగా, రాష్ట్రం 10.39% వృద్ధి రేటు సాధించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా 2021-22లో జాతీయ స్థాయిలో 9.8% నమోదు కాగా, **రాష్ట్ర వృద్ధి రేటు 14.05%గా సాధించింది.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా !

మన ప్రభుత్వం వచ్చిన ఈ 33 నెలల కాలంలో రైతు పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు చిరునవ్వుతో వ్యవసాయ, ఇతర అనుబంధరంగాల కోసం సుమారు 1లక్షా 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన విషయాన్ని ప్రకటిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇందులో రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ కోసం రూ.20117.59 కోట్లు, సున్నావడ్డీ పంట ఋణాల కోసం రూ.1282.11 కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఉచిత పంటల బీమా కోసం రూ.3707.02 కోట్లు, పంట నష్టపరిహారంగా రూ.1612.62కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ధాన్యం కొనుగోలుకు రూ.39782 కోట్లు, ఇతర పంటల ఉత్పత్తుల కొనుగోళ్ల కోసం రూ.6465 కోట్లు, వై.ఎస్.ఆర్.మత్స్యకార భరోసా కింద రూ.309.33 కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

శనగ పంట క్యాష్ సబ్ వెన్షన్ కింద రూ.300 కోట్లు, వై.ఎస్.ఆర్.జలకళ కింద బోర్లు తవ్వేందుకు రూ.60కోట్లు ఖర్చు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వ బకాయిలైన వడ్డీ లేని పంట ఋణాలు, పావలావడ్డీ బకాయిలు రూ.784.71కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

విత్తన బకాయిలు రూ.384కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.960 కోట్లు,

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పంటల బీమా బకాయిలు రూ.716కోట్లు

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతులకు ఇవ్వలసిన ఎక్స్‌గ్రేషియా రూ.23కోట్లు

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మొత్తం కలిపి 2771 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం అంతే నిబద్ధతతో చెల్లించిందని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ సబ్సిడీలకు సంబంధించి గత ప్రభుత్వ బకాయిలు సుమారు రూ.8500కోట్లు చెల్లించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దీనితో కలిపి ఒక విద్యుత్తు కోసమే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.36,630కోట్లు ఇప్పటివరకు చెల్లించిందని ఈ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.15,279 కోట్ల ఋణ మాఫీ చేస్తే, ఒక్క వై.ఎస్.ఆర్.రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ కింద 33 నెలల కాలంలోనే రూ.20,117.59కోట్లు ఈ ప్రభుత్వం చెల్లించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దీన్నిబట్టి ఈ ప్రభుత్వం ఏ విధంగా రైతుల పక్షాన నిలబడి సాయం చేస్తోందో సులువుగా అర్థం చేసుకోవచ్చు.

నవరత్నాలు ప్రకటించి ఎంతటి నిబద్ధతతో అమలుచేస్తున్నామో, అంతకు మించి రైతాంగం కోసం ఎన్నికల ముందు చెప్పినవే కాదు, చెప్పనవి కూడా చేస్తున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టిన నాటి నుంచి వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించడమే కాదు, భవిష్యత్తు తరాలకు అవసరమైన శాశ్వత మౌలిక వసతులు, వనరులు, విధానాలు తీసుకొస్తున్నాం. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను నెలకొల్పుతున్నాం.

అధ్యక్షా....

మన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన "నవరత్నాల" కార్యక్రమాల్లో ఎక్కడా రాజీ పడకుండా అమలు చేయటంతో పాటు ఇంకా రైతుల ఆదాయాన్ని మరింత మెరుగుపరిచే దిశగా గ్రామ స్థాయిలోనే రైతులకు అన్ని సేవలు నిరంతరం అందించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నాం.

వ్యవసాయం ఎలా పరిరక్షించుకోవాలో మర్చిపోవడం అంటే మనల్ని మనమే మర్చిపోవడడం అని మహాత్మాగాంధీ అన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకోవడం అంటే మానవ జాతి మనుగడను

కాపాడుకోవడమేనని గ్రామాలను పరిరక్షించుకోవడానికని నమ్మి ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది.

1.వ్యవసాయ శాఖ

రైతు భరోసా కేంద్రాలు: ఒక చిన్న ఆలోచన కోట్ల మెదళ్లను కదిలిస్తుందని అంటారు. ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచన దేశం మొత్తాన్ని ఆకర్షిస్తోంది. అవే వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు. ఇవి గ్రామాల్లో విప్లవాన్ని సృష్టిస్తున్నాయి. నిపుణులు, శాస్త్రజ్ఞులు, ఇతర రాష్ట్రాలు, నాబార్డు నుంచి నీతి ఆయోగ్ వరకు వీటి సేవల్ని ప్రశంసిస్తున్నాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇలాంటి వ్యవస్థలు దేశమంతా రైతుల కోసం ఉండాలని ఆంకాక్షిస్తున్నాయి.

రైతుకు సంబంధించి ఏ అవసరమైనా రైతు భరోసా కేంద్రాలు ఏకీకృత సేవా కేంద్రాలుగా సేవలందిస్తున్నాయి. కల్తీలేని, నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, పశుదాణా సహా అన్నింటినీ సమకూర్చే కేంద్రాలుగా ఇవి పని చేస్తున్నాయి. మరొక అడుగు ముందుకేసి ఆర్.బి.కేలు కొనుగోలు కేంద్రాలుగా సేవలందిస్తున్నాయి.

ఈ-క్రాప్ నమోదు మొదలుకొని పంటల బీమా, పంట నష్టపరిహారం అందించే వరకు, పశువైద్య సేవలు నుంచి ఆక్వా రంగ సేవల వరకు, రైతు శిక్షణ విస్తరణ నుంచి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల వరకు అన్ని సేవలు ఇక్కడ లభ్యమౌతున్నాయి.

తాజాగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆర్.బి.కేలను బ్యాంకింగ్ సేవా కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇందుకోసం 9277 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్లు సేవలందిస్తున్నారు. ఇక్కడ నుంచే రైతులు బ్యాంకింగ్ సేవలు పొందే విధానం తీసుకొచ్చాం. ఆర్.బి.కేల్లో ఏ.టి.ఎమ్.లు కూడా దశల వారీగా ఏర్పాటు చేయబోతున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి సహకార సేవలను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేయబోతున్నాం. ఇదేకాకుండా రైతు ఋణ మంజూరుకు ఆర్.బి.కేలు కీలక పాత్ర పోషించబోతున్నాయి.

రైతు ప్రతి అవసరం 48 గంటల్లోగా తీర్చేందుకు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ముఖ్యమంత్రివర్యుల ఆకాంక్షలకు అనుగుణంగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో సేవలందిస్తున్నాయి. ఏ పని చేసినా నాణ్యతకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నది ఆయన నిర్దేశం. ఇందుకు నిదర్శనంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 13 రైతు భరోసా కేంద్రాలు ఐ.ఎస్.ఓ.గుర్తింపు పొందాయని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మిగిలిన కేంద్రాలు కూడా ఆ బాటలో నడుస్తున్నాయి. ఇదంతా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి దార్శనికత వల్లనే సాధ్యమైంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతు భరోసా, సున్నావడ్డీ పంట ఋణాలు, పెట్టుబడి రాయితీ, ఉచిత పంటల బీమా పథకాల సామాజిక తనిఖీ ఈ రైతు భరోసా కేంద్రాల వద్దనే జరుగుతోంది. మా ప్రభుత్వం ఈ రైతు భరోసా కేంద్రాలను పంటలు కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించి రైతు ముంగిటే తమ పంటలు కొనుగోలు చేపట్టాలనే బృహత్తర కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా నిర్వహిస్తోంది. ప్రస్తుతం గ్రామీణ స్థాయిలో నెలకొల్పిన 10544 రైతు భరోసా కేంద్రాలకు తోడుగా కొత్తగా 234 అర్బన్ కేంద్రాలు కలిపి మొత్తం 10778 రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి తెచ్చాం. ఈ రైతు భరోసా కేంద్రాలకు వివిధ ఉత్పాదకాలు నిల్వ చేసి అందించటానికి 65 హబ్‌ల సంఖ్యను 154కు పెంచి మరింత త్వరితగతిన రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చాం.

రైతులకు ఇన్ని సేవలందిస్తున్న ఈ రైతు భరోసా కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలనే సంకల్పంతో ఒక్కొక్క భవనానికి రూ.21.80 లక్షల వ్యయంతో మొత్తం 10,408 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 1,513 భవనాలను ప్రారంభించాం. మిగిలిన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. రైతు భరోసా కేంద్రాల పరిధిలోని విజ్ఞాన కేంద్రాల ద్వారా డా ||వై.ఎస్.ఆర్.పొలంబడులు నిర్వహిస్తున్నాం. అంతేకాకుండా నిరంతరం రైతులకు ఈ కేంద్రాల ద్వారా వివిధ పంటల్లో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులతో రైతు భరోసా కేంద్రాల్లో అమర్చిన స్మైనేజి టి.వి.ల ద్వారా చర్చాగోష్టి కార్యక్రమాలతో పాటుగా జిల్లా వనరుల కేంద్రాల ద్వారా క్షేత్ర పరిశీలనా సందర్శనలు నిర్వహించి రైతులు పండించే పంటల్లోని సమస్యలకు పరిష్కారం తెలియజేస్తున్నాం. ఇటువంటి రైతు సేవా కేంద్రాలను రైతుల పాలిట

దేవాలయాలని చెప్పటంలో అతిశయోక్తి కాదు. వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటరును ఏర్పాటు చేశాం. రైతులు నేరుగా తమ సమస్యలు, సందేహాలను టోల్ ఫ్రీ నెం.155251కు ఫోన్ చేసి పరిష్కారం తెలుసుకోవచ్చు. ఇప్పటివరకు 4,31,875 కాల్స్ ద్వారా వచ్చిన సందేహాలను నివృత్తి చేయగలిగామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ క్రమంలోనే ఇవి రైతుల ఆదరాభిమానాలతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రశంసలు, సంస్థల కితాబులు అందుకున్నాయి.

ఆర్.బి.కేలకు ప్రశంసలు, పురస్కారాలుః

- రైతు భరోసా కేంద్రాల్లో విత్తనం నుంచి అమ్మకం వరకు రైతులకు అందుతున్న సేవలను జర్మనీ ప్రతినిధుల బృందం అభినందించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, రైతుల ముంగిటకే అందిస్తున్నందుకు నీతి ఆయోగ్ సి.ఇ.ఓ ప్రశంసించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- గ్రామ స్థాయిలో సేవలు అందిస్తున్న రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఎఫ్.ఎ.ఓ కంట్రి డైరెక్టర్ అభినందించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సాంకేతికత, సేంద్రియ పంటల ధ్రువీకరణకు కావలసిన సాయం అందించేందుకు ప్రభుత్వంతో వారు భాగస్వామ్యం అయ్యారు. ఆర్.బి.కేలతో అనుసంధానమయ్యేందుకు ఒప్పందం చేసుకున్నారు.

- దేశం మొత్తానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతు సంక్షేమంలో గొప్ప ముందడుగు అని, ఇవి దిక్సూచి వంటివని కేంద్ర ఎరువుల విభాగం వ్యవసాయ శాఖ డైరెక్టర్ కొనియాడారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- రైతు భరోసా కేంద్రాల్లో కియోస్కుల ద్వారా రైతు కోరిన ఉత్పాదకాలు పంపిణీ, రైతుకు గిట్టుబాటు ధర, పంట ఉత్పత్తుల కొనుగోలు వంటివి అద్భుతమైన సేవలు అని కేరళ వ్యవసాయ శాఖ మంత్రి ప్రశంసించారు. ఇక్కడికి వచ్చి పరిశీలించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- గ్రామ స్థాయిలో ఒకేచోట రైతులకు ఇన్ని రకాల సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఇక్కడికి వచ్చి పరిశీలించి పొగిడారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి దార్శనికతకు ఈ రైతు భరోసా కేంద్రాలు నిదర్శనం అని గుజరాత్ వ్యవసాయ అధికారుల బృందం ప్రశంసించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- రైతు సంక్షేమంలో ఆంధ్ర అద్భుతం, ఆర్.బి.కేలతో రైతుల చేరువలో సేవలున్నాయని-రామన్ మెగసెసే అవార్డు గ్రహీత పి.సాయినాథ్ అభినందించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అవార్డులు:-

- 2021వ సంవత్సరానికి గోల్డెన్‌స్కోచ్ అవార్డు రైతు భరోసా కేంద్రాలు గెలుచుకున్నాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

- అనతికాలంలోనే 1 లక్ష మంది రైతులు సభ్యత్వం పొందినందుకుగాను ఆర్.బి.కే ఛానల్‌కు యూట్యూబ్ నుండి సిల్వర్ బటన్ అవార్డు వరించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ రైతు భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేయటానికి 2022-23 బడ్జెట్‌లో కేవలం నిర్వహణ కోసం రూ.18కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వ్యవసాయానికి యాంత్రీకరణ చాలా అవసరం. కూలీల లభ్యత తగ్గడం, వ్యయం పెరగడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం మొదటి నుంచి యాంత్రీకరణకు ప్రాధాన్యత

ఇస్తోంది. ఇప్పటికే కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాలు ఆర్.బి.కేలకు అనుసంధానం చేయగా **ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాలు రాయితీపై అందించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారు.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల దృష్ట్యా ఈ పథకాన్ని ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

స్ప్రేయర్లు, టార్పాలిన్లు మొదలుకొని ఏఏ పనిముట్లు కావాలో ప్రణాళిక చేస్తున్నాం.

సకాలంలో సాయం అందకపోతే పెద్ద ప్రయోజనం ఉండదు.

ఏ సాయమైనా సకాలంలో అందించాలన్నది ముఖ్యమంత్రి గారి నిర్ణయం. ఇన్‌పుట్ సబ్సిడీ ఏ సీజన్‌లో పంట నష్టపోతే ఆ సీజన్‌లో ఇవ్వడం గొప్ప విషయం. రైతులే ఆశ్చర్యపోతున్న రీతిలో సీజన్ ముగియక ముందే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం మనదే.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దేశంలో ఎక్కడా ఈ విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్న పరిస్థితి లేదు.

అధిక స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి:

మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2020-21 సం||లో ప్రకృతి సహకరించకున్నా గత ప్రభుత్వ హయాంలో కన్నా అధికంగా 165 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి సాధించాం. ఈ దిగుబడి 2014-18 మధ్యకాలం కన్నా అధికమని తెలియజేస్తున్నాను. ఇక 2021-22 సం||నికి ఈ దిగుబడులు మరింత మిన్నగా 179 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల దిగుబడులు వస్తాయని అంచనాలు తెలియజేస్తున్నాయి.

ధాన్యం కొనుగోలుకి నూతన విధానంః ధాన్యం కొనుగోళ్లలో మధ్యవర్తులు, దళారుల మిల్లర్ల పాత్ర తగ్గించాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి నిర్ణయం మేరకు ధాన్యం సేకరణకు నూతన విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నాం. రైతు తన పంట చేతికొచ్చిన వెంటనే రైతు భరోసా కేంద్రానికి వెళ్లి నమోదు చేయించుకుంటే వారి పొలాల్లోనే పంటను కొనుగోలు చేసే విధానాన్ని తీసుకొచ్చాం. కనీస మద్దతు ధర తప్పకుండా లభించే విధంగా ఈ కొత్త ఈ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నాం. రైతు ఆదాయాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. పెట్టుబడి వ్యయం తగ్గించడం మొదలుకొని ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు చేయూతనిచ్చి ఆదుకుంటున్నాం. **గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ధాన్యం సేకరణకు సుమారు రూ.43వేల కోట్లు ఖర్చు చేస్తే 33 నెలల పాలనలోనే ఈ ప్రభుత్వం దాదాపు రూ.40 వేల కోట్లతో ధాన్యాన్ని కొనుగోలు చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాను.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్.రైతు భరోసా–పి.ఎమ్.కిసాన్ః

అధ్యక్షా....

ఏ నాయకుడికైనా ప్రజల్లో విశ్వసనీయత ముఖ్యం. ఒకసారి హామీ ఇచ్చిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోను నెరవేర్చాలని దివంగత ముఖ్యమంత్రి శ్రీ డా|| వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు అనేవారు. అదేబాటలో మన జగనన్న గారి ప్రభుత్వం చెప్పిన దానికన్నా ముందుగా, మాటిచ్చిన దానికన్నా మిన్నగా రైతులకు సాయం అందిస్తోంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతు పంటసాగు పెట్టుబడికి వెదుకులాడకూడదు. బ్యాంకుల చుట్టూ తిరగకూడదు.. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకూడదు. ఇది ముఖ్యమంత్రివర్యుల ఆశయం.. ఈ ఆశయ సాధనకు ప్రవేశపెట్టిందే డా.వై.ఎస్.ఆర్.రైతు భరోసా–పి.ఎమ్.కిసాన్ పెట్టుబడి సాయం పథకం. ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతల్లో నేరుగా జమ చేస్తున్న ప్రభుత్వం మాదేనని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం ద్వారా 2021-22 సం||లో ఒక్కొక్క రైతు కుటుంబానికి రూ.13500/- చొప్పున 52.38 లక్షల రైతు కుటుంబాలకు రూ.7016.59 కోట్లు జమ చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దేశంలో ఎక్కడాలేని విధంగా కౌలు రైతులు, అటవీ భూముల సాగు దారులకు (ROFR) కూడా ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తంగా రూ.20,117.59 కోట్లు జమ చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతులకు నేరుగా ముఖ్యమంత్రి గారు బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు. ఇది ఒక చరిత్ర.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా వై.ఎస్.ఆర్. రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ పథకం వల్ల మరింత ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరేలా 2022-23 బడ్జెట్‌లో రూ.7020 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

డా|| వై.ఎస్.ఆర్.ఉచిత పంటల బీమాః

పంటల బీమా అనగానే అత్యంత సంక్లిష్ట ప్రక్రియ అని భయపడే రోజులు పోయి, ఒక్క రూపాయి ప్రీమియం కూడా రైతులు చెల్లించకుండా బీమా పరిహారం వర్తింపజేసే రోజులొచ్చాయి. ఇలాంటి బృహత్తర పథకం తెచ్చిన తొలి రాష్ట్రం మనదే కావడం మనకు గర్వకారణం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పంట కాలం పూర్తయిన వెంటనే దిగుబడుల మదింపు పూర్తి చేసి బీమా క్లెయిముల పరిష్కారం చేయాలన్నది ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి నిర్దేశం. ఆ విధంగానే గత రెండు పంట కాలాల్లోనూ రైతులకు పంటల బీమా పరిహారం చెల్లించామని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

ఆ దిశగానే 2019 ఖరీఫ్ పంటల బీమా పరిహారం రూ.1252 కోట్లు, 2020 ఖరీఫ్ పంటల బీమా పరిహారం రూ.1739 కోట్లు రికార్డు స్థాయిలో రైతుల ఖాతాల్లోకి జమ చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గతంలో కడప జిల్లాలో గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.119.44 కోట్ల బీమా మొత్తాన్ని కూడా ఈ ప్రభుత్వం చెల్లించిన విషయానిన మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా 2021-22 సంవత్సరానికి కూడా ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా నమోదైన అన్ని నోటిఫై చేసిన పంటలకు చెందిన క్లెయిములు త్వరలోనే చెల్లిస్తామని తెలియజేస్తున్నాను. **మన రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పంటల బీమా పథకం ఇతర రాష్ట్రాలకు ఒక నమూనాగా ఉంటుందని నీతి ఆయోగ్ ప్రశంసించింది. మన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పాత బకాయిల చెల్లింపులతో కలుపుకొని రూ.3707కోట్లు చెల్లించాం.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2022-23 సంవత్సరానికి గాను వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా అమలు కోసం బడ్జెట్‌లో రూ.1802.04 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

డా|| వై.ఎస్.ఆర్.సున్నావడ్డీ పంట ఋణాలుః

జీవితంలో పైకెదగాలంటే ఆర్థిక క్రమశిక్షణ ఎంతో అవసరం. బ్యాంకులు పంట ఋణాలు మంజూరు సులభతరం చేయాలన్న ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రివర్యులు డా.వై.ఎస్.ఆర్.సున్నావడ్డీ పంట ఋణాల పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద రూ.లక్షలోపు పంట ఋణం తీసుకున్న ప్రతీ రైతుకు వడ్డీ రాయితీ వర్తిస్తుంది. ఆ వడ్డీని ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తుంది. ఆ విధంగా రబీ 2019-20, ఖరీఫ్ 2020 పంటకాలానికి తీసుకున్న పంట ఋణాలకు సంబంధించిన రూ.207.72 కోట్లు సున్నావడ్డీ రాయితీని 12.71 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశాం. ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నేటి వరకు రూ.1282.11కోట్లు ఈ పథకం కింద చెల్లించాం.

ఈ పథకం అమలుకు 2022-23 సం|| బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆర్.బి.కె స్థాయిలో విత్తన పంపిణీ: గ్రామాల్లో రైతు చెంతకే విత్తనం అందించాలనేది మన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి కోరిక. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్దనే విత్తన పంపిణీ విజయవంతంగా చేపట్టాం. విత్తనం కోసం రైతు వ్యయ ప్రయాసల భారాన్ని తప్పించాం. రాయితీ విత్తనమైనా మరే విత్తనమైనా రైతు ముంగిటకే తీసుకొచ్చి ఇస్తున్నాం. ఏ.పి.సీడ్స్ సంస్థ ద్వారా పంపిణీ చేస్తున్న విత్తనాల నాణ్యత విషయంలో రాజీలేదు. రైతుకు సంతృప్తి కలగపోతే వాటిని వెనక్కి తీసుకొని మరో విత్తనం అందించే స్థాయికి ఈ సంస్థను తీర్చిదిద్దాం.

ఇంత పెద్ద ఎత్తున విత్తనాలను రైతులకు అందించడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న 33 విత్తన శుద్ధి కర్మాగారాలు ఈ ఏడాది అందుబాటులోకి వస్తాయి. రైతులు వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా తమకు కావలసిన విత్తనం కోసం సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకుంటే చాలు, వారికి రాయితీ విత్తనం కాని మరే ఇతర విత్తనాలు గాని వారి గ్రామంలోనే పొందవచ్చు. ఇది వ్యవసాయ రంగ చరిత్రలో రైతు మేలు కోసం ఈ ప్రభుత్వం తీసుకొన్న మరో గొప్ప నిర్ణయంగా ఈ సభకు తెలియజేస్తున్నాను.

2021-22 సం||లో 15.11 లక్షల మంది రైతులకు 8.95 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను దిగ్విజయంగా పంపిణీ చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

విత్తనాల పంపిణీ కోసం టెండర్ల ప్రక్రియ లేకుండా రైతుల నుంచే నేరుగా విత్తనాలు సేకరించి, శుద్ధి చేసి మరింత నాణ్యమైన విత్తనాలుగా మార్చి తిరిగి రైతులకు అందజేశాం. నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి దార్శనికత ఇతర రాష్ట్రాలు, కేంద్రం గుర్తించాయి. దీంతో **జాతీయ స్థాయిలో** ఏ.పి. **స్టేట్ సీడ్స్ కార్పొరేషన్‌కు గవర్నెన్స్‌నౌ అవార్డు, స్కోచ్ అవార్డులు దక్కాయని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2022–23 సంవత్సరానికి రాయితీ విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆర్.బి.కేల ద్వారా ఎరువులు: రైతుకు కావలసిన ఎరువులు కోసం వెదుకులాట గూడదని వారికి కావలసిన నాణ్యమైన ఎరువులు వారి గ్రామాల్లోనే అందుబాటులో ఉంచాలనేది మన గౌరవ ముఖ్యమంత్రి గారి స్పష్టమైన ఆదేశాలు. ఈ మేరకు ఆర్.బి.కేల ద్వారా రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులోకి తెచ్చి వారి గ్రామాల్లోనే అందజేశాం. 2021–22 సం||లో సుమారు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, డి.ఎ.పి వంటి ఎరువులు దిగ్విజయంగా సరఫరా చేశామని ఈ సందర్భంగా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం వల్ల రైతులకు వారి విలువైన సమయంతో పాటు ఒక బస్తాకు రూ.20 నుంచి రూ.25 వరకు రవాణా ఖర్చులు ఆదా చేసుకోగలిగారు. ఇంత సూక్ష్మ స్థాయిలో రైతుల కోసం ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్.రైతు భవన్: ఇప్పుడున్న జిల్లాలతోపాటు కొత్తగా ఏర్పాటయ్యే జిల్లాలతో సహా 26 చోట్ల రైతుల కోసం **డా|| వై.ఎస్.ఆర్.రైతు భవన్** పేరిట భవనాల నిర్మాణాన్ని చేపట్టడానికి నిర్ణయించాం. గ్రామం నుంచి రైతులు మార్కెట్ యార్డ్‌కి, ఇతర పనులపై వచ్చినప్పుడు వారు విశ్రాంతి తీసుకోవడానికి డార్మిటరీ తదితర సదుపాయాలతో ఒక భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ఆదేశించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, బస్తాల మీద పడుకున్న రైతులు, మార్కెట్‌యార్డ్ బయట పడుకున్న రైతుల ఫొటోలు పేపర్లో చూస్తుంటాం. ఆ పరిస్థితి భవిష్యత్తులో ఉండకూడదనేది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మాకు ఇచ్చిన ఆదేశం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రూ.52కోట్ల వ్యయంతో ఈ భవనాల నిర్మాణాన్ని ఈ ఏడాది చేపడుతున్నాం. రైతుకు అవసరమైన మౌలిక వసతులు, శాశ్వత వనరులు సమకూర్చడం ప్రభుత్వ విధి. ఆ బాధ్యతను నిర్వహిస్తూ రైతుల యొక్క ప్రతి అవసరాన్ని తీర్చే దిశగా ఈ ప్రభుత్వం పనిచేయాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ ప్రకారం మార్కెటింగ్ శాఖ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వ్యవసాయ సలహా మండళ్లు:

దేశంలో ఎవరూ చేయని వినూత్న ఆలోచన. వ్యవసాయంలో సమస్యలు, పంటల ప్రణాళికలకు సూచనల నుంచి ప్రతీ అంశములో రైతు భాగస్వామ్యం ఉండాలన్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి సంకల్పానికి రూపం ఈ వ్యవసాయ సలహా మండళ్లు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతు సభ్యులతో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులు కూడా వీటిలో భాగస్వామ్యులుగా ఉంటారు. రైతు ఏ కాలంలో ఏ పంట వేసుకుంటే బాగుంటుందో.... ఏది మార్కెట్ అవసరాలు తీర్చగలదో.. తెలియ చెప్పేందుకు.. ముఖ్యమంత్రి దూరదృష్టితో సుమారు లక్ష మంది అభ్యుదయ రైతులతో ఏర్పాటు చేసిన నాలుగు స్థాయిల వ్యవసాయ సలహా మండళ్లు వ్యవసాయభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ప్రకృతి విపత్తుల సహాయ నిధి:

"దేనిపైన అయినా నిర్ణయాన్ని వాయిదా వేయొచ్చు కానీ వ్యవసాయంపై కాదు" అని జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. సరిగ్గా ఇలాంటి స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తోంది.

ప్రకృతిని మనం నియంత్రించలేం. కాని అది చేసే నష్టాన్ని కొంతవరకు తగ్గించగలం.. లేదా కొంతైనా పూడ్చగలం..రైతు సంక్షేమంలో మానవీయ కోణం ఉండాలన్నదే మా ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆలోచన.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ ఉద్దేశంతోనే ఏర్పాటు చేసినదే ప్రకృతి విపత్తుల సహాయ నిధి. **రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ఆ పంట సీజన్ ముగిసేలోగానే పెట్టుబడి రాయితీ అందజేసే సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ఘనత మా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారిది.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పంట నష్టానికి పరిహారం ఇచ్చే విషయంలో దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా రైతులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులని సకాలంలో ఆదుకుని పంట నష్టపరిహారం వారి బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం. గతంలో పంట నష్టం జరిగినప్పుడు పరిహారం ఇవ్వడానికి 2 లేదా 3 ఏళ్లు కూడా పట్టేది. కొన్ని సందర్భాల్లో అసలు చెల్లింపులే చేయలేదు.

(షేమ్, షేమ్ అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2019-20 సం||లో వివిధ ప్రకృతి విపత్తుల వల్ల 0.77 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోగా 1.56 లక్షల మందికి రూ.123.70కోట్లు చెల్లించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2020 ఖరీఫ్ పంటకాలం ప్రారంభం నుంచి పలు దఫాలుగా అధిక వర్షాలు, వరదలు, నివర్ తుఫాను కారణంగా 16.87 లక్షల ఎకరాల్లో వ్యవసాయ ఉద్యాన పంటలు నష్టపోయిన 12.05 లక్షల రైతులకు రూ.924.86 కోట్లు నేరుగా వారి ఖాతాల్లోకి ఆ సీజన్ ముగిసేలోగా జమ చేశాం. 2021 సెప్టెంబరులో సంభవించిన గులాబ్ తుఫాన్ కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు 0.35 లక్షల ఎకరాల్లో నష్టపోగా వారికి రూ.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని 45 రోజుల వ్యవధిలో చెల్లించాం.

2021 నవంబర్‌లో అధిక వర్షాలు, వరదలు కారణంగా 10.10 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన, పట్టుసాగు పంటలు నష్టపోయిన 5.97 లక్షల మందికి రూ.542.06కోట్లు 2022 ఫిబ్రవరి 15న రైతుల ఖాతాల్లోకి ముఖ్యమంత్రివర్యులు నేరుగా జమ చేశారు.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులందరికీ రూ.1612.62కోట్లు పెట్టుబడి రాయితీ నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకున్నాం.

ప్రకృతి విపత్తుల సహాయ నిధి క్రింద 2022-23 బడ్జెట్‌లో రూ.2000కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వ్యవసాయ ఋణాలుః

మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా 2019 నుంచి ఇప్పటివరకు రూ 3.65 లక్షల కోట్లు వ్యవసాయ ఋణాలు మంజూరు చేశాం. అంతేకాకుండా మన ప్రభుత్వం కౌలు సాగుదారులకు ప్రాధాన్యతనిచ్చి ఏ.పి.క్రాప్ కల్టివేటర్స్ రైట్స్ యాక్ట్ 2019 చట్టాన్ని అమలు చేస్తూ 7.66 లక్షల మందికి రూ.4535.68 కోట్ల పంట ఋణాలు మంజూరు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

డా|| వై.ఎస్.ఆర్.పొలంబడిః

కాలం మారుతోంది . మన అవసరాలు మారుతున్నాయి. అందుకు తగ్గట్టుగా రైతూ మారాలి. అప్పుడే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందగలుగుతాడు. అందుకు ఉత్తమ మార్గం డా.వై.ఎస్.ఆర్.పొలంబడులు.. రైతుకు తన పొలంలోనే పాఠాలు నేర్పాలి. తెగుళ్ల నివారణకు సూచనలివ్వాలి. పంట మార్పిడి ఆవశ్యకత చెప్పాలి. పర్యావరణాన్ని పరిరక్షించాలి. ఈ లక్ష్యాలతో నిర్వహిస్తున్నదే పొలంబడి శిక్షణా కార్యక్రమం. ఇవి రైతుల్లో వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నాయి. రైతులు తమ పంట పరిస్థితులను పరిశీలించుకుంటూ, వాతావరణ స్థితిగతులకు లోబడి ఏ వి, దంగా ఏయే సాగు విధానాలను అవలంబించాలనే శిక్షణను తీసుకునే విధంగా వై.ఎస్.ఆర్.పొలంబడులను నిర్వహిస్తున్నాం.

2021-22 సం || లో 16,067 పొలంబడులను ఆర్.బి.కెల స్థాయిలో నిర్వహించగా దాదాపు 4 లక్షల 82 వేల మంది రైతులు వీటిలో పాల్గొన్నారు. 2022-23 సం || లో17000 పొలంబడి కార్యక్రమాల్ని 4.25 లక్షల ఎకరాల్లో 5.10 లక్షల మందితో నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. **2022-23లో ఈ పొలంబడుల నిర్వహణ కోసం రూ.30కోట్ల ప్రణాళిక చేశాం.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులుః ప్రజల ఆరోగ్య పరిరకక్షణ మొదలుకొని భూసార పరిరక్షణ వరకు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో ఆర్గానిక్/నేచురల్ ఫార్మింగ్ పాలసీని ఈ ఏడాది నుంచి అమలు చేస్తాం. రైతులకు మేలు చేసే లక్ష్యంతో దీన్ని రూపొందిస్తున్నాం. రాష్ట్రంలో

సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతిసిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థను ఏర్పాటు చేస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థకు అనుబంధంగా ఇది ఏర్పాటవుతుంది. రాష్ట్రంలో ఆర్గానిక్ అగ్రి పాలసీని ముందుకు తీసుకెళ్లడానికి ఇది తోడ్పాటునిస్తుంది. గత ప్రభుత్వం సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయాన్ని గుర్తించి మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

తిరుమల శ్రీవారి నైవేద్యానికి వ్యవసాయ ఉత్పత్తుల సరఫరాకు రైతు సాధికార సంస్థ టి.టి.డితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టి.టి.డితో కలసి గోఆధారిత వ్యవసాయం ప్రాచుర్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్(ఎన్.ఆర్.ఎల్.ఎమ్) ద్వారా రైతు సాధికార సంస్థకు జాతీయ సహాయ సంస్థగా గుర్తింపునిచ్చాయి. ఇందుకోసం రైతు సాధికార సంస్థ నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తోంది.

'ప్రకృతి' ప్రత్యేక కమ్యూనిటీ సెంటర్లు: అన్ని రైతు భరోసా కేంద్రాల్లోను ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన శిక్షణ, సహాయం, అందించే ప్రత్యేక సి.హెచ్.సిలను దశల వారీగా అన్ని ఆర్.బి.కేల్లో ఏర్పాటవుతాయి. రాష్ట్రంలో ఆర్గానిక్/నేచురల్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించడానికి రూ.200 కోట్లను వెచ్చించాలని ప్రణాళిక రూపొందించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

డా|| వై.ఎస్.ఆర్.సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాలు (ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్): రైతులకు అందించే ప్రతీ ఉత్పాదకం నాణ్యమైన, ధృవీకరించినదే ఉండాలన్నది ముఖ్యమంత్రివర్యుల ఆదేశం. రైతులు వినియోగించే ఉత్పాదకాల నాణ్యతా ప్రమాణాలు ధృవీకరించి, వారికి అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ఏర్పడినవే డా||వై.ఎస్.ఆర్.ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్స్, నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో మరో 10 ల్యాబులు, 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణం కూడా చురుగ్గా జరుగుతోంది. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో 70 ప్రయోగశాలలు రైతులకు సేవలు అందిస్తుండగా మిగిలినవి వచ్చే ఖరీఫ్ పంటకాలానికి అందుబాటులోకి రానున్నాయి.

సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాల కోసం 2022-23 బడ్జెట్‌లో రూ.50కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతులకు ఎక్స్‌గ్రేషియాః

అందరికి అన్నం పెట్టే రైతు ఎట్టి పరిస్థితుల్లోనూ బలవన్మరణానికి పాల్పడకూడదు. దురదృష్టవశాత్తు అలా ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే అలాంటి కుటుంబానికి తక్షణం అండగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి గారి నిర్దేశం. అలాంటి బాధిత కుటుంబానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి 7 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రకటించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదన్నది మా ప్రభుత్వ బలమైన ఆకాంక్ష.

రైతుల ఎక్స్‌గ్రేషియా కోసం 2022-23 బడ్జెట్‌లో రూ.20 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాయితీపై వ్యక్తిగతంగా వ్యవసాయ యంత్ర పరికరాలుః

వ్యవసాయంలో కూలీల కొరత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చు వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్షణంగా చేపట్టవలసిన ముమ్మర వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో 2021-33 సం||లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతాంగానికి వ్యవసాయ పరికరాలను అద్దెపై అందించేందుకు 10750 గ్రామ స్థాయి వై.ఎస్.ఆర్.యంత్ర సేవా కేంద్రాలను, 1615 కోత యంత్రాలతో కూడిన క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నాం. ఇప్పటికే 3672 గ్రామ స్థాయి కేంద్రాలు, 85 క్లస్టర్ స్థాయి కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ఏర్పాటుకై రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కొరకు రూ.853.50 కోట్ల నిధులను కేటాయించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 2022-23 సం||లో రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలు రాయితీపై సరఫరా చేయడానికి నిర్ణయించాం. రైతాంగానికి అదనపు ఆదాయం సమకూర్చేందుకు ఎఫ్.పి.ఓ.ల ద్వారా ప్రైమరీ, సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కోసం ప్రణాళిక సిద్ధం చేశాం.

వ్యవసాయంలో డ్రోన్‌ల ప్రవేశం:

వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞాన వినియోగం చాలా కీలకంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు రైతులకు చేరువ చేయాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సూచించారు. అందుకు అనుగుణంగా ఈ ఏడాది వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ప్రవేశపెడుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పురుగుమందులు, ఎరువుల పిచికారీ నుంచి విత్తనాలు వెదజల్లే వరకు డ్రోన్లతో చేస్తే వాటి వినియోగ పరిమాణం తగ్గుతుంది. దీనివల్ల రైతులకు ఖర్చు తగ్గి అధిక నికరాదాయం పెరుగుతుంది. అందుకే రాష్ట్రంలోని అన్ని ఆర్.బి.కేల్లో 10 వేల డ్రోన్‌లను దశల వారీగా రాయితీపై సరఫరా చేసి వీటి నిర్వహణ కోసం గ్రామీణ యువతకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇస్తాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దీనితో గ్రామాల్లోని దాదాపు 20 వేల మంది యువతకు ఉపాధి లభిస్తుంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గత మూడేళ్లుగా 'అప్సర' ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనేక పరిశోధనలు దీనికి సంబంధించి చేసింది. ఈ ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో విస్తృత పరచటానికి 2022-23 సం||లో రూ.200 కోట్లు ఖర్చు చేయడానికి ప్రణాళిక చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆంధ్రప్రదేశ్ సిరి(చిరు) ధాన్యాల విధానం:

మారుతున్న ప్రజల జీవనశైలి, ఆరోగ్య అలవాట్లు, చిరుధాన్యాల అవసరాన్ని పెంచుతున్నాయి. మన రాష్ట్రం చిరుధాన్యాలకు అత్యంత అనుకూలమైనది. జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, సాములు, వరిగలు వంటివి ప్రధానంగా సాగవుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని రానున్న ఐదేళ్లలో 5 లక్షల ఎకరాలలో సాగును ప్రోత్సహించాలని నిర్ణయించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇందుకోసం **'చిరుధాన్యాల సమగ్ర సాగు విధానాన్ని'** తీసుకొస్తున్నాం.

రైతులకు గిట్టుబాటు ధరను ముందుగానే తెలియచేయాలనేది మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎమ్.ఎస్.పి. ప్రకటించిన పంటల జాబితాలో చిరుధాన్యాలకు ఎమ్.ఎస్.పి. లేకపోవటం గుర్తించి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకుని క్వింటాకు రూ.2500 చొప్పున కొర్ర తదితర చిరుధాన్యాలకు ఎమ్.ఎస్.పి ప్రకటించారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, చిరుధాన్యాలకు ఈ విధంగా ఎమ్.ఎస్.పి ప్రకటించడం ఇతర ఏ రాష్ట్రాలలో లేని విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అలాగే ప్రాథమిక, ద్వితీయ ప్రాసెసింగ్ యంత్ర సామాగ్రిని కూడా రాయితీపై రైతులకు అందజేస్తాం. స్ప్రింక్లర్ యూనిట్‌లు సబ్సిడీపై అందజేస్తాం. జి.ఎ.పి.సర్టిఫికేట్‌లను రైతులకు ఇచ్చి మంచి మద్దతు ధరకు రైతు అమ్ముకొనేలా తోడ్పాటు అందిస్తాం. సిరి ధాన్యాల వినియోగంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం. సేకరించిన ఈ చిరుధాన్యాలను ప్రాసెసింగ్ చేసి రాష్ట్రంలో అంగన్ వాడి కేంద్రాలకు, విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమ మెనూలో వీటిని చేర్చినట్లైతే పోషకాహార భద్రత కూడా సాధించవచ్చుననేది ఈ పాలసీ లక్ష్యంగా ఉందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2022-23 సంవత్సర బడ్జెట్‌లో మొత్తం వ్యవసాయ శాఖకు రూ.12,285.70కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2.మార్కెటింగ్ శాఖః

రైతు శ్రమకు గిట్టుబాటు ధర లభించినప్పుడే అతనికి ఫలితం దక్కేది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నదే మన ప్రభుత్వ ఆశయం. ఇందుకోసం రూపొందించిందే సి.ఎం.యాప్ (Continuous Monitoring of Agriculture Prices and Procurement). దీని ద్వారా రోజూ ప్రతి గ్రామం నుంచి వ్యవసాయ ధరలను నమోదు చేసే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇది వ్యవసాయ ధరలు, సేకరణపై నిరంతర పర్యవేక్షణకు ఉపయోగపడుతుంది. ఈ యాప్ ద్వారా ప్రతిరోజూ ధరలు సేకరిస్తారు, అవసరమైన చోట మార్కెట్ జోక్యం జరుగుతుంది. ఇందుకోసం ప్రతీ ఏటా మాదిరిగానే రూ.3000కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఈ ఏడాది కూడా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. పంట విక్రయ నష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ పద్దు కింద రూ.500కోట్లు 2022-23 బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధరలు మార్కెట్‌లో ఉన్నప్పుడు రైతులను ఆదుకునేందుకు ఈ నిధిని వినియోగిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

రాష్ట్రంలో ప్రధానంగా సాగు చేసే 6 పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మిరప క్వింటాకు రూ.7000, పసుపు క్వింటాకు రూ.6850, ఉల్లి క్వింటాకు రూ.770, చిరుధాన్యాలు క్వింటాకు రూ.2500, అరటి క్వింటాకు రూ.800, బత్తాయి(చీని) క్వింటాకు రూ.1400, వేరుశనగ గ్రేడ్-1 క్వింటాకు రూ.4500గా కనీస మద్దతు ధర ప్రకటించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, వరి ధాన్యం కాకుండా ధరల స్థిరీకరణ నిధి(పిఎస్ఎఫ్) ద్వారా రాష్ట్రంలో 2019–20 నుంచి ఇప్పటివరకు రూ.6,513 కోట్ల విలువైన 19.37 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ పంట ఉత్పత్తులను మద్దతు ధరతో సేకరించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతుల ఫలసాయాన్ని మార్కెటింగ్ చేయడంలో వ్యవసాయ మార్కెట్ యార్డులదే కీలక పాత్ర. ఈ–నామ్ ప్రారంభం రైతులకు లాభదాయకంగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు. వీటిని రైతులకు మరింత అందుబాటులో ఉంచేందుకు 2021–22లో రాష్ట్రంలో మరికొన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలను పెంచారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఎస్.సి., ఎస్.టి, బి.సి మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మార్కెట్ కమిటీలను వికేంద్రీకరించి మరింత సమన్వయంతో రైతులకు ప్రయోజనం కల్పించే ఉద్దేశంతో అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి ఆధారంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను పునర్వ్యవస్థీకరించాం. ఫలితంగా వ్యవసాయ మార్కెట్ కమిటీల సంఖ్య 191 నుంచి 218కి పెరిగింది. మార్కెట్ యార్డులను అనుసంధానం చేయడానికి గ్రామీణ రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన, నూతన మార్కెట్ యార్డుల ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నాం. దీనికోసం సుమారుగా రూ.1500కోట్ల వ్యయం కాగల ప్రణాళిక సిద్ధం చేశాం అని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

స్వయం సమృద్ధి దిశగా రైతు బజార్లు:

రైతులే నేరుగా కూరగాయలు విక్రయించడం వల్ల రైతుకు సుస్థిర ఆదాయం, వినియోగదారుడికి సరసమైన ధరలకు తాజా కూరగాయలు అందుతాయి. ఈ లక్ష్యంతో ఏర్పాటైనవే రైతు బజార్లు. 2021 జనవరి నాటికి రాష్ట్రంలో 104 రైతు బజార్లుండగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు జూలై 8 2021న 6 కొత్త రైతు బజార్లను ప్రారంభించారు. 2021లో రాష్ట్ర వ్యాప్తంగా 54 కొత్త రైతు బజార్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. ఇందులో ఒక్క ఏడాదిలో 54 స్థలాలు గుర్తించి, వాటిలో

39 రైతు బజార్ల నిర్మాణాలు టెండర్ల ప్రక్రియలో ఉన్నాయి. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 15 రైతు బజార్లు మార్చి 2022 నాటికి పూర్తవుతాయి.

స్వయం సమృద్ధిః మా ప్రభుత్వం తీసుకున్న సంస్కరణల వల్ల రైతు బజార్లు స్వయం సమృద్ధి సాధించాయి. 2020కి ముందు చాలా వరకు రైతు బజార్లు వేతనాలు, ఇతర ఖర్చుల కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీలపై ఆధారపడ్డాయి. నిధులు చాలక 3 నెలలకు పైగా వేతనాలు పెండింగ్‌లో ఉండేవి. ఈ ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణల వల్ల రైతు బజార్లు సొంత నిధులతో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్నాం. అంతేకాకుండా జనవరి 2021 నాటికి రైతు బజార్ల ఆదాయం సుమారు రూ.7.50కోట్లుండగా బినామీ రైతులను తొలగించడం వల్ల రైతు బజార్ల ఆదాయం సుమారు రూ.10.50కోట్ల వరకు పెరిగింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నాడు-నేడుః

వ్యవసాయ మార్కెటింగ్ యార్డుల్లో నాడు-నేడు కార్యక్రమం కింద తొలిదశలో రూ.212.31 కోట్ల వ్యయంతో 532 అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది.

అధ్యక్షా మరొక ముఖ్య విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

డా|| వై.ఎస్.ఆర్.వ్యవసాయ మౌలిక వసతుల మిషన్ (AIF) ః

రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో మౌలిక వసతుల కల్పన పెద్ద ఎత్తున చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను అనుసంధానం చేస్తూ ఒక ప్రాజెక్టును అమలు చేస్తున్నాం. "డా|| వై.ఎస్.ఆర్.వ్యవసాయ మౌలిక వసతుల మిషన్" పేరిట ఈ కార్యకలాపాలు చేపడుతున్నాం. సుమారు రూ.16 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు ప్రణాళిక అమలు ప్రారంభించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

బహుళ ప్రయోజన సదుపాయ కేంద్రం (MPFCs) ః వ్యవసాయ రంగ మౌలిక సదుపాయాల కల్పన కోసం రైతు భరోసా కేంద్రాల (ఆర్.బి.కె) స్థాయిలో బహుళ ప్రయోజన సదుపాయ కేంద్రాలు (MPFC) ఏర్పాటు చేస్తున్నాం. మొదటి దశలో రూ.736.03 కోట్ల వ్యయంతో 1255 గోదాములతో పాటు

డ్రైయింగ్ ప్లాట్‌ఫాం, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నాం. రెండోదశ రూ.920.15కోట్ల వ్యయంతో 1281 గోదాములతోపాటు డ్రైయింగ్ ప్లాట్‌ఫాం మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం. ఈ పథకం క్రింద గోదాములు, శీతల గిడ్డంగులు, పంట ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు, భూసార పరీక్షా యూనిట్లు, డ్రైయింగ్ యార్డులు ఏర్పాటు కానున్నాయి. రైతులకు సాంకేతిక అవసరాలను తీర్చడానికి సాంకేతిక పనిముట్లు "నూర్పిళ్లు, డ్రైయర్లు, బాయిలర్లు మరియు క్లీనర్లు" వంటి ప్రాసెసింగ్ పరికరాలు RBK స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటాయి. ఈ పథకం మొదటి (ఫేజ్-1)లో 1262 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, రెండవదశ (ఫేజ్-2)లో 1305 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల్లో అమలు చేయబోతున్నాం. దీని కోసం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ద్వారా ఋణం తీసుకొచ్చాం, నాబార్డ్ రీఫైనాన్స్ సౌకర్యం కల్పించి రూ.1661.16కోట్ల మొత్తం ఆర్థిక సహాయం అందిస్తుంది. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (NCDC), సమగ్ర సహకార అభివృద్ధి పథకాన్ని రూ.609.39 కోట్లతో అమలు చేస్తున్నాం. బహుళ ప్రయోజన సదుపాయ కేంద్రం చిత్తూరు, కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాల్లో పనులు ప్రారంభిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మొదటి సంవత్సరంలో 67 కొత్త గోదాముల నిర్మాణానికి, 44 పాత గోదాముల మరమ్మత్తులు, సహకార సంఘాల కార్యాలయ భవనాల నిర్మాణానికి ఇ-టెండర్ ప్రక్రియ ద్వారా రూ.14.23 కోట్లు ఖర్చు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం కింద రూ.25.78 కోట్ల షేర్ క్యాపిటల్/మార్జిన్ మనీ సహాయ కింద జిల్లా మహిళా సమాఖ్యల (ZMS) ద్వారా సహాయక బృందాలు/జాయింట్ లయబిలిటీ గ్రూపులు (JLG) లతో సహా 668 సహకార సంఘాలకు మంజూరు చేశాం. ఈ పథకాలను 3 జిల్లాల్లో 5 సంవత్సరాల కాలవ్యవధిలో అమలు చేయడం ద్వారా, 1761 ప్రాథమిక వ్యవసాయ సహకార, ఇతర రకాల సంఘాలకు మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుంది.

ఏ.పి.మార్క్‌ఫ్: (Markfed Undertaking for People) రైతుల పంట ఉత్పత్తులను కొనుగోలు చేసే మార్క్‌ఫెడ్‌ను నష్టాల నుంచి తప్పించేందుకు మరియు ఆయా ఉత్పత్తులను మరింత నాణ్యతతో సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు మార్క్‌ఫెడ్ సౌజన్యంతో ఏ.పి.మార్క్‌ఫ్ పేరిట మరో క్రొత్త వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ సంస్థ రైతులకు మార్కెట్ వ్యవస్థకు ఒక నిరంతర అనుసంధాన

వ్యవస్థగా ఉంటూ రైతుకు భవిష్యత్‌పై భరోసా కల్పిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. పప్పులు, బియ్యం, చింతపండు, మిరపకాయలు, కారం, పసుపు కొమ్ములు, పసుపు వంటి ఉత్పత్తులు మార్క్‌ఫెడ్ బ్రాండ్‌తో రిటైల్ రంగంలోకి తీసుకొచ్చాం.

ఈ-ఫామ్ మార్కెట్ ఆంధ్రప్రదేశ్ రైతులను దేశంలోని వ్యాపారులతో అనుసంధానించడానికి eFarmarket ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేశాం. దేశంలో ఈ మార్కెటింగ్ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని తెలియచేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ-ఫామ్ మార్కెట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల కొనుగోలుదారులు, అమ్మకందారుల వ్యాపార లావాదేవీలకు సంబంధించి అన్ని సమస్యలకు ఈ-ఫామ్ పరిష్కారం చూపుతోంది. అధ్యక్షా, ఈ-ఫామ్ గురించి ఒక విషయం క్షుణ్ణంగా తెలియచెయ్యాలి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఒకటే ఆదేశించారు. ఏ గ్రామంలో అయినా ఏ రైతు అయినా ఒక పంట పండించుకుంటే ఆ పంట తన ఉత్పత్తి గురించి ఆన్‌లైన్లో ఈ ప్లాట్‌ఫాం మీద పెట్టినట్లైతే జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలలో ఉన్న కొనుగోలుదార్లు వచ్చి ఆ పంటను కొనుగోలు చేసే విధానాన్ని తీసుకురావాలని ఆయన ఉద్దేశం. ఆ ఉద్దేశాన్ని ఈ-ఫామ్ మార్కెట్ ద్వారా అమలు చేస్తున్నాం. ఈ-ఫామ్ మార్కెట్ ద్వారా ఇప్పటివరకు రూ.403.06 లక్షలు విలువైన లావాదేవీలు జరిగాయి. వ్యాపారులు మరియు రైతులు ఎంతోమందికి లాభం చేకూరింది.

2022-23సంవత్సరానికి గాను మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి మొత్తం 614.23కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

3.సహకార వ్యవస్థః(సహకార శాఖ)

"సహకారం అనేది ధనికుల చేతిలోని కత్తి కాదు- ఇది పేదల పాలిటి కవచం"

-మహాత్మాగాంధీ

వ్యవసాయ, వాటి అనుబంధ రంగాల అభివృద్ధికి సహకారం రంగం కీలకపాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం సుమారు 66 లక్షల మంది సభ్యత్వంతో రాష్ట్రంలో 2051 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి

సంఘాలు (PACSs) రైతులకు సేవలు అందిస్తున్నాయి. రైతులు/సభ్యులకు అవసరమైన పంట రుణాన్ని, పరపతేతర సేవలను అందించడం, అంటే వ్యవసాయ ఉత్పాదకాల సరఫరా, పంటలను నిల్వ చేసే గిడ్డంగుల ఏర్పాటు, ధాన్యం, మొక్కజొన్న వంటి ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటం, పాల శీతలీకరణ కేంద్రాల ద్వారా పాలను సేకరించి వారికి మెరుగైన ధరను అందజేయటం వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో రైతులపై ఒత్తిడి లేని పరపతి విధానాన్ని అమలు చేస్తున్నాం. సహకార మరియు ఆప్కాబ్‌లలో మానవ వనరుల పాలసీని తీసుకొచ్చాం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల డి.సి.సి.బి.లు నష్టాల్లో ఉండేవి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు తరచు సమీక్షలు నిర్వహిస్తూ ఆయన ఆదేశాలతో చేపట్టిన చర్యల వల్ల నేడు రాష్ట్రంలోని 13 జిల్లాల డి.సి.సి.బి.లు లాభాల బాటలో నడుస్తున్నాయని ఈ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2021-22 సం||నికి ఆప్కాబ్ నిర్దేశించిన రూ.30 వేల కోట్ల టర్నోవర్ లక్ష్యాన్ని అతి త్వరలో చేరుకోనుందని ఈ సందర్భంగా గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే నాటికి ఆప్కాబ్ టర్నోవర్ రూ.21 వేల కోట్లు. ఈ 33 నెలల కాలంలోనే దాదాపుగా అది రూ.30 వేల కోట్ల టర్నోవర్ లక్ష్యాన్ని చేరుకుంటోందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అలాగే గత ప్రభుత్వ హయాంలో 7 శాతం ఉన్న ఎన్.పి.ఎలను 2 శాతానికి తీసుకొచ్చాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సహకార శాఖలోని ప్యాక్స్‌కు అదనపు ఆదాయాన్ని తెచ్చిపెట్టే మార్గాలను అన్వేషించాం. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆయిల్ సంస్థలు హెచ్.పి.సి.ఎల్ &ఐ.ఓ.సి.ఎల్ సౌజన్యంతో 103 పెట్రోల్ బంకులను ఈ ఏడాది ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆర్.బి.కేలకు సహకార బ్యాంకుల సేవలను అనుసంధానం చేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (APCOB) 2021-22 సం॥లో రైతులకు రూ.6397.82కోట్లను స్వల్పకాలిక ఋణాలు, రూ.2349.55 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ ఋణాలు అందించింది. జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా 22,484 మంది కౌలు రైతులకు రూ.159.03 కోట్ల స్వల్పకాలిక ఋణాలను మంజూరు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలో డెయిరీ సహకార సంస్థలకు నవజీవాలుః

రాష్ట్రంలో మహిళా సహకార డెయిరీలను ప్రోత్సహించి, సేకరించిన పాలను, మార్కెటింగ్ చేసి అత్యున్నతమైన పాల ధరను రైతులకు చెల్లించుటతోపాటు నాణ్యమైన పాలను వినియోగదారులకు అందించేందుకు వీలుగా ప్రభుత్వం "అమూల్" తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. డెయిరీ రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పాడి సమృద్ధిగా లభించే గ్రామాల్లో గుర్తించిన 9899 మహిళా డెయిరీ సహకార సంఘాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జనగ్ మోహన్ రెడ్డి గారు "జగనన్న పాల వెల్లువ" పథకాన్ని ప్రారంభించి అత్యధిక ప్రాధాన్యతతో అమలు చేస్తున్నారు. దిగ్గజ సహకార యూనియన్ అమూల్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం పాడి రైతులు పాల సహకార కేంద్రాలకు పోసిన పాలకు ప్రతీ 10 రోజులకోసారి ఆన్‌లైన్‌లో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చెల్లింపులు జమ అవుతున్నాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

జగనన్న పాల వెల్లువ ప్రారంభించిన నాటి నుంచి ఇంతవరకు సుమారు 2 లక్షల మంది మహిళా పాడి రైతులకు ఈ పథకాన్ని అందుబాటులోకి తేవడమైంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం డిసెంబరు 2020 నుంచి 28.02.2022 నాటికి 7 జిల్లాలకు (చిత్తూరు, కడప, అనంతపురం, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలు) విస్తరించింది. 1741 గ్రామాల్లో 39473 మంది మహిళా పాడి రైతుల నుంచి 229.64 లక్షల లీటర్ల పాల సేకరణ జరిగింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ సేకరించిన పాలకు రూ.97.73 కోట్ల మేరకు పాల బిల్లుల చెల్లింపులు జరిగాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయాన్ని చెప్పాలి. రాష్ట్రంలోని ప్రైవేటు డెయిరీలు చెల్లిస్తున్న పాల సేకరణ ధరను అమూల్ సంస్థ చెల్లించు ధరతో పోల్చి చూడగా, ప్రైవేటు డెయిరీలు చెల్లించిన ధర కంటే లీటరుకు రూ.5/- నుంచి రూ.20/- మేరకు అదనపు లబ్ధి ప్రస్తుతం పొందుతున్నారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అమూల్ రాకతో ప్రైవేట్ డెయిరీలు పాల సేకరణ రేట్లు అనివార్యంగా పెంచాయి. పాల సేకరణ, చెల్లింపు కార్యకలాపాల్లో పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేసి వారికి మేలు చేకూర్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. పాల నాణ్యతను పరీక్షించి, నాణ్యమైన పాలను మాత్రమే సేకరించు నిమిత్తం 11711 గ్రామాల్లో ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు (ఎ.ఎమ్.సి.యు) ఏర్పాటుకు, సేకరించిన పాలు చల్లబరచి నిల్వ సామర్థ్యం పెంచి తద్వారా మంచి ధరను పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 4796 బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించుటకు వీలుగా రూ.1361 కోట్లు సమకూర్చుకొనుటకు రాష్ట్రపాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్య లిమిటెడ్‌కు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

బి.ఎమ్.సి.యు భవన నిర్మాణానికి 5 సెంట్లు, ఎ.ఎమ్.సి.యు భవన నిర్మాణానికి 3.50 సెంట్ల ప్రభుత్వ భూమిని సహకార డెయిరీ సంఘాలకు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. బి.ఎమ్.సి.యు ఒక్కో భవనానికి రూ.20.42 లక్షలు, ఎమ్.సి.యు ఒక్కో భవనానికి రూ.12.81 లక్షలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించుటకు రూ.2623 కోట్ల మేరకు నిధులు మంజూరు చేయాలని నిర్ణయించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సహకార బ్యాంకులకు చేయూతః

ఇది ఒక గొప్ప ముందడుగు. క్యాపిటల్ టు రిస్క్ రేటెడ్ అసెట్స్‌రేషియోని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం వరుసగా APCOBకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్(DCCB) లకు రూ.100కోట్లు, రూ.195కోట్ల మొత్తానికి మూలధనాన్ని అందించాలని నిర్ణయించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దాని ద్వారా ఈ సంస్థలు NABARD నుంచి మరిన్ని ఋణాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తోంది.

"రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి గౌ||ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సహకార, వ్యవసాయ రంగాలకు ఎంతగానో తోడ్పటును అందించాయి. దీనికి నాబార్డ్ సంస్థ నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను" అని ఇటీవల రాష్ట్రానికి వచ్చిన నాబార్డ్ చైర్మన్ డా|| జి.ఆర్.చింతల గారు ప్రకటించారు అని ఈ సందర్భంగా ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ప్యాక్స్ (PACSs) ఆధునీకరణః సహకార సంఘాలను ఆధునీకరించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా సహకార రంగాన్ని అభివృద్ధి చేస్తామన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు చర్యలు తీసుకున్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు NABCON సంస్థ చేసిన సిఫార్సుల మేరకు పరిపాలన, వ్యాపార ధోరణి, ఇతర అంతర్గత విభాగాలను సంస్కరించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా కంప్యూటరీకరణ ద్వారా ప్యాక్స్‌లో పారదర్శకమైన వ్యవస్థను తీసుకొస్తుంది. ఒక్కో PACSకు రూ.4.37 లక్షల చొప్పున మొత్తం రూ.89.54 కోట్లు బడ్జెట్ అంచనాతో దీనిని చేపడుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలో 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, APCOBకు 443 శాఖలున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ స్కీములను గ్రామీణ ప్రాంతాల్లో సమర్ధంగా అందించడానికి ప్రతి మండలానికి సహకార బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని గౌరవ సి.ఎమ్.జగన్ మోహన్ రెడ్డి సంకల్పించారు. ప్రస్తుతం 675 మండలాలకు గాను 425 సహకార బ్యాంక్ శాఖలు 50 శాతం మండలాల్లోనే ఉన్నాయి, ఇంకా 334 శాఖలు ప్రారంభించాల్సి ఉంటుంది. తదనుగుణంగా, కొత్త శాఖలు తెరిచేందుకు ఆర్.బి.ఐకు, నాబార్డ్‌కు దరఖాస్తు చేశాం. ఈ ఏడాది ఈ 101 శాఖల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం అని ప్రకటిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సహకారశాఖకు సంబంధించి 2022-23 సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.248.45కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

4. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టిః

అధ్యక్షా..

వ్యవసాయ ఉత్పత్తులను యథాతథంగా విక్రయిస్తే వచ్చే ఆదాయం కన్నా దాన్ని ప్రాసెసింగ్ చేసి విక్రయిస్తే వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువ చేకూర్చి రైతులకు మరింత ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చేందుకు ఏ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2020ను అమలు చేస్తున్నాం. ఈ విధానం కింద రూ.3000 కోట్ల అంచనాతో ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

తద్వారా ఆర్.బి.కే, మార్క్‌ఫెడ్‌ల నుంచి సేకరించిన మిగులు వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తారు.

ఈ సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అర్హత కలిగిన, ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్‌ను కలిగిన పరిశ్రమలకు ప్లగ్ & ప్లే మోడల్‌పై ఆపరేషన్, నిర్వహణ కోసం లీజుకు ఇస్తాం. ఈ యూనిట్లను నడిపే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధర (ఎమ్.ఎస్.పి) లేదా మార్కెట్ రేటు అందించాలన్నది ముఖ్య నిబంధన. వచ్చే లాభాలను (రెవెన్యూషేరింగ్) ప్రభుత్వంతో పంచుకోవాలి. సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కేంద్రీకృత విధానంలో ఏర్పాటవుతాయి. ఇందులో ముఖ్యంగా 2 మెగా పండ్ల గుజ్జు, (ఫ్రూట్ పల్ప్) పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా గల్ఫ్, ఇతర దేశాలకు పండ్ల గుజ్జు ఎగుమతి జరుగుతుంది. అలాగే 2 మెగా మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్లు, 1 మెగా మసాలా దినుసుల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా మిరప, పసుపు ఉత్పత్తులు తయారవుతాయి. మెగా కొబ్బరి ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కొబ్బరి ఆధారిత ఉత్పత్తులు తయారు చేయనున్నాం. 2 మెగా అరటి, 1 మెగా జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచడానికి కోకో, కాఫీ, టమోటా, బత్తాయి, ఉల్లి, గిరిజన ఉత్పత్తులు, చింతపండు, వేరుశెనగ, కంది ఆధారిత యూనిట్లు ఏర్పాటు చేయనున్నాం.

111 దేశీయ, విదేశీ కంపెనీలు ఈ సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్లగ్ & ప్లే మోడల్‌లో నిర్వహించేందుకు ఆసక్తిని వ్యక్తపరచాయి అనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

27 యూనిట్లకు గాను 24 యూనిట్లకు భూమిని సిద్ధం చేశాం. ఇందులో 21 యూనిట్లకు భూమి అప్పగించాం. ఇప్పటివరకు 17 డి.పి.ఆర్.లు సిద్ధమయ్యాయి.

సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంః

సూక్ష్మ వాణిజ్య రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్న ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఈ పథకం సమర్ధవంతంగా అమలౌతోంది. ఇందుకుగాను ఈ ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 20 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం అసంఘటితంగా ఉన్న 3500 ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణకు కావలసిన సాంకేతిక, ఆర్థిక తోడ్పాటునివ్వడంతో పాటు ఆహార శుద్ధి పరిశ్రమలు నడుపుకుంటున్న 10000 డ్వాక్రా మహిళలకు వారి వ్యాపారాభివృద్ధికి కావలసిన మూలధనం సమకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇవేకాకుండా పళ్లు, కూరగాయల నుంచి మెరుగైన వాణిజ్య ఉత్పత్తుల తయారి చేసేలా 14000మంది యువతకు, రైతులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా, డ్వాక్రా మహిళలతో నడుస్తున్న 100 గ్రూపు పరిశ్రమలను అలాగే ఎఫ్.పి.ఓ, ఎఫ్.పి.సిలచే నిర్వహిస్తున్న 55 గ్రూపు పరిశ్రమలను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

2022-23 సంవత్సరానికి గాను ఆహార శుద్ధి శాఖ కోసం రూ.146.41కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

5.ఉద్యాన శాఖః

ఉద్యానరంగంలో దేశంలో **ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో** ఉందని కేంద్రం ప్రకటించిన విషయాన్ని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

హార్టికల్చర్‌లో మన రాష్ట్రం చాలా వేగంగా పురోగతి సాధిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఉత్పత్తులకు మెరుగైన ధర అందించటంతోపాటు మార్కెటింగ్ అనుసంధానాలతో ఉద్యాన పంటల ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యతను పెంచే లక్ష్యంతో ఉద్యానరంగ ప్రాధాన్యతను గుర్తించింది. రాష్ట్ర ఉద్యాన పంటల విస్తీర్ణం 17.95 లక్షల హెక్టార్లు, ఉత్పత్తి 314.78 లక్షల మెట్రిక్ టన్నులు. మన రాష్ట్రం పండ్ల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది అని ప్రకటిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దేశం మొత్తం పండించే పండ్ల ఉత్పత్తిలో 15.6 శాతం మన రాష్ట్రానిదే అని తెలియజేస్తున్నాను. ఆయిల్ పామ్, బొప్పాయి, నిమ్మ, కోకో, టమోటా, కొబ్బరి, మిరప ఉత్పాదకతలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఈ సభకు తెలియచేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గత ఏడాదిలో ఉద్యాన ప్రగతిః

2020-21 **'అగ్రి ఫుడ్ ఎంపవరింగ్ ఇండియా'** లో వినూత్న ఆవిష్కరణ విభాగంలో **"భారతదేశంలో ఉత్తమ ఉద్యానవన రాష్ట్రం"** గా మన ఆంధ్రప్రదేశ్ అవార్డు పొందింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2021లో ఆరుగురు ఉద్యాన రైతులు, రెండు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు వై.ఎస్.ఆర్.లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డులను అందుకున్నారు. 2020-21 సంవత్సరపు ఉద్యాన ఉత్పత్తుల వృద్ధి రేటు 2019-20తో పోలిస్తే అధికంగా 8 శాతం నమోదైందని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దేశంలో పండ్ల ఉత్పత్తిలో మన రాష్ట్ర వాటా 15.6 శాతంతో దేశంలోనే అతి పెద్ద పండ్ల ఉత్పత్తిదారుగా నిలిచింది. అలాగే 2020-21సం||లో 94,571 మెట్రిక్ టన్నుల అరటిని ఎగుమతి చేసి ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా అవతరించింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, విశేషం ఏమిటంటే అరటి ఎగుమతులు అన్నీ పులివెందుల నుంచే జరిగాయి. పులివెందుల బనానా హబ్.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

వైవిధ్యభరితమైన కొత్త పంట రకాలుః డ్రాగన్ ఫ్రూట్, తైవాన్ జామ, మారిషస్ రకం అనాస, స్ట్రాబెర్రీ, దాల్చినచెక్క, జాజికాయ, జపనీస్ పుదీనా, మెరుగైన నల్ల మిరియాలు, పసుపు, అల్లం మొదలైన కొత్త పంటలతో రైతులకు అధిక ఆదాయం లభిస్తోంది. "వై.ఎస్.ఆర్.తోటబడి కార్యక్రమం" కింద మైక్రో-ఇరిగేషన్ సిస్టమ్స్, దాని సద్వినియోగం కోసం లక్ష మంది రైతులకు అవగాహన కల్పించాం. 2021-22లో ఉద్యాన పంటలు 62,271 హెక్టార్లల్లో అదనంగా సాగు జరిగిందని ఈ సభకు తెలియజేస్తున్నాను. కొబ్బరి పంటను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

ICCOA & SIMFED సంస్థల ద్వారా 11,250 హెక్టార్లలో మామిడి, జీడిమామిడి, పసుపు, మిర్చి,కూరగాయలు సాగు ద్వారా సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దేశంలోనే ప్రప్రథమంగా CONCOR సంస్థ సహకారంతో "అరటితో కిసాన్ రైలు" ను తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబాయి రైల్వే స్టేషన్ వరకు వెళ్లే రైలును గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించి తద్వారా వివిధ దేశాలకు ఎగుమతులకు శ్రీకారం చుట్టారు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2022-23లో 1.75 లక్షల ఎకరాల అదనపు విస్తీర్ణాన్ని ఉద్యాన పంటల కిందకు తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక తయారైంది. 2022-23లో సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం కింద ఉద్యాన పంటల సమగ్ర అభివృద్ధికి రూ.160కోట్లు ప్రతిపాదిస్తున్నాం. ఈ పథకం కింద 344 సోలార్ కోల్డ్ రూమ్‌లు, 945 కలెక్షన్ సెంటర్లను ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆయిల్ పామ్ రైతులను ఆదుకుంటామని ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చాం. తెలంగాణా రైతులతో సమానంగా ఏ.పి. ఆయిల్‌పామ్ రైతులకు సమాన ఓ.ఇ.ఆర్.(ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్) చెల్లిస్తామని చెప్పి ఆ తేడాను రైతులకు మొదటి సంవత్సరం రూ.80కోట్లు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆ తరువాత తెలంగాణ ఓ.ఇ.ఆర్‌ను మన రాష్ట్రంలో అమలు చేయడం ప్రారంభించాం. దీంతో ఆయిల్ పామ్ రైతులు ఒక్క ప్రభుత్వ రంగంలోని ఆయిల్ ఫెడ్ నుంచే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క ఆయిల్ ఫెడ్‌లోని రైతులు రూ.245 కోట్ల మేర అదనంగా లబ్ధి పొందగలిగారు అని అంచనా వేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అలాగే ఇతర ప్రైవేట్ కంపెనీల ద్వారా రైతులకు వందల కోట్ల మేర లబ్ధి చేకూరింది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు అనువైన ప్రాంతాలను నిపుణులతో మ్యాపింగ్ చేయిస్తున్నాం. **2019లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటికి ఆయిల్‌పామ్ టన్ను రూ.8000 ఉండగా ప్రస్తుతం ఆయిల్‌పామ్ రైతుకు టన్నుకు రూ.19200 ధర లభిస్తోంది.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ప్రస్తుతం రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు 1.81లక్షల హెక్టార్లలో సాగవుతోంది. మొత్తంగా 4.30లక్షల హెక్టార్ల భూమి ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉంది అని అంచనా వేశారు. గత ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2019 వరకు ఏడాదికి 6,6,42 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, ఈ ప్రభుత్వం వచ్చాక ఏడాదికి 8,668 హెక్టార్ల వంతున సాగు విస్తీర్ణం పెరిగింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ ఏడాది ఈ సీజన్ ప్రారంభం అయినప్పటి నుంచి రైతుల నుంచి పెద్దయెత్తున డిమాండ్ ఉంది. 2022-23లో 13,500 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగుకు 17 లక్షల మొక్కలు రైతులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

సూక్ష్మబిందు సేద్యాన్ని ఈ ఏడాది నుంచి అవసరమైన రైతులందరికీ అందించేలా శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఏప్రిల్ నుంచి విస్తృతంగా అమలు చేస్తున్నాం.

2022–23 సంవత్సరానికి గాను ఉద్యాన శాఖకు రూ.554.04కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఏ ఒక్క రంగాన్ని, ఏ చిన్న విషయాన్ని విస్మరించలేదు అనడానికి ఒక ఉదాహరణ మీకు చెబుతాను.

6.పట్టు పరిశ్రమః

అధ్యక్షా!

రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతిపథంలో ముందుకెళ్తోంది. గతంలో ఎకరానికి రూ.లక్ష నికరాదాయం వచ్చే పట్టు రైతులకు ఇప్పుడు ఎకరానికి రూ.లక్షన్నరకు పెరిగిందని సంతోషంగా ఈ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన ఈ–మార్కెటింగ్ విధానం ద్వారా 2021–22లో పట్టుగూళ్ల సరాసరి ధరలు కిలోకు రూ.350 నుంచి రూ.550 వరకు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరాయి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ–మార్కెటింగ్ విధానం తీసుకువచ్చి buyers ఎక్కడ నుంచి అయినా సరే ఇక్కడ కొనుగోలు చేయవచ్చుననే విధానాన్ని తీసుకువచ్చి మార్కెట్ ఓపెన్ చేసిన వెంటనే పెద్దయెత్తున ధరలు పెరిగిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మన రాష్ట్రం దేశంలోనే ఉత్తమ బైవోల్టిన్ ప్రాక్టిసింగ్ స్టేట్‌గా జాతీయ అవార్డును అందుకుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

కరువు పీడిత ప్రాంతాల్లో ఉపాధి కల్పిస్తూ పట్టుపరిశ్రమ 7.36 లక్షల మంది రైతు కుటుంబాల స్వావలంబనకు చేయూతనిస్తోంది. ప్రస్తుతం మల్బరీని 1,25,940 ఎకరాల్లో 71,069 మంది రైతులు సాగు చేస్తూ రూ.3,331.27 కోట్ల విలువైన 59,750 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లు ఉత్పత్తి చేశారు. ఈ పట్టుగూళ్ల నుంచి పట్టు రీలర్లు రూ.3,177.35 కోట్ల విలువైన 8,086 మెట్రిక్ టన్నుల ముడి పట్టుదారం ఉత్పత్తి చేశారు. షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ కుటుంబాల సాధికారత కోసం, అన్ని పథకాలు 90 శాతం సహాయంతో అమలు చేస్తున్నాం. 2021-22 సంవత్సరానికి గాను పట్టుపరిశ్రమకు అభివృద్ధికి వివిధ పథకాల కింద రూ.71.45 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

2022-23 ఆర్థిక సంవత్సరానికి, రాష్ట్రంలోని పట్టుపరిశ్రమ విభాగానికి మొత్తం రూ.98.99కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

7. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంః

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ముఖ్య లక్ష్యంతో వ్యవసాయం, వ్యవసాయ ఇంజనీరింగ్, గృహ విజ్ఞానం కార్యకలాపాలు చేపడుతుంది. వ్యవసాయం, వ్యవసాయ ఇంజనీరింగ్ & టెక్నాలజీ మరియు హోమ్‌సైన్స్ విభాగాల్లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ ప్రోగ్రామ్‌లు, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు అందిస్తోంది. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగా కేంద్ర స్థాయిలో 2021లో అభివృద్ధి చెందిన 8 పంట రకాలను విడుదల చేశాం. 2020-21లో 21,021 క్వింటాళ్ల బ్రీడర్ విత్తనాన్ని, 18,266 క్వింటాళ్ల పునాది విత్తనాన్ని ఉత్పత్తి చేసి దేశంలో ఉన్న వివిధ విత్తన సంస్థలకు, రైతులకు సరఫరా చేశాం.

పేటెంట్స్ః ఈ మధ్యన మనం చాలా పేటెంట్స్ కావాలని మన ప్రభుత్వం ద్వారా ప్రయత్నాలు చేస్తున్నాం. మన వ్యవసాయ ఉత్పత్తులు కొన్నింటికి పేటెంట్స్ వచ్చాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. క్రిస్టల్ రూపంలో చెరకు నుంచి బెల్లం తయారీ ప్రక్రియకు మన రాష్ట్రానికి పేంటెంట్ మంజూరైంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

బెల్లాన్ని చిన్న చిన్న పటికల రూపంలో తయారు చేసే యంత్రం 'బెల్లం గ్రాన్యులేటరు' కు ఈ అరుదైన గుర్తింపు లభించింది. అలాగే ప్రిక్లిపియర్ పండ్ల నుంచి డిహైడ్రేటెడ్ ఫ్రూట్ బార్‌ను తయారు చేసే ప్రక్రియ, ఉత్పత్తికి మరో పేటెంట్ దక్కింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా మరో పేటెంట్ గ్లైసమిక్ ఇండెక్స్, దాని కిట్‌ను నిర్ణయించడానికి ఇంకో పేటెంట్ లభించింది. రాష్ట్రంలోని 13 ఏరువాక, 13 కృషి విజ్ఞాన కేంద్రాలు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి దేశంలోని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఏడో ర్యాంకు వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రభుత్వం వచ్చేనాటికి విశ్వవిద్యాలయ ర్యాంకు ఏ స్థాయికి దిగజారిపోయిందో మీకే బాగా తెలుసు.

2022-23 సంవత్సరానికి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.421.15కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

8.డా|| వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయంః

దివంగత ముఖ్యమంత్రి శ్రీ డా|| వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఏర్పాటు చేసిన డా|| వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం దేశంలోనే రెండవ ఉద్యాన విశ్వవిద్యాలయం. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు మంచి గుర్తింపు లభించింది. వివిధ ఉద్యాన పంటల్లో 13 వంగడాలు జాతీయ స్థాయిలో పేరు పొందాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నాణ్యమైన విత్తనాలు, అంటు మొక్కలను రైతులకు అందిస్తుంది. కేంద్ర స్థాయిలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి అనుబంధ సంస్థలతో, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో, తిరుమల తిరుపతి దేవస్థానంతో, ఆంధ్రప్రదేశ్-నిట్‌తో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంది. అలాగే యూనివర్శిటిలో ఎప్పటినుంచో ఖాళీగా ఉన్న 18 విభాగాలకు సంబంధించి 101 సహాయ ఆచార్యుల పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఇంటర్వ్యూ ప్రక్రియ జరుగుతోంది.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ప్రాసెసింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసి ఎండిపూలు, తేనెటీగల, పుట్టగొడుగుల నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం మరియు నర్సరీ మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి చేయూతనిచ్చాం. టి.టి.డితో ఎమ్.ఓ.యు చేసుకొని దేవుళ్ల పటాలకు ఫ్రేముల తయారి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 162 మందికి ఉపాధి కల్పించాం. డా || డి.బి.పాల్ పేరిట గులాబి వెరైటీలపై పరిశోధనా ఆసక్తిని పెంచేలా 250 రకాల గులాబి మొక్కలతో నర్సరీని అభివృద్ధి చేశాం. ధన్వంతరి పేరిట ఔషధ మొక్కల వనాన్ని చేపట్టాం.

2022–23 సంవత్సరానికి గాను డా|| వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.59.91కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

9.శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంః

పశుగణాభివృద్ధి పాల సాంకేతిక రంగాభివృద్ధి, మత్స్య సంపద పెరుగుదలకు శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో మొత్తం 29 సంస్థలు బోధన, శిక్షణ, పరిశోధన, విస్తరణ రంగాల్లో గణనీయమైన సేవలందిస్తోంది. 2021–22 సం||లో అమెరికాలోని పెన్సిలివేనియ రాష్ట్రంతో ఆంత్రాక్స్ వ్యాధి నిర్మూలనపై పరిశోధనల నిమిత్తం రూ.2.07 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. తిరుపతిలో డిజిటల్ స్టూడియోను ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు ఉపయోగపడే చిన్న వీడియోలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు చేరే విధంగా ఏర్పాటు చేశాం. రైతు సేవల కోసం 3 పశు వైద్య అత్యవసర వైద్య వాహనాలు, 2 పశు విజ్ఞాన ప్రచార వాహిని వాహనాలను ఏర్పాటు చేశాం. త్వరలో మరో మూడు వాహనాలను ఏర్పాటు చేయనున్నాం.

2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంకి రూ.122.50కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

10.పశు సంవర్థక శాఖః

పాడి మన రైతు జీవనాడి. మన రాష్ట్రం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పశుజాతి రకాలకు పుట్టిల్లు. ప్రతీ రైతు ఇల్లు పాడితో కళకళలాడాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి అభిలాష. అందుకనే పశుపోషకుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, నెల్లూరు జాతి గొర్రెలు, అస్సీల్ జాతికోళ్లను పరిరక్షిస్తూ మేలు రకం పశుజాతులను పెంపొందించడానికి నిర్దిష్ట ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం.

2022-23 సంవత్సరానికి కోడిగుడ్లు, మాంసం, పాల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని మొదటి మూడు స్థానాల్లో ఉంచడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. పశువుల ఆరోగ్య పరిరక్షణకు రాజన్న పశువైద్యం ద్వారా పాడి రైతులకు పశువైద్య సేవలను అందిస్తున్నాం. పశువిజ్ఞాన బడి ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేస్తున్నాం. డా || వై.ఎస్.ఆర్ పశునష్ట పరిహారం ద్వారా ఇప్పటివరకు రూ.59కోట్లు ఖర్చు చేశాం. వీటికోసం 2022-23 బడ్జెట్‌లో రూ.50కోట్లను ప్రతిపాదిస్తున్నాం. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అర్హులైన ప్రతి మహిళకు వై.ఎస్.ఆర్.చేయూత పథకం కింద వారికి నచ్చిన చోట పాడి పశువులు, గొర్రెలు, మేకలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. 2022-23 సంవత్సరానికి రూ.309.78 కోట్లతో 41,304 యూనిట్ల కొనుగోలుకు ప్రణాళిక నిర్దేశించాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలో వేసవిలో పశువులకు నిరంతరం పశుగ్రాసం అందుబాటులో ఉంచేందుకు రూ.250కోట్లతో పశుగ్రాస పథకం(2021-2026) దేశంలోనే ప్రప్రథమంగా మన ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకంతో 2021-22లో రూ.238.31 కోట్లతో 28,487 ఎకరాల్లో పశుగ్రాసం పెంచాం. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో 20 వేల ఎకరాల్లో బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు అభివృద్ధికే ప్రణాళికలు రూపొందించాం. అదేవిధంగా 5 వేల మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి రూ.26.25కోట్లను మంజూరుకు ప్రతిపాదించాం. మన ప్రభుత్వం పశువైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న అగ్రిల్యాబ్స్‌లో పశువ్యాధి నిర్ధారణ వసతులు అందుబాటులో ఉంచాం.

అధిక ఉత్పత్తి సామర్థ్యం గల గేదె జాతులను పరిరక్షించడానికి పులివెందులలో ముర్రాజాతి గేదెల పునరుత్పత్తి కేంద్రాన్ని రూ.40.86కోట్ల బడ్జెట్‌తో ఐదేళ్లలో పూర్తి స్థాయిలో ఏర్పాటు

చేయబోతున్నాం. ఇందులో భాగంగా 2022-23 సంవత్సరానికి రూ.22.18కోట్లను ఖర్చు చేయడానికి ప్రతిపాదిస్తున్నాం. దేశంలోనే ప్రప్రథమంగా టెలిమెడిసిన్ ద్వారా పశువైద్య సేవలను అందించేందుకు విజయవాడలో ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 10,778 రైతు భరోసా కేంద్రాల్లో పశువైద్య సహాయకుల ద్వారా పశువైద్య సేవలు అందుతున్నాయి. 75 శాతం సబ్సిడీపై ఇప్పటివరకు 2 వేల మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలు, 6700 మెట్రిక్ టన్నుల దాణామృతం, 40శాతం సబ్సిడీపై 1300 పశుగ్రాసం కత్తిరింపు యంత్రాలు అందజేశాం. రాష్ట్రంలో తొలివిడతగా 33 కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి జాయింట్ లైబిలిటీ గ్రూపుల ద్వారా అతి తక్కువ ఖర్చుతో సాంకేతిక పరికరాలు అందజేస్తున్నాం. ప్రతి కేంద్రంలో రూ.14.70 లక్షల విలువైన అధునాతన పరికరాలను రైతు సేవకు అందుబాటులో ఉంచాం. ప్రతి రైతుకు పాడి పశువుల ఆరోగ్య కార్డు అందజేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ఫీడ్ యాక్ట్-2020 కింద పశుదాణా తయారీ, నాణ్యత, అమ్మకం, సరఫరాలో లోపాలను సరిచేసి సరసమైన ధరకు నాణ్యమైన దాణాను పశుపోషకాలు, పౌల్ట్రీ రైతులకు అందజేస్తున్నాం.

పులివెందులలో ఏర్పాటు చేసిన పుంగనూరు ఆవుల సంరక్షణ పథకానికి రూ.69.36కోట్లు కేటాయించాం. పాడి రైతులతో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 55 దేశవాళీ ఆవుల సంరక్షణ కేంద్రాల ద్వారా గిర్, సాహివాల్, ఒంగోలు, పుంగనూరు జాతులు సంరక్షిస్తున్నాం. ఇందుకోసం రూ.16.50కోట్లు విడుదల చేశాం. రాష్ట్రంలో 340 సంచార పశువైద్యశాలలను ఏర్పాటు చేసి రైతు ముంగిటకే పశువైద్య సేవలను అందించేందుకు రూ.249 కోట్లు విడుదల చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

పశుసంవర్ధక శాఖకు మౌలిక సదుపాయాల కల్పనకు రూ.27కోట్లను 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిస్తున్నాం.

2022-23 ఆర్థిక సంవత్సరానికి పశుసంవర్ధక శాఖకు రూ.1027.82కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం అని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

11.మత్స్య శాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాంః

చేపలు, రొయ్యల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో 29.5 శాతం వాటాతో అగ్రగామిగా ఉంది అని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

గత ఏడాది రూ.15,832 కోట్లు విలువ కలిగిన సముద్ర మత్స్య ఉత్పత్తులను ఎగుమతి చేశాం. దేశ ఎగుమతుల్లో 2020-21లో విలువ పరంగా 36 శాతం, పరిమాణం పరంగా 24 శాతం వాటాను కలిగి ఉంది. ఈ రంగం మన రాష్ట్రంలో 16.5 లక్షల మందికి పైగా జీవనోపాధి కల్పిస్తోంది. మత్స్య రైతులు, మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. **వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసాః** గత ప్రభుత్వంలో సముద్ర చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాలకు ఇచ్చే భృతి రూ.4000 కాగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10,000లకు పెంచిన విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అంతేకాకుండా 2019-20 నుంచి సాంప్రదాయ బోట్ల మత్స్యకారులకు కూడా లీన్ పీరియడ్ భృతి అందిస్తోంది. 2021-22 సం||లో 97619 కుటుంబాలకు రూ.97.619కోట్లను చెల్లించాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లీన్ పిరియడ్ భృతికి రూ.309.33 కోట్లు చెల్లించాం.

ఫిషింగ్ బోట్లకు డీజిల్ ఆయిల్‌పై సబ్సిడీని లీటరుకు రూ.6.03పై నుంచి రూ.9.00కి పెంచి 17770 నమోదిత ఫిషింగ్ బోట్లకు ప్రయోజనం చేకూర్చాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం స్మార్ట్ కార్డ్స్ ద్వారా నోటిఫైడ్ డీజిల్ బంక్‌ల వద్ద ఫ్రంట్ ఎండెడ్ సబ్సిడీ ఇచ్చే విధంగా అమలు చేస్తున్నాం. 2021-22 సం||లో రూ.41 కోట్లను యాంత్రిక, మర బోట్లకు సబ్సిడీని అందించాం. మత్స్యకారులు చేపల వేట చేస్తుండగా ప్రమాదవశాత్తు మరణించినా/**శాశ్వత వైకల్యం సంభవించినా బాధిత మత్స్యకార కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు గౌరవ ముఖ్యమంత్రి పెంచడమైందని ఈ సభకు తెలియచేస్తున్నాను.**

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఆక్వాకల్చర్ రైతుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి ప్రభుత్వం 24x7 నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. యూనిట్ విద్యుత్‌ను రూ.1.50పైకు సరఫరా చేస్తునానం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2290 కోట్లు ఆక్వా విద్యుత్ సర్వీసు కోసం ఖర్చు చేశాం అని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆక్వా రైతులకు ధృవీకరించిన, నాణ్యమైన ఆక్వాకల్చర్ ఫీడ్‌ను సరఫరా చేస్తున్నాం. కోస్తా జిల్లాల్లో గ్రామ స్థాయిలో రైతులకు ఇన్‌పుట్‌లను పరీక్షించే ల్యాబ్ సౌకర్యాలను అందించడానికి రూ.50.30 కోట్లతో 27 సమీకృత ఆక్వా ల్యాబ్‌లను నూతనంగా ఏర్పాటు చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పటికే ఉన్న 8 ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌ల అప్-గ్రేడింగ్ పనులు చేపట్టాం. మొత్తం 27 సమీకృత ఆక్వా ల్యాబ్‌లలో 15 ల్యాబ్‌ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

రాష్ట్రంలో ఆక్వాకల్చర్ వ్యాపార కార్యకలాపాలను నియంత్రించడం, పర్యవేక్షించడం, ప్రోత్సహించడం కోసం APSADA చట్టం 2020 ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ఏర్పాటైంది. ఆక్వాకల్చర్ ఇన్‌పుట్‌ల నాణ్యతను నిర్ధారించడానికి, ఆంధ్రప్రదేశ్ ఫిష్‌ఫీడ్(నాణ్యత నియంత్రణ) చట్టం 2020, ఆంధ్రప్రదేశ్ ఫిష్ సీడ్(నాణ్యత నియంత్రణ) (సవరణ) చట్టం రూపొందింది. అవసరమైన సంఖ్యలో సాంకేతిక మానవవనరుల తయారీకి మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో ఆర్& డి కార్యకలాపాలు ప్రోత్సాహకానికి ఏ.పి.ఫిషరీస్ యూనివర్శిటీ చట్టం, 2020 ద్వారా ఏ.పి.మత్స్య విశ్వవిద్యాలయం పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో ఏర్పాటు చేస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2022-23 సం|| నుంచి అకడమిక్ ప్రోగ్రాం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆక్వా రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ సరఫరాతోపాటు విద్యుత్ సుంకంపై రాయతీ వలన, ఆక్వా రైతుల ఫలసాయం అయిన చేపలకు కేజికు రూ.10 నుంచి రూ.15ల వరకు, రొయ్యలకు కౌంట్ వారీగా కేజికు రూ.80 నుంచి రూ.140ల వరకు అధిక ధర లభిస్తుంది అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం: లోతైన సముద్రపు జలాల్లో ఫిషింగ్ చేసే బోట్లకు, మర బోట్లకు సురక్షితమైన బెర్తింగ్ సౌకర్యాలను అందించడానికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

అన్ని బెర్తింగ్, పోస్ట్ హార్వెస్ట్ సౌకర్యాలతో కూడిన 4 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణాన్ని కూడా చేపట్టింది. వీటిని మొత్తం రూ.3,176.61 కోట్లతో ప్రభుత్వం చేపట్టింది. ఇది తీరప్రాంత మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధికి, మత్స్య ఎగుమతులను పెంచడానికి తోడ్పడుతుంది.

మొదటి దశ కింద ఉప్పాడ (తూర్పుగోదావరి జిల్లా), నిజాంపట్నం(గుంటూరు జిల్లా), మచిలీపట్నం (కృష్ణా జిల్లా), జువ్వలదిన్నె(నెల్లూరు జిల్లా) వద్ద నాలుగు ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం జరుగుతోంది. మిగిలిన ఐదు 1) బుడగట్లపాలెం (శ్రీకాకుళం జిల్లా), 2) పూడిమడక (విశాఖపట్నం జిల్లా), 3) బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి జిల్లా), 4) కొత్తపట్నం (ప్రకాశం జిల్లా), 5) వాడరేవు (ప్రకాశం జిల్లా) టెండర్ ప్రక్రియలో ఉన్నాయి. ఫిష్ ల్యాండింగ్ సెంటర్, మంచినీళ్లపేట (శ్రీకాకుళం జిల్లా) త్వరలో పూర్తికానుంది. వీటితోపాటు విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ కోసం పి.ఎమ్.ఎమ్.ఎస్.వై కింద రూ.15 కోట్ల అంచనా వ్యయంతోను, ఆర్.కె.వి.వై కింద కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను రూ.5కోట్లు అంచనా వ్యయంతో ఆధునికరిస్తున్నాం.

దేశీయ చేపల మార్కెటింగ్: దేశీయ చేపల మార్కెటింగ్‌ను పెద్దయెత్తున చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. హబ్, స్పోక్ మోడల్ ద్వారా ప్రస్తుత తలసరి చేపల వినియోగాన్ని 8 కిలోల నుంచి 24 కిలోల వరకు పెంచడానికి దేశీయ చేపల మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నాం. అంతర్గత వినియోగాన్ని పెంచడం ద్వారా స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేస్తాం. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 70 ఆక్వాహబ్‌లు, దాదాపు 14000 రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేస్తున్నాం. దీని మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.558 కోట్లు. దాదాపు 80,000 కుటుంబాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

2022-23 సంవత్సరంలో మత్స్యశాఖ అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.337.23 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

12. పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్:

వ్యవసాయానికి మరింత శక్తినిచ్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటల పాటు పగటిపూట అందిస్తున్నారు. ఇప్పటికీ 19.92 లక్షల వ్యవసాయ పంపుసెట్లు మన రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలో 6,735 ఫీడర్ల ద్వారా వ్యవసాయ రంగానికి ఈ సేవలను అందజేస్తున్నాం. ఇందులో ప్రస్తుతం ఉన్న సదుపాయాలతో 99.49శాతం (6629) ఫీడర్లు 9 గంటల పగటి పూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. వ్యవసాయ ఫీడర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 24X7, 3–ఫేజస్ సరఫరాను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే పరిశ్రమలకు ఇది పెద్ద ఊతమిస్తుంది. 2021–22 ఆర్థిక సంవత్సరంలో, నూతనంగా 53,341 సర్వీసులు మంజూరు చేశాం. రైతులకు నిరంతరాయంగా 9 గంటల పగటిపూట విద్యుత్ సరఫరాను విస్తరించడానికి 25 సంవత్సారాలపాటు 7000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం ఆంధ్రప్రదేశ్ డిస్కంలు, ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వం అన్నీ డిస్కమ్‌ల వద్ద పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. **వచ్చే 30 ఏళ్లపాటు నాణగమైన ఉచిన విద్యుత్ అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం.**

2022–23 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం మొత్తం రూ.5000కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

13. వ్యవసాయానికి ఉపాధి హామి అనుసంధానంః (MGNREGS)

అధ్యక్షా..

వ్యవసాయ ఉత్పాదకత, జీవనోపాధిని పెంచాలన్న లక్ష్యంతో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా బంజరు భూములను సాగు భూములుగా మార్చుతున్నాం. పండ్లతోటలు, మొక్కల పెంపకం, పొలంగట్లపై మొక్కలు నాటడం, గడ్డి పెంపకం వంటి పనులు చేపడుతున్నాం. సప్లై ఛానళ్లు, ఫీల్డ్ ఛానళ్లు, ఫీడర్ ఛానళ్లు అభివృద్ధి చేయడం వల్ల తిరిగి చెరువులు వాస్తవ సామర్థ్య నిల్వలకు చేరుకుంటున్నాయి. ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో చేపట్టే పనుల్లో 60 శాతం వ్యవసాయ, అనుబంధ పనులు చేయడానికి అవకాశముంది. భూమి, నీరు, చెట్ల పెంపకం వంటి అభివృద్ధి పనుల

వల్ల నేరుగా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల ఉత్పాదక ఆస్తులు పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

వ్యవసాయానికి అత్యవసరమైన భూమి, నీటి నిల్వలను రక్షించే దిశగా ఉపాధి హామీ పథకానికి వ్యవసాయాన్ని అనుసంధానం చేస్తున్నాం. వ్యవసాయం మరింత సులభతరం చేయడానికి అనుబంధ విభాగాలను సమన్వయ పర్చి నిధులను ఆదాయం వచ్చే కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టి తద్వారా వ్యవసాయం రంగ సుస్థిరతకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. బహుళ అంతస్తులలో ఉద్యాన పంటలను, అంతర పంటలను ప్రోత్సహించటం ద్వారా రైతుల నికర ఆదాయం పెరుగుతుంది. 2021-22 సం||లో ఇప్పటివరకు రాష్ట్రంలో 42,949 పంట కుంటల తవ్వకం పూర్తి కాగా, ఇంకా 70,442 పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇంకా 10,315 వ్యవసాయం ఉత్పత్తుల నిల్వ కేంద్రాలు (ఆర్.బి.కె) మరియు 2535 పాల శీతలీకరణ కేంద్రాల (బి.యం.సి.యు) నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

2022-23 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం వ్యవసాయ అనుసంధానంతో మొత్తం బడ్జెట్ రూ.8328.89 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

14.వై.ఎస్.ఆర్.జలకళ:

అధ్యక్షా..

ఎన్నికల మానిఫెస్టోలోలేని వై.ఎస్.ఆర్.జలకళ పేరిట ఉచితంగా బోర్లను తవ్వే కార్యక్రమాన్ని గత ఏడాది మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ప్రారంభించారు. రూ.2340 కోట్ల వ్యయంతో 2 లక్షల బోర్లను తవ్వేందుకు శ్రీకారం చుట్టారు. సన్న, చిన్నకారు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దాదాపుగా రూ.1700 కోట్ల వ్యయం కాగలిగిన మోటార్లను కూడా ఉచితంగా అందించే ప్రణాళికను ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు ప్రకటించారు. ఎన్నికల ముందు మోటార్లు ఉచితంగా ఇస్తామని చెప్పిన హామి కాదు. వై.ఎస్.ఆర్.జలకళ భవిష్యత్తులో మెట్ట కరువు ప్రాంతాల్లోను ఒక గొప్ప చైతన్యం తీసుకురాగల్గిన కార్యక్రమం కాబోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2021-22 సం||లో ఇప్పటివరకు రూ.59.17 కోట్ల వ్యయంతో 6,555 బోర్లు తవ్వించి 8,637 మంది రైతులకు లబ్ధి చేకూర్చాం. 2022-23 సం||లో జలకళ కార్యక్రమం కోసం 50,000 బోర్లను

ఉచితంగా వేయడానికి రూ.492.57కోట్లు, 38250 మోటార్లను ఉచితంగా పంపిణీ చేయడానికి రూ.574 కోట్లు, విద్యుదీకరణకురూ.765కోట్లు కేటాయించాలని ప్రణాళిక సిద్ధం చేశాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

తద్వారా 75 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చి 2.50 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించాం.

వై.ఎస్.ఆర్.జలకళ అమలుకు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.50కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నీటిపారుదల శాఖః రాష్ట్రంలో నవరత్నాల్లో భాగంగా జలయజ్ఞానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పినట్లుగానే ప్రభుత్వం ముందుకు కదులుతోంది. కొవిడ్ వల్ల ప్రాజెక్టుల నిర్మాణ సమయం చాలా వృథా అయింది. అయినప్పటికీ అనుకున్న సమయంలోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఇటీవల కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర షకావత్‌తో కలిసి గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు సమీక్షించారు. ఐదు ప్రాజెక్టు పనులు, అటు నిర్వాసితుల పునరావాస పనులు జరుగుతున్నాయి. వెలుగోడు మొదలుకొని గండికోట వరకు అన్ని ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. నీటిపారుదల రంగానికి 2022-23 బడ్జెట్‌లో రూ.11450.94కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నిరాటంకంగా రబీకి సాగు నీటి సరఫరాః సాగునీటి సరఫరాలోనూ, నీటి వినియోగంలోనూ అప్రమత్తంగా ఉన్నాం. గోదావరి డెల్టాలో దాళ్వా పంటకు తగినంత నీటి లభ్యత లేకపోవటం ముందస్తుగానే గుర్తించాం. జిల్లా యంత్రాగాన్ని సమాయత్తపరచి రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఏ ఒక్క ఎకరం వదలకుండా మొత్తం ఆయకట్టు 12.5 లక్షల ఎకరాల విస్తీర్ణానికి నీరందించాం. ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఈ రబీ సాగు కోసం 73 టి.ఎమ్.సిల నీటి సరఫరా చేయగలిగామని మనవి చేసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా రెండవ పంటకు నీరిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

2014-15 నుంచి 2018-19 వరకు అనంతపురం జిల్లాలో 63కు 63 కరువు మండలాలు. 2019 నుంచి రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు, ఈ ఏడాది కడప, కర్నూలు, అనంతపురంలో భారీ వర్షాలకు పొలాలు, ప్రాజెక్టులు కొట్టుకుపోయిన పరిస్థితి వచ్చింది.

రెయిన్ గన్స్‌తో కరువును జయించాలనేటటువంటి ప్రణాళికలు ఈ ప్రభుత్వానికి లేవు.

(అధికారపక్షసభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

నిజాయితీగా రైతుకు ఏం కావాలో, ఏ సహాయం చేయాలో అదే మా ప్రణాళిక.

గత ప్రభుత్వ హయాంలో 2019న మార్చి 10న మూడవ విడత రుణమాఫీ జి.ఓ. వచ్చింది. అదేరోజు సాయంత్రం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఈ విధంగా దగా చేయకూడదనేది మా నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి వ్యక్తిత్వం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ఇస్తానంటే ఇవ్వాలి, చేస్తానంటే చేయాలి. . అనేది మా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి దృఢ సంకల్పం.

(జై జగన్ అంటూ అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

మట్టికి మనిషికి ఉన్న సంబంధం ఈనాటిది కాదు. ఏనాటికీ చెరిగిపోని, చెదిరిపోని ఆ బంధాన్ని కాపాడడానికి మన వంతు కృషి చేయాలన్న సంకల్పంతో ముందుకు కదులుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆశయ సాధనకు అందరూ సహకరించాలని కోరుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

నాకు వరుసగా నాల్గవసారి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాన్నిచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ 2022–23 సంవత్సరానికి గాను మొత్తం రూ.43,052.78 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

FARMERS ARE SOUL OF OUR NATION. RESPECT FARMERS.

జీవితంలో ఒకసారి ఎప్పుడో ఒకప్పుడు డాక్టర్, లాయర్, పోలీసుతోనో మనకు అవసరం పడుతుంది కానీ ప్రతిరోజు మూడుసార్లు రైతుతో అవసరం పడుతుంది.. అందుకే!

రైతు దేవోభవ అంటూ... ముగిస్తున్నా!

2022-23 బడ్జెట్‌ను సభ ఆమోదం కోసం సమర్పించడమైంది.

(జై జగన్ అంటూ అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

(గం.1.40ని.లకు వ్యవసాయ బడ్జెట్ ప్రసంగ పఠనం ముగిసింది)

MR.SPEAKER: Congratulations for both the Ministers. Minister for Finance & Minister for Agriculture. ఇంత గొప్ప బడ్జెట్‌ను ప్రతిపాదించమని ముఖ్యమంత్రిగారు ఏదైతే మీకు ఇచ్చారు వారికి, మీకు అందరికీ కూడా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ......

(నిజం చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

Ramanayudu garu people will say truth. వాళ్లకు ఏమీ రివర్షన్, ప్రమోషన్ ఉండదు. మనకి ఉంటాయి. ప్రజలు కచ్చితంగా చెబుతారు. గాబరా వద్దు.

Now, the House is adjourned to meet again at 9.00AM on Monday

(The House then adjourned at 1.42PM to meet again at 9.00AM on Monday, the 14th March, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”